www.prajamantalu.com

సంపుటి : 5
సంచిక : 09
పేజీలు : 8
వెల : రూ. 4

# ప్రజా మంటలు

Prajamantalu Jagtial

మాఅక్షరాలు – నిజాల నిప్పుకణికలు

ఎడిటర్ : సిహెచ్.వి ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri



## ఎలక్షన్ కమిషనర్ అరుణ్ గోయెల్ రాజీనామా

**– లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే!**

న్యూఢిల్లీ,మార్చి 9 (ప్రజా మంటలు): దేశంలో లోక్‌సభ ఎన్నికలకు కొన్ని వారాల ముందు భారత ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయెల్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మరో మూడేళ్ల పదవీకాలం ఉండగానే ఈ నిర్ణయం తీసుకున్నారు. అరుణ్ గోయెల్ తన రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపగా, ద్రౌపది ముర్ము ఆమోదించారు. ఈ విషయాన్ని కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఆయన రాజీనామాకు కారణాలు తెలియాల్సి ఉంది.అయితే మరికొద్ది రోజుల్లో లోక్?సభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో అరుణ్ గోయెల్ రాజీనామా చేయడం గమనార్హం. కేంద్ర ఎన్నికల సంఘంలో ప్రధాన కమిషనర్‌తో పాటు మరో ఇద్దరు కమిషనర్లు ఉంటారు. అయితే అరుణ్ గోయల్ రాజీనామా కంటే ముందే సంఘంలో ఓ స్థానం ఖాళీగా ఉంది. ఇప్పుడు ఆయన కూడా రాజీనామా చేయడం వల్ల చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్‌కుమార్ మాత్రమే మిగిలారు.

## 12న తెలంగాణ కేబినేట్ భేటీ

### పలు కీలక అంశాలపై చర్చ

హైదరాబాద్, మార్చి 9 (ప్రజా మంటలు): ఈ నెల12న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ కేబినెట్ భేటీకి మంత్రులు, ఉన్నాతాధికారులు హాజరు కానున్నారు. ఈ కేబినెట్ భేటీలో పలు కీలకమైన అంశాలపై చర్చించనున్నారు. మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి మార్చి 11నే సీఎం రేవంత్ శ్రీకారం చుట్టనున్నారు. తొలుత ప్రతి నియోజక వర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ వర్తింపజేసేలా విధివిధానాలను

# ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్




**- జూన్ 1 నుంచి అమలు - రవాణాశాఖ మంత్రి పొనం ప్రభాకర్ వెల్లడి**

మిగతా 2లో

## అభివృద్ధి కోసమే నా నిరంతర తపన

**- సేలా టన్నెల్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ**




ఈటానగర్ మార్చి 9 (ప్రజా మంటలు): ఎన్నికల్లో విజయం కోసం కాదు.. ప్రజల అభివృద్ధి కోసమే పనిచేస్తానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రెండు రోజుల ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా శనివారం అరుణాచల్ ప్రదేశ్ కు చేరుకున్న ప్రధాని.. ఈటానగర్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. నార్త్ ఈస్ట్ లో మోడీ గ్యారంటీ ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. మోడీ గ్యారంటీ అంటే ఏంటో అరుణాచల్ వస్తే తెలుస్తుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 2014 వరకు ఈశాన్య ప్రాంతంలో దాదాపు 10వేల కిలోమీటర్ల జాతీయ రహదారిని నిర్మించారని..

మిగతా 3లో..

# ప్రతిపక్షాల ప్రధాని అభ్యర్థిగా బి ఎస్పి అడినేత్రి మాయావతి ?

**- జాతీయ స్థాయిలో బి ఎస్ పి తో ఇండియా కూటమి పొత్తు ఖాయమే ?**

**-ఉత్తర ప్రదేశ్ లో బిఎస్పీ 25 స్థానాలలో పోటీకి అంగీకారం?**





(ప్రజా మంటలు ప్రత్యేక కథనం)
ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో, "ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం", తమలోని విభేధాలను ప్రక్కన పెట్టి అన్నీ ప్రతిపక్ష పార్టీలు ఒకే తాటిపైకి వస్తున్నాయి. నిన్నటి వరకు ఎడ మొహం, పెడ మొహంలా ఉన్న

మిగతా 2లో..

### తెలంగాణలో బి ఎస్ పి పరిస్థితి ఏమిటి ?



తెలంగాణలో పూర్వ పోలీసు అధికారి, ఆర్ ఎస్ ప్రవవీణ కుమార్ నేతృత్వంలోని బి ఎస్ పి పార్టీ, భారతీయ రాష్ట్ర సమితి తో పొత్తు పెట్టుకొనున్నట్లు, ఈ రెండు పార్టీలు కలిసి రాబోయే ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు, రెండు పార్టీల అధినేతలు ప్రకటించి రెనుద రోజులు గడవక ముందే, దేశ స్థాయిలో, బి ఎస్ పి కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకొనున్నట్లు వస్తున్న వార్తలు, స్థానిక రాజకీయ నాయకులను గందర గోళానికి గురి చేస్తున్నాయి. నిన్నటి వరకు వైరి పక్షలుగా ఉన్న ఈ రెండు పార్టీలు, జాతీయ స్థాయి పొత్తుతో, తెలంగాణ బి ఎస్ పి పరిస్థితి ఏమిటా అని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ రెండు పార్టీల అధినేతలు పొత్తు కుదుర్చుకొన్నా, కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు ఈ పొత్తును వ్యతిరేకిస్తున్నారు. సిరుపూర్ నియోజకవర్గం నుండి పోటీ చేసి, గెలిచిన బి ఆర్ ఎస్ అభ్యర్థి కోనేరు కొనప్ప, ఈ పొత్తును వ్యతిరేకిస్తూ, కాంగ్రెస్ లో చేరనున్నట్లు తెలుస్తుంది. రాష్ట్ర స్థాయిలో దళిత నాయకులు, ఇతర ప్రజా సంఘాలు కూడా ఈ పొత్తును వ్యతిరేకిస్తున్నాయి.



## కులగణన ద్వారా రిజర్వేషన్లపై పరిమితి ఎత్తేయొచ్చు

### రాహుల్‌గాంధీ

న్యూఢిల్లీ,మార్చి 9 (ప్రజా మంటలు): తాము అధికారంలోకి వచ్చిన వెంటనే దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మరోసారి స్పష్టం చేశారు. కులగణనతో పాటు ఆర్థిక స్థితిగతుల విశ్లేషణ ద్వారా ఇప్పటివరకు ఉన్న 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేయొచ్చన్నారు. పేదల కోసం సరైన విధానాలు, ప్రణాళికలను రూపొందించడమే కాక విద్య, వైద్యం ఇలా అనేక రంగాల్లో అభివృద్ధికి సహాయపడుతుందని పేర్కొన్నారు. బిహార్‌లో నిర్వహించిన కులగణన సర్వేలో పేదల్లో 88 శాతం మంది దళిత, గిరిజన, వెనకబడిన, మైనారిటీ వర్గాల వారే ఉన్నట్లు తేలిందన్నారు.

మిగతా 3లో..



## ఎన్‌డిఎలోకి టిడిపి, జనసేన మూడు పార్టీల మధ్య పొత్తులు ఖరారు

**త్వరలోనే అధికారిక ప్రకటన**

**అమిత్‌షాతో సుదీర్ఘంగా చర్చించిన చంద్రబాబు**

**భేటీలో పాల్గొన్న జనసేనాని పవన్ కళ్యాణ్**

న్యూఢిల్లీ,మార్చి 9 (ప్రజా మంటలు): ఎన్‌డిఎలోకి తెలుగుదేశం పార్టీ చేరిక దాదాపు ఖరారు అయ్యింది. ఈ విషయంపై త్వరలోనే ఓ ప్రకటన రానుంది. అమిత్‌షాతో టిడిపి, జనసేన నేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భేటీ అయ్యాక మార్గం సుగమం అయ్యింది. నేషనల్ డెమోక్రటిడ్ అలయెన్స్ (ఎన్డీఏ) కూటమిలో చేరాలని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌ను అమిత్ షా ఆహ్వానించారు. అందుకు ఇద్దరు నేతలు అంగీకరించా రని తెలుస్తోంది. త్వరలో జరిగే ఎన్డీఏ భేటీకి తెలుగుదేశం పార్టీ హాజరయ్యే అవకాశం ఉంది.ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీతో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కలసి పోటీ చేయనున్నాయి. ఈ మూడు పార్టీల మధ్య పోటీచేసే సీట్ల లెక్క తేలింది. బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో చంద్రబాబు నాయుడు , పవన్ కల్యాణ్

మిగతా 3లో..

# పాతబస్తీ అభివృద్ధి అడ్డుకుంటే నగరబహిష్కరణే జాగ్రత్త

- మెట్రో విస్తరణ పనులు ఆపాలని కేంద్రానికి లేఖరాయడంపై సీఎం రేవంత్ ఆగ్రహం
- ఔటర్‌లోపల మున్సిపాలిటీన్నీ హెచ్ఎండీఏ పరిధిలోకి
- బైరామల్ గూడ ఫ్లై ఓవర్ ప్రారంభంలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 9 (ప్రజా మంటలు): హైదరాబాద్‌లో మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు కొందరు అడ్డుపడు తున్నారని, అలాంటి వారికి నగర బహిష్కరణ తప్పదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బైరామల్‌గూడ జంక్షన్‌లో రూ.148.05 కోట్లతో నిర్మించిన లెవల్ -2 ఫ్లైఓవర్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా

మిగతా 2లో..




## ఛార్జీలు లేకుండా ఎల్‌ఆర్‌ఎస్ అమలు చేయండి


**- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేటీఆర్ లేఖ**



హైదరాబాద్, మార్చి 9 (ప్రజా మంటలు): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ రాశారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు గౌరవిస్తూ ఎల్ఆర్ఎస్ (ఒఖీూ) పథకంలో ఎలాంటి చార్జీలు లేకుండా భూముల క్రమబద్ధీకరణ కోసం మార్గదర్శకాలు వెంటనే విడుదల చేయాలని కోరుతున్నట్లు సీఎంకు రాసిన లేఖలో తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేస్తున్నామని పదే పదే చెప్పుకుంటూ ప్రచారం చేసుకుంటున్నా మీరు 25.44 లక్షల దరఖాస్తుదారుల కుటుంబాలకు జరిగే లబ్ధిని దృష్టిలో ఉంచుకొని వెంటనే ఉచిత ఎల్ఆర్ఎస్ మార్గదర్శకాలను విడుదల చేయాలని సీఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ప్రజాపాలన, ప్రజా సంక్షేమం, గ్యారంటీలు, హామీలు అమలు అంటూ విస్తృతంగా ప్రచారం చేసుకుంటున్న మీరు, ప్రభుత్వం మారి రాష్ట్రంలో ఉన్న పేద మధ్యతరగతి ప్రజలపై 20 వేల కోట్ల రూపాయల మేర ఎల్ఆర్ఎస్ ఛార్జీల భారం వేయడం ద్వంద నీతికి నిదర్శనమని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా ఎల్ఆర్ఎస్ గురించి మాట్లాడిన మాటలను మీరు ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. మీరు కూడా

మిగతా 2లో..

## ప్రజా నాడి




# వ్యవసాయ భూములకే రైతుబంధు పథకం వరిస్తుంది



- 12న మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పథకం
- రూ.లక్ష కోట్ల రూపాయల రుణాలు పంపిణీయే లక్ష్యం
- గృహజ్యోతిపై తప్పుడు ప్రచారం వద్దు
- గత ప్రభుత్వం కంటే ఎక్కువ విద్యుత్తు సరఫరా చేశాము.
- గ్రీన్ ఎనర్జీలో తెలంగాణను మోడల్ గా నిలుపుతాం
- 12న వడ్డిలేని రుణాలు పంపిణీ పథకం షురూ
- కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత బీఆర్ఎస్‌కు లేదు
- టిటిఎల్ ఒప్పందంతో 9వేల మంది విద్యార్థులకు లబ్ధి

**- రాష్ట్ర సచివాలయంలో మీడియాతో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్, మార్చి 9 (ప్రజా మంటలు): ఇకనుంచి వ్యవసాయం చేసుకునే వారికి మాత్రమే రైతుబంధును అందిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క స్పష్టం చేశారు. కొండలు, గుట్టలకు రైతు బీమా ఇచ్చారు.. గత ప్రభుత్వం కొండలు, గుట్టలు ఉన్న బడా బాబులకు 20 వేల కోట్ల రూపాయలను రైతు బంధు పేరిట ఇచ్చినట్టు ఇటీవల పేపర్లో చదివాను. ఇది ప్రజల సొమ్ము. ప్రతి పైస

మిగతా 3లో..

## ముగిసిన ఎన్డీఎస్ఏ కమిటీ పరిశీలన..

**- కాళేశ్వరంపై లోపాలపై ఇంజినీర్ల సాకులు**

**- కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ ఆగ్రహం**

**- మరోమారు సమావేశమయ్యే అవకాశం**



హైదరాబాద్, మార్చి 9 (ప్రజా మంటలు): కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి ఏర్పాటైన జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) కమిటీ రాష్ట్ర పర్యటన ముగిసింది. చివరి రోజైన శనివారం హైదరాబాద్ జలసౌధలో నీటిపారుదలశాఖ అధికారులు, ఆయా విభాగాల వారీగా ఇంజినీర్లతో విడివిడిగా కమిటీ సమావేశమైంది. ఏజెన్సీల

మిగతా 2లో..

## ఒంటరిగానే బరిలోకి..

**- లోక్‌సభ ఎన్నికల్లో పొత్తులుండవు**

**- మాయావతి కీలక ప్రకటన**

లక్నో మార్చి 9 (ప్రజా మంటలు): లోక్‌సభ ఎన్నికల వేళ బీఎస్పీ చీఫ్ మాయవతి కీలక ప్రకటన చేశారు. రాబోయే ఎన్నికల్లో యూపీలో బీఎస్పీ పార్టీ ఒంటరిగానే బరిలోకి దిగుతుందని ప్రకటించారు. ప్రజలను తప్పుదోవ పట్టించుకునేందుకు కొందరు పుకార్లు పుట్టిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో కూటమి, థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తున్నామంటూ తప్పుడు ప్రచారం నడుస్తుందని ÷రైయ్యారు. వార్తలలో కూడా అదే వస్తుందని.. మీడియా తన విశ్వసనీయతను కోల్పోకూడదని సూచించారు. బహుజనుల ప్రయోజనాల దృష్ట్యా ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలని బీఎస్పీ నిర్ణయం తీసుకుందని మాయావతి తెలిపారు. యూపీలో బీజేపీకి ఎంతో బలం ఉందని. అందుకే ప్రత్యర్థి పార్టీలు ప్రజలను గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఈ ఎన్నికల్లో బీఎస్పీ ఒంటరిగానే బరిలోకి దిగాలని నిర్ణయం తీసుకుందని ఈ డెసిషన్ మారదని మాయావతి స్పష్టం చేశారు.

మొదటి పేజీ తరువాయి

## ప్రతిపక్షాల ప్రధాని అభ్యర్థిగా బి ఎస్పి అడినేత్రి మాయావతి ?

టీఎంసీ, బీఎస్పి లు కూడా ఇండియా కూటమిలో చేరడానికి సిద్దంగా ఉన్నట్లు సంకేతాలు వస్తున్నాయి. ముఖ్యంగా, దళిత నేతను ప్రతిపక్ష కూటమి ప్రధాని అభ్యర్థిగా ప్రకటించాలని నిర్ణయించుకొన్న కూటమి నాయకురాలు, సోనియా గాంధీ మిగతా అందరూ నాయకుల అంగీకారంతోనే, గత నెలలో బి ఎస్ పి అధినేత్రి మాయవతితో మాట్లాడి కూటమిలో చేరడానికి ఒప్పించినట్లు, గత వారం కాంగ్రెస్ కేంద్రనాయకులతో పాటు సమాజ వాడి పార్టీ నాయకులు కూడా మాయవతితో వీడియో సమావేశంలో మాట్లాడి, పొత్తు ఖరారు చేసుకొన్నట్లు తెలుస్తుంది. మల్లికార్జున ఖర్గే దళిత నేతనే అయినా, ఆయన ఉత్తర భారతంలో అందరికీ అంతగా పరిచయం ఉన్న నేత కాకపోవడం, ఉత్తర, దక్షిణ భారత రాష్ట్రాలలో ఉన్న పార్లమెంట్ సభ్యుల సంఖ్య, రాజకీయ బాలాబాలలను భేరీజు వేసుకొన్న ప్రతిపక్షాలు, బయహేన జి మాయావతి వైపు మొగ్గుతున్నట్లు తెలుస్తుంది. ఎన్నికల ప్రకటన వెలువడే నాటికి వీరి పొత్తు ప్రకటన రావచ్చు.

## పాతబస్తీ అభివృద్ధి అడ్డుకుంటే నగరబహిష్కరణే జాగ్రత్త

ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నిన్న శంకుస్థాపన చేసిన పాతబస్తీ మెట్రోను ఆపాలని ఎవరో దిల్లీకి లేఖ రాశారంట. అభివృద్ధి పనులను అడ్డుకోవాలని చూస్తున్న వారికి నగర బహిష్కరణ తప్పదు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న అన్ని మున్సిపాలిటీలను హెచ్‌ఎండీఏ పరిధిలోకి తెస్తాం. నగర ప్రజల అవసరాలు తీర్చేలా మెట్రో రైలును విస్తరిస్తాం. భవిష్యత్‌లో నిర్మించే రీజినల్ రింగ్‌రోడ్డుతో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగిస్తా మని.. ఇందులో రాజీపడబోమని సీఎం అన్నారు. రూ.50 వేల కోట్లతో మూసీనదిని ఆధునికీకరిస్తాం. శంషాబాద్ నిర్మించింది కాంగ్రెస్ పార్టీనే. రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. 2018 లో కొడంగల్ లో ఓడిపోతే... నన్ను మల్కాజిగిరి ఎంపీగా ప్రజలు 30 వేల మెజార్టీ ఇచ్చి గెలిపించారు. మీరు ఎంపీ గా గెలిపిస్తే పీసీసీ అధ్యక్షుడిని అయ్యా. ఆ తర్వాత సీఎం అయ్యా. ఇదంతా మీ అభిమానం. మిమ్మల్ని ఎప్పటికీ మరిచిపోను. హైదరాబాద్‌కు మెట్రో తెచ్చింది కాంగ్రెస్. ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ కు మెట్రో విస్తరిస్తాం. నాగోల్ టూ ఎల్బీ నగర్ అక్కడి నుంచి చాంద్రాయన్ గుట్ట వరకు అక్కడ నుంచి ఎయిర్ పోర్ట్‌కు మెట్రో విస్తరిస్తాం. 354 కిలో మీటర్ల మేర ఆర్‌ఆర్‌ఆర్ రీజినల్ రింగ్ రోడ్డు రాబోతుంది. మెగా మాస్టర్ ప్లాన్ 2050 తెచ్చి తెలంగాణను అభివృద్ధి చేస్తాం' అని ఆయన స్పష్టం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు తాగునీరు తెచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని చెప్పారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్, ఓఆర్ఆర్ తదితర పనులన్నీ కాంగ్రెస్ హయాంలోనే పూర్తయ్యాయని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా కలుస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. రేవంత్‌ని మల్కాజ్‌గిరి ఎంపీగా ఎల్బీనగర్ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారని.. ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి సహకరించాలని ఆయన కోరారు.వంతెన ప్రారంభంతో బైరామల్‌గూడ కూడలి సిగ్నల్ ఫ్రీగా మారింది. శంషాబాద్ విమానాశ్రయం, ఒవైసీ ఆసుపత్రి వైపు నుంచి నాగార్జునసాగర్, విజయవాడ వైపు వెళ్లే వాహనాలకు ఈ పైవంతెన ఉపయోగపడుతుంది. కూడలిలో ఈ వంతెన 'వై' ఆకారంలో విడిపోతుంది. ఎడమ వైపు వెళ్తే చింతలకుంట చెక్‌పోస్టు రోడ్డుకు, కుడి వైపు వెళ్తే బీఎన్‌రెడ్డినగర్ రోడ్డుకు కలుస్తాయి. ఇదే కూడలిలో ప్రస్తుతం రెండు లూప్‌లు నిర్మాణంలో ఉండగా.. పైవంతెన శనివారం నుంచి అందుబాటులోకి వచ్చింది. ఎల్బీనగర్ వాసులు ఏళ్లుగా ఎదురుచూస్తున్న బైరామల్ గూడ మల్టీలెవల్ ఫ్లైవర్ శనివారం వినియోగంలోకి వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మంత్రులు శ్రీధర్ బాబు, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ తదితరులుప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. మూసీ అభివృద్ధికి టెండర్లు పిలిచాం హైదరాబాద్‌లో మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు కొందరు అడ్డుపడుతున్నారని, అలాంటి వారికి నగర బహిష్కరణ తప్పదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు.ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బైరామల్‌గూడ జంక్షన్‌లో రూ.148.05 కోట్లతో నిర్మించిన లెవల్ -2 ఫ్లైఓవర్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు."కొడంగల్‌లో చేదు అనుభవం ఎదురైనా మల్కాజిగిరిలో ఎంపీగా పోటీ చేశా. ఎల్బీనగర్ నియోజకవర్గం నాకు 30 వేల మెజార్టీ ఇచ్చి ప్రజా గొంతుకను చేసింది. ఇక్కడికి ఎప్పుడు వచ్చినా నా గుండె వేగం పెరుగుతుంది. ఈ ప్రాంతంలో ఎక్కువ మంది నా బంధువులు, ఆత్మీయులే ఉన్నారు. హైదరాబాద్‌లో జనాభా పెరుగుతోంది. వారి అవసరాలకు తగ్గట్టు కృష్ణా జలాలు పెంచాం. మెట్రో రైలును విస్తరిస్తూ ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకూ తీసుకెళ్తాం. ఎల్బీనగర్ నుంచి శంషాబాద్ వరకు మెట్రో రాబోతోంది. పాతబస్తీ మెట్రోను ఆపాలని ఎవరో దిల్లీకి లేఖ రాశారంట. అభివృద్ధి పనులను అడ్డుకోవాలని చూస్తున్న వారికి నగర బహిష్కరణ తప్పదు.మూసీ నది మురికి కూపంగా మారడంతో జనం అనారోగ్యాల బారిన పడుతున్నారు. హైదరాబాద్‌లో మూసీ కాలుష్యం నల్గొండ జిల్లాలోని 50 వేల ఎకరాలను కలుషితం చేస్తోంది. వైబ్రంట్ తెలంగాణ 2050కి ప్రణాళికలు తయారు చేస్తున్నాం. మూసీ అభివృద్ధికి టెండర్లు పిలిచాం, మాస్టర్ ప్లాన్ అందగానే ప్రజాభిప్రాయ సేకరణ చేస్తాం. ఔటర్ రింగురోడ్డు, విమానాశ్రయం కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయి. వాటితో ఎన్నో కంపెనీలు రావడంతో తెలంగాణ కు మంచి గుర్తింపు వచ్చింది. రాబోయే వందేళ్లు గొప్ప నగరంగా ఉండేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న అన్ని మున్సిపాలిటీలను హెచ్‌ఎండీఏ పరిధిలోకి తెస్తాం. భవిష్యత్‌లో నిర్మించే రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్)తో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుంది" అని సీఎం తెలిపారు.వంతెన ప్రారంభంతో బైరామల్ గూడ కూడలి సిగ్నల్ ఫ్రీగా మారింది. శంషాబాద్ విమానాశ్రయం, ఒవైసీ ఆసుపత్రి వైపు నుంచి నాగార్జునసాగర్, విజయవాడ వైపు వెళ్లే వాహనాలకు ఈ పైవంతెన ఉపయోగపడుతుంది. కూడలిలో ఈ వంతెన 'వై' ఆకారంలో విడిపోతుంది. ఎడమ వైపు వెళ్తే చింతలకుంట చెక్‌పోస్టు రోడ్డు, కుడి వైపు వెళ్తే బీఎన్‌రెడ్డినగర్ రోడ్డుకు కలుస్తాయి. ఇదే కూడలిలో ప్రస్తుతం రెండు లూప్‌లు నిర్మాణంలో ఉండగా.. పైవంతెన ఇవాళ్టి నుంచి అందుబాటులోకి వచ్చింది.

## 12న తెలంగాణ కేబినేట్ భేటీ

ఖరారు చేయాలని అధికారులను సీఎం ఇప్పటికే ఆదేశించారు. సొంత జాగా ఉన్నవారికి అదే స్థలంలో ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేస్తామని ఎన్నికల టైమ్ లోనే కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్‌ను లాంఛనంగా భద్రాచలంలో ఈ నెల 11న ప్రారంభించనున్న నేపథ్యంలో హడ్కో నుంచి రూ. 3,000 మేర రుణాలు సమకూర్చుకోడానికి హౌజింగ్ బోర్డుకు ప్రభుత్వం ఇప్పటికే అనుమతి ఇచ్చింది. ఈ విషయాన్ని మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదం తెలపనున్నది. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీల్లోని మహాలక్ష్మిలోని నెలకు రూ. 2,500 చొప్పున మహిళలకు ఆర్థిక సాయం అందించడంపైనే కేబినెట్ చర్చించి ఆమోదం పొందనున్నది. వీటికి తోడు విధానపరమైన మరికొన్ని అంశాలు కూడా ఈ సమావేశంలో చర్చకు రానున్నాయి. త్వరలో లోక్‌సభ ఎన్నికల కోడ్ రానుండడంతో ఈ లోపే ఆరు గ్యారంటీల్లో పెండింగ్‌లో ఉన్నవాటికి మంత్రివర్గం ఆమోదం పొందడంతో పాటు ఆన్-గోయింగ్ స్కీములుగా ఉంచేందుకు ప్రారంభోత్సవాలు చేయాలని అనుకుంటున్నారు.

**11న భద్రాచలంకు సీఎం**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలం టూర్ ఖరారైంది. సీఎం టూర్, ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఐటీడీఏ పీవో ప్రతిక్ జైన్, ఎస్పీ రోహిత్, జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..11వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి భద్రాచలంలో పర్యటించనున్నారని తెలిపారు. ఉదయం ముందుగా సీఎం రేవంత్ భద్రాచల సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని, మిథిలా స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో మూడు వేలమంది ప్రజల సమక్షంలో ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభిస్తారు. ఆ తరువాత భోజనం ఉంటుంది. భోజనం అనంతరం మణుగూరులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం పాల్గొని ప్రసంగిస్తారు.

## ఛార్జీలు లేకుండా ఎల్‌ఆర్‌ఎస్ అమలు చేయండి

**- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేటీఆర్ లేఖ**

ఎల్‌ఆర్‌ఎస్ గురించి మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రభుత్వం మ్యారేజ్ రెగ్యులరైజేషన్ స్కీం కూడా తీసుకొస్తుందేమో అని మాట్లాడారని, ఈరోజు ఎల్‌ఆర్‌ఎస్ ప్రజలపై పెనుభారం వేసేలా అమలు చేసేందుకు ఆదేశాలు ఇచ్చారని తప్పుపట్టారు. గత ఎన్నికలకు ముందు ప్రస్తుత డిప్యూటీ సీఎం భట్టి ఎల్‌ఆర్‌ఎస్ అంటే ప్రజల నుంచి డబ్బులు దోపిడీ చేయడమే అయినా ప్రభుత్వాలకు ప్రజలు తమ సొంత డబ్బులతో కొనుగోలు చేసిన భూములపైన రెగ్యులరైజేషన్ పేరుతో వాటాలు ఎందుకు తీసుకుంటుందన్నారని గుర్తు చేశారు.మరిప్పుడు ప్రభుత్వం ప్రజల నుంచి ఛార్జీల రూపంలో ఎందుకు దోపిడీ చేస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎల్‌ఆర్‌ఎస్ వద్దు అంటే ప్రజలంతా నో ఎల్‌ఆర్‌ఎస్ - నో బీఆర్‌ఎస్ అనాలి. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్క రూపాయి తీసుకోకుండా ఉచితంగా అమలు చేస్తామని ఉత్తమ్ మభ్యపెట్టేలా మాట్లాడారని ఆక్షేపించారు. ఎల్‌ఆర్‌ఎస్ రూపంలో ప్రజల రక్త మాంసాలను పీలుస్తుందని సీతక్క అన్నారని గుర్తు చేశారు. ఎల్‌ఆర్‌ఎస్ రద్దు చేయాలంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోర్టుకు సైతం వెళ్లారన్నారు.ఇలా ప్రజలను మభ్య పెట్టేలా బహిరంగంగా మాట్లాడిన మీ క్యాబినెట్ సహచరులను అడిగిన తర్వాతనే ఎల్‌ఆర్‌ఎస్‌పై ఛార్జీలు వసూలు చేయాలని నిర్ణయం తీసుకున్నారా అనేది ప్రజలకు వివరిస్తే బాగుంటుందని తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడంతోపాటు కలెక్టర్లు, ఆర్డీఓల ద్వారా ప్రజలు కోరుకుంటున్న ఉచిత రెగ్యులరైజేషన్ డిమాండ్ మీ దృష్టికి తీసుకు వచ్చామని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామని మీరు అసెంబ్లీలో చెప్పిన మాట అవగింజంత వాస్తవమే అయితే వెంటనే ఎల్‌ఆర్‌ఎస్ మార్గదర్శకాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నానని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు

## ముగిసిన ఎన్డీఎస్ఏ కమిటీ పరిశీలన..

ప్రతినిధులతోనూ చర్చించి అవసరమైన సమాచారం తీసుకుంది. డ్రాయింగ్స్, మోడల్స్‌ను పరిశీలించి.. సందేహాలను నివృత్తి చేసుకుంది. ఇంజినీర్లతో సమావేశంలో కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. అడిగిన వివరాలు పూర్తిగా చెప్పకపోవడంతోపాటు ఒకరిపైఒకరు సాకులు చెప్పే ప్రయత్నాన్ని ఆయన తప్పుపట్టినట్లు తెలిసింది. అయితే, ఆనకట్టల డిజైన్స్ ఖరారు చేసిన సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ (సీడీవో) సమావేశం పూర్తిగా జరగలేదు. దీంతోపాటు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఇంజినీర్ల తోనూ భేటీ కాలేదు. గతంలో ఆయా బాధ్యతలు నిర్వర్తించి పదవీ విరమణ చేసిన వారితోనూ కమిటీ మాట్లాడలేదు. దీంతో మరోమారు సమావేశం జరిగే అవకాశం ఉంది.ఈ నెల 6న రాష్ట్రానికి వచ్చిన చంద్రశేఖర్ అయ్యర్ కమిటీ.. అదే రోజు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, అధికారులతో భేటీ అయ్యింది. ఆ తర్వాత 2 రోజుల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలను సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించింది. మూడు ఆనకట్టలకు సంబంధించిన 19 అంశాల సమాచారాన్ని అడిగింది. కమిటీ అడిగిన సమాచారం ఇచ్చినట్లు చెబుతున్న నీటిపారుదలశాఖ అధికారులు.. ఇంకా ఏదైనా సమాచారం, వివరాలు అడిగితే కూడా ఇస్తామని అంటున్నారు. మేడిగడ్డ ఆనకట్ట పియర్స్‌లో పగుళ్లు, మిగిలిన రెండు ఆనకట్టల్లో వచ్చిన సమస్యలకు గల కారణాలపైనే కమిటీ ప్రధానంగా దృష్టి సారించింది. అందుకు సంబంధించే ఇంజినీర్లు, ఏజెన్సీల నుంచి సమాచారం, వివరణ అడిగింది. దిల్లీ వెళ్లిన తర్వాత కమిటీ అన్ని అంశాలను పరిశీలించి, అధ్యయనం చేసి రాష్ట్ర అధికారులకు తదుపరి సమాచారం ఇవ్వనుంది.

# రాబోయే ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థిగా మాయావతి ?

**- సోనియాతో మాయావతి చర్చలు సఫలం**

**- బీఎస్పీ ఉత్తర ప్రదేశ్ లో 25 సీట్లలో పోటీ..**



**(సిహెచ్ వి ప్రభాకర్ రావు)**



**హైదరాబాద్, మార్చి 9 (ప్రజా మంటలు):** భారత దేశ రాజకీయాలలో బహుజన్ సమాజ్ పార్టీ, ఎన్నో మార్పులకు కారణమైంది. దళితులకు రాజకీయాలలో ఒక గౌరవనీయమైన స్థానాన్ని కల్పించింది. అలాగే 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమిలో బహుజన సమాజ్ పార్టీ చేరి, కొత్త చరిత్ర రాయబోతుంది.

గత నెల రెండవ వారంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతీల మధ్య సంభాషణ జరిగినట్టు తెలుస్తుంది. ప్రస్తుత రాజకీయ వాతావరణం లో బిజెపిని ఉత్తర భారత దేశంలో ఓడించాలంటే దళిత వర్గానికి చెందిన వ్యక్తిని ప్రధాని అభ్యర్థిగా ప్రకటించాలని,ఇండియా కూటమితో పాటు, కాంగ్రెస్ భావిస్తుంది.

**మల్లికార్జున్ ఖర్గే దళితుడే**

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే దళితుడే అయినా, ఆయన వ్యక్తిత్వాన్ని, అభ్యర్థిత్వాన్ని ఉత్తర భారతంలో సామాన్య జనాలకు చేర్చడంలో సమయం సరిపోదని కాంగ్రెస్ భావిస్తుంది. ఈ నేపథ్యంలో ఉత్తర భారతదేశం అంతటా ఎంతో ఓటు బ్యాంకు కలిగిన మాయావతిని ప్రధాని అభ్యర్థిగా ప్రకటిస్తే, బిజెపిని ఓడించడం సులభమని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు ఇండియా కూటమిలో కాంగ్రెస్ అతిపెద్ద పార్టీయే కాకుండా ప్రధాని అభ్యర్థిగా ఇతర ప్రాంతీయ పార్టీల అభ్యర్థులను ప్రకటించడం సాధ్యం కావడం లేదు.

పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ నాయకత్వాన్ని చాలామంది ప్రాంతీయ పార్టీ నాయకులు ఉత్తర భారత నాయకులు కూడా అంగీకరించడం లేదు.

ఈ నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాల నుండి ప్రధాని అభ్యర్థిగా మల్లికార్జున ఖర్గేను ప్రతిపాదించి, ఆయన పట్ల ఉత్తర భారత ప్రజలు సానుకూలంగా స్పందించడానికి, వారి వద్దకు కాంగ్రెస్, ఇతర పార్టీలు వెళ్లి ఖర్గేను పరిచయం చేయడానికి, ఆయన దళితుడని చెప్పడానికి సమయం సరిపోదని, దీనివల్ల కూటమికి నష్టం కలుగుతుందని రాజకీయ నాయకులు భావిస్తున్నారు.

అందుకే ఉత్తర భారతానికి చెందిన, ముఖ్యంగా పార్లమెంటులో 80 స్థానాలు కలిగిన, ఇంతవరకు ఒకరిద్దరు తప్ప మిగతా ప్రధానులందరూ వచ్చిన ఉత్తరప్రదేశ్ నుండి వచ్చిన మాయావతిని, ప్రధాని అభ్యర్థిగా ప్రకటించడం సబబుగా ఉంటుందని కాంగ్రెస్ కూటమిలోని అందరినీ సోనియా గాంధీ ఒప్పించినట్లు తెలుస్తుంది.

ఇన్నాళ్లుగా, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలోని వీలైనన్ని ఎక్కువ సీట్లలో ఉత్తర ప్రదేశ్ లోని అన్ని సీట్లలో ఒంటరిగానే పోటీ చేస్తానని బి.ఎస్.పి అధినేత్రి మాయావతి ప్రకటించారు. కానీ మారిన పరిస్థితులలో సోనియా గాంధీతో చర్చించిన తర్వాత, గత వారం కాంగ్రెస్ లోని ఒకరిద్దరూ ప్రధాన నాయకులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చలు జరిపిన మాయావతి, తనకు ఉత్తర ప్రదేశ్ లో 25 పార్లమెంటు సీట్లను ఇస్తే కూటమిలో చేరడానికి సిద్ధమేనని తెలిపినట్టు వార్తలు వచ్చాయి. నిజానికి మాయావతి 35 సీట్లు అడిగిన 25 సీట్లు ఇవ్వడానికి కూటమి సిద్ధం అవ్వడంతో మాయావతి అంగీకరించినట్లు తెలిసింది. అయితే ఈ 25 సీట్లలో ఎక్కువగా దళిత బహుజనులు ఓటర్లుగా ఉన్న వాటిని కేటాయించడానికి సమాజ్వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ అంగీకరించినట్టు తెలుస్తుంది. కానీ మాయావతి దళిత ముస్లిం ఓటర్లు అధికంగా ఉన్న కొన్ని నియోజకవర్గాలను ఇవ్వాలని కోరినట్లు తెలుస్తుంది.

గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని అఖిలేష్ యాదవ్ దళిత యాదవ్ ముస్లిం ఓటర్లు ఉన్న నియోజకవర్గాలలో ఓట్ల ను మార్పిడి చేసుకోవడంలో అంతగా విజయం సాధించలేదని, బీఎస్పీ ఓట్లు గతంలో కూటమికి బదిలీ కాలేదని అలాగే ఈసారి కూడా జరిగే ప్రమాదం ఉందని బిఎస్పి దళిత సీట్లలో పోటీ చేయడమే లాభకరమని సూచించినట్లు తెలుస్తోంది.

ఒకటి రెండు సీట్ల దగ్గర తప్ప మిగతా విషయాలలో కూటమిలోని అన్ని వర్గాల నాయకులు ఒక అవగాహనకు వచ్చినట్లు ఎన్నికల కమిషన్ ప్రకటన కొరకు ఎదురుచూస్తున్నట్లు ఎదురు తెలుస్తుంది

ఎన్నికల ప్రకటన వచ్చిన వెంటనే ఇండియా కూటమిలో బహుజన సమాజ్ పార్టీ చేరుతున్నట్లు ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అనుకుంటున్నారు బహుజన సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి ప్రధాని అభ్యర్థిగా ప్రకటించడం కూటమికి ఎంతో లాభం చేకూరుస్తుందని, ముఖ్యంగా మధ్య, పశ్చిమ భారతంలోని దళిత బహుజనులందరూ ఏకముఖిగా కాంగ్రెస్ కూటమిని ఆదరిస్తారని ఆశిస్తున్నారు.

**బీజేపీ ఎత్తులను చిత్తు చేస్తున్న మాయావతి**

బహుజన్ సమాజ్ పార్టీని కాంగ్రెస్ కూటమితో కలవకుండా బిజెపి మొదటి నుండి తీవ్రంగా ప్రయత్నిస్తుంది. అసలు ఏ ప్రాంతీయ పార్టీ కానీ జాతీయ పార్టీ కానీ కాంగ్రెస్ కూటమిలో చేరకుండా ఉండడానికి బిజెపి తన శక్తి యుక్తులు అన్నిటిని వాడుతుంది. సిబిఐ,ఈడి, ఇన్కమ్ టాక్స్ విభాగము, ఇతర విచారణ సంస్థల ద్వారా ఆయా పార్టీలను భయపెట్టి బెదిరించి, లొంగదీసుకుని, కూటమిలో చేరకుండా విఫలయత్నాలు చేస్తుంది. అయినా రాజకీయ పార్టీలు "భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణ" పేరిట ఇండియా కూటమిగా ఏర్పడి ఎలాగైనా బిజెపిని ఓడించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాయి.

**బీజేపీ మెడకు ఎలెక్టోరల్ బాండ్స్ ఉచ్చు**

ఇటీవల సుప్రీంకోర్టు ఎన్నికల నిధుల సేకరణ కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎలక్ట్రోరల్ బ్రాండ్ లను నిషేధించడమే, కాకుండా అవి రాజ్యాంగ విరుద్ధమని, ఏఏ పార్టీలకు ఎవరెవరు ఎన్ని నిధులు ఇచ్చారో తెలుసుకోవాల్సిన బాధ్యత, అవసరం ఓటర్లకు ఉంటుందని, వీటి వివరాలను బయటపెట్టాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ను కోరడం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్నికల అయ్యేవరకు ఆ వివరాలను ఇవ్వలేని పరోక్షంగా కోర్టుకు తెలపడం దేశ రాజకీయాలలో పెను మార్పులకు, నల్లకుబేరుల కాపాడడానికి ప్రభుత్వం ఇలా చేస్తుందనే విమర్శలు వస్తున్నాయి

ఎస్బిఐ దొంకతిరుగుడు దోరణి, సుప్రీం కోర్టు ఆదేశాలను ధిక్కరించే తీరు తీవ్ర విమర్శలకు కారణమైంది.ఇది బిజెపికి మరియు ప్రధాని మోడీ వ్యక్తిత్వానికి ఎదురు దెబ్బ తగిలినట్టు అయింది. నల్ల డబ్బును ఏదో రీతిగా రాజకీయ పార్టీలకు, ముఖ్యంగా అధికారంలో ఉన్న బిజెపికి అందజేయడానికే ఈ ఎలెక్టోరల్ బ్రాండ్స్ తెచ్చినట్టు విమర్శకులు తేల్చి చెప్పారు అందుకే నల్ల కుబేరులను రక్షించడానికి ఎస్బిఐ కేంద్ర ప్రభుత్వం చేతిలో పావుగా మారి, వివరాలను ప్రకటించడం లేదని విమర్శలు వచ్చాయి.

గత నెలలో చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో జరిగిన అవకతవకలు బిజెపి వ్యవహరిస్తున్న తీరు, నిరంకుశత్వ ధోరణి, ప్రజలలో ముఖ్యంగా మధ్యతరగతి ఓటర్లలో బిజెపి పట్ల వ్యతిరేకతను పెంచుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ నేపథ్యంలో బిజెపి ఇతర ఎన్డీఏలో లేని పార్టీలన్నీ కాంగ్రెస్ కూటమిలో లేదా ఇండియా కూటమిలో చేరి "ప్రజాస్వామ్య పరిరక్షణ" పేర బిజెపిని ఎదుర్కొని ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తున్నాయి. గత తొమ్మిది పది నెలల రాజకీయ చర్చలు, సమావేశాలు, పొత్తులు, నాయకుల పార్టీ బదలాయింపులు, అన్నింటిని క్రోడీకరించుకొని బహుజన సమాజ్ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ లతో సహా, చాలా వరకు, ప్రాంతీయ పార్టీలన్నీ ఈ కూటమిలో చేరిపోయాయి. ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో ఎన్డీఏలో ఉంటూ, సీట్ల పంపకాలలో సమస్యలను ఎదుర్కొంటున్న స్థానిక పార్టీలు రాబోయే రోజుల్లో ఎలా వ్యవహరిస్తాయో చూడాలి. మొత్తానికి ఈ ఎన్నికలు భారతదేశానికి ఒక దళిత ప్రధానిని తీసుకురావడం ఖాయంగా తెలుస్తుంది .

## ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్

**- జూన్ 1 నుంచి అమలు**

**- రవాణాశాఖ మంత్రి పొననం ప్రభాకర్ వెల్లడి**

**హైదరాబాద్, మార్చి 9 (ప్రజా మంటలు):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో రెండు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేసిన సర్కార్.. ఇటీవల పేదలకు ఎంతగానో ఉపయోగపడే రూ.500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేసింది. ఇప్పుడు తాజాగా టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించింది. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించామని.. జూన్ 1 నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలులోకి వస్తుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్త ఫిట్‌మెంట్‌తో ఆర్టీసీకి నెలకు రూ.35 కోట్ల భారం పడనుందని చెప్పారు. అయితే 53,071 మంది ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం చేకూరు తుందని మంత్రి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చామన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు మహాలక్ష్మి పథకం అమలుకు సిద్ధమయ్యారని... విజయవంతం చేశారని కొనియాడారు. 3 నెలల్లో 25కోట్ల మహిళలు ఇప్పటి వరకు ప్రయాణం చేశారన్నారు. అందుకు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సంస్థ ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం కోసం కొన్ని నిర్ణయాలు తీసుకున్నా మని చెప్పారు. గతంలో ప్రావిడెంట్ ఫండ్‌ను వాడుకున్నారని.. బాండ్స్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఇప్పుడు 2017 పీఆర్సీని పూర్తి స్థాయిలో ఇవ్వాలని అనుకుంటున్నట్లు చెప్పారు. ఆర్టీసీ నష్టాల నుంచి ప్రాఫిట్ ఓరియంటేషన్ వైపుగా వెళ్తున్నామన్నారు. రిటైర్మెంట్ 21శాతం ఇవ్వాలని నిర్ణయించామని... దీనివల్ల ఏడాదికి భారం పడుతుంది.. అయినా కూడా ఇవ్వాలని ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులకు సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. పేద ప్రజలకు ప్రయాణం సాధనం ఆర్టీసీ అన్నారు. ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బస్సుల కలర్స్ వేసి నడపుతున్నాం అనటం వాస్తవం కాదన్నారు. ఆటో కార్మికులకు కొంత అన్యాయం జరిగిందని.. వారిని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. శవాల మీద పేలాలు ఏరుకునే విధంగా మాజీ మంత్రులు ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. 'గతంలో ఉన్న మాజీ మంత్రులు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.. కానీ మమ్మల్ని ఆటో కార్మికులకు 15000 ఇవ్వాలని కోరుతున్నారు' అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని.. దాన్ని అమలు చేయడంలో ఆర్టీసీ బాధ్యతను నెరవేరుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పెండింగ్‌లో రూ.280కోట్ల బాండ్స్ నెక్లెస్ రోడ్డులో సీఎం, డెప్యూటీ సీఎం ప్రకటించారు. రెండు రోజుల్లోనే పేమెంట్స్ జరుగుతాయన్నారు. కార్మికులకు బోనస్, ఇతర బెనిఫిట్స్ ఇచ్చే విధంగా ముందుకెళ్తున్నామన్నారు. 21శాతం ఫిట్‌మెంట్ ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందని.. దాంతో ప్రతి ఏటా రూ.418.11కోట్ల భారం పడుతుందన్నారు. ఆర్టీసీ కుటుంబాలు తమకు మద్దతు తెలిపాయన్న మంత్రి.. వారికి అండగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జూన్ ఒకటి నుంచి అమలులోకి వస్తుందన్నారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత బస్‌లు, బస్టాండులు కళకళలాడుతున్నాయన్నారు. 60శాతం ఉన్న ఆక్యుపెన్సీ వందశాతం దాటుతుంద న్నారు. ఇకపోతే ఆర్టీసీలో నూతన ఉద్యోగ నియామకాలు చేపడుతామని మంత్రి తెలిపారు. మూడువేల బస్సులు కొత్తగా వస్తున్నాయని.. ఎక్కడ కూడా బస్సులు తగ్గించే పరిస్థితి ఉండదన్నారు. సంస్థను ముందుకు తీసుకువెళ్లేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 16 నుంచి పిట్‌మెంట్ 21శాతానికి పెంచేందుకు కృషి చేసిన సీఎం, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. 53,071 మందికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. భారీ ప్రకటనలో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం విలీనంపై పరిశీలిస్తుందన్నారు. బస్సులు పెంచుతున్నామని.. కొత్త రూట్లలో బస్సులు నడపాలని డిమాండ్స్ వస్తున్నాయన్నారు. ప్రభుత్వం, మంత్రిపై కోపం ఉంటే వేరే పద్ధతిలో వెళ్లాలని.. ఆర్టీసీపై విమర్శలు ఆపాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రైల్వేలాగా ఆర్టీసీ బస్సులు పని చేస్తున్నాయ న్నారు. ఆర్టీసీని బ్లేమ్ చేయాలని చూస్తున్నారని.. ఆర్టీసీకి మహిళలకు ఉచితంగా ఇస్తుంటే.. ఆటో వాళ్లని రెచ్చగొడుతున్నారన్నారు. ఎవరికి ఏఏ డిపార్ట్‌మెంట్‌లు, ఎన్ని పోస్టులు వస్తున్నాయనేది డీటైల్స్ ఇస్తామన్నారు.

### రామేశ్వరం పేలుడు కేసు

**నిందితుడి కొత్త ఫోటోలు విడుదల**

**బెంగళూరు,మార్చి9 (ప్రజా మంటలు):** సంచలనం సృష్టించిన బెంగళూరు రామేశ్వరం కేఫ్ బ్లాస్ట్ కేసులో నిందితుడి కొత్త ఫోటోలను దర్యాప్తు సంస్థ నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఎన్ఐఏ శనివారంనాడు విడుదల చేసింది. మార్చి 1న జరిగిన ఈ పేలుడులో సుమారు 10 మంది గాయపడ్డారు. 3వ తేదీన కేసు దర్యాప్తును ఎన్ఐఏ చేపట్టింది. కేఫ్‌లో పేలుడు జరిగిన సుమారు ఒక గంటకు నిందితుడు ఒక బస్సు ఎక్కుతుండటం సీసీటీవీ ఫుటేజ్‌లో గుర్తించారు. టైమ్‌స్టాంప్ మధ్యాహ్నం 2.03 గంటలుగా వీడియోలో ఉండగా, 12.56 గంటలకు కేఫ్‌లో పేలుడు జరిగింది. అనుమానితుడు టీ-షర్ట్, టోపీ, ఫేస్ మాస్క్ వేసుకుని కనిపించాడు. కాగా, అదే రోజుమరో ఫుటేజిలో రాత్రి 9 గంటల ప్రాంతంలో ఒక బస్సు స్టేషన్ లోపల అతను తిరుగుతున్నట్టుగా ఉంది. అనుమానితుడికి సంబంధించి సమాచారం తమకు తెలియజేస్తే రూ.10 లక్షలు రివార్డుగా ఇస్తామని కూడా ఎన్ఐఏ ప్రకటించింది. సమాచారం ఇచ్చిన వ్యక్తి పేరును గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చింది. కేసు విచారణలో ఎన్ఐఏకు బెంగళూరు పోలీస్ సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ సహకారం అందిస్తోంది. విచారణలో భాగంగా బల్లారి జిల్లాలోని కౌల్ బజార్‌లో ఒక బట్టల వ్యాపారిని, నిషేధిత పాపుల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ)కు చెందిన మరో వ్యక్తిని ఎన్ఐఏ టీమ్ ఇంతవరకూ అరెస్టు చేసింది. ఎన్ఐఏ సమాచారం ప్రకారం, పేలుడు ఘటనకు పాల్పడిన నిందితుడు తన పని ముగియగానే బస్సులో తుమకూరు, బళ్లారి, బీదర్, భత్కల్ సహా పలు ప్రాంతాల్లో బస్సుల్లో తిరిగాడని, విచారణకు దొరక్కుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు తన ఆహార్యంలో మార్పులు చేసుకున్నాడని తెలుస్తోంది. కాగా, పేలుడు ఘటన అనంతరం మూతపడిన రామేశ్వరం కేఫ్ శనివారం తిరిగి తెరుచుకుంది. ఈసారి కేఫ్ వద్ద భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎంట్రన్స్ వద్ద మెటల్ డిటెక్టర్లు ఏర్పాటు చేశారు. హ్యాండ్‌హెల్డ్ డిటెక్టర్లతో కస్టమర్లను తనిఖీ చేసి లోపలకు పంపుతున్నారు. తమ బ్రాంచీల్లోని సెక్యూరిటీ గార్డులకు శిక్షణ ఇచ్చేందుకు మాజీసైనికులతో ప్రత్యేక ప్యానల్ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నట్టు రామేశ్వరం కేఫ్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు రాఘవేంద్రరావు తెలిపారు.

# అభివృద్ధి కోసమే నా నిరంతర తపన

## - సేలా టన్నెల్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ

కాని, మేము10 ఏళ్లలోనే ఈశాన్య ప్రాంతంలో 6వేల కిలోమీటర్లకు పైగా జాతీయ రహదారిని నిర్మించామని చెప్పారు. కాంగ్రెస్ 70 ఏళ్ల పాలనలో చేయలేని పనులను తాను 10 ఏళ్లలో చేశామన్నారు. సరిహద్దు గ్రామాలను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. నార్త్ ఈస్ట్ లో రూ.55వేల కోట్ల విలువైన పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీఏ 400 స్థానాల్లో గెలుస్తుందని.. మూడోసారి కూడా తమదే అధికారమని ప్రధాని అన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో రూ.55,600 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని 35 వేల పేద కుటుంబాలకు శాశ్వత ఇళ్లు లభించాయని చెప్పారు. దీంతోపాటు అరుణాచల్, త్రిపురలో వేలాది కుటుంబాలకు నీటి కనెక్షన్లు పొందాయని అన్నారు. దీంతోపాటు ఈశాన్య రాష్ట్రాల్లో కనెక్టివిటీకి సంబంధించిన అనేక ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిగాయని వెల్లడించారు. ప్రారంభించిన వాటిలో సెలా టన్నెల్ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన (13000 అడుగులు) ప్రాంతంలో నిర్మించిన పొడవైన సొరంగం ఉంది. ఇది అరుణాచల్ ప్రదేశ్‌లోని వెస్ట్ కమింగ్, తవాంగ్ జిల్లాలను కలుపుతుంది. చేరుకోవడానికి ఇదే ఏకైక మార్గం కావడం విశేషం. అరుణాచల్ ముఖ్యమంత్రి పెమా ఖండూ ప్రధాని మోదీకి బహుమతి ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఇండియా-చైనా సరిహద్దులోని తూర్పు సెక్టార్‌లో నిర్మించిన సేలా టన్నెల్ ను శనివారం ప్రధాని మోదీ ప్రారంభించారు. అరుణాచల్ ప్రదేశ్ రాజధాని ఈటానగర్‌లో నిర్వహించిన 'వికసిత్ భారత్- వికసిత్ నార్త్ ఈస్ట్' కార్యక్రమంలో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. ప్రపంచంలోనే పొడవైన రెండు వరుసల టన్నెల్‌గా ఇది గుర్తింపు పొందింది. సేలా టన్నెల్‌ను సముద్ర మట్టానికి 13వేల అడుగుల ఎత్తులో పర్వతాల మధ్య నిర్మించారు. ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లో అయినా బాలిపారా-చారిదౌర్-తవాంగ్ రహదారిలో అనుసంధానం కోల్పోకుండా ఉండే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేశారు. సరిహద్దు రహదారుల సంస్థ ఈ రెండు వరుసల టన్నెల్‌ను నిర్మించింది. ఈ ప్రాజెక్టులో రెండు సొరంగాలు ఉన్నాయి. టన్నెల్-1 సింగిల్ ట్యూబ్‌తో 1,003 మీటర్ల పొడవుండగా.. టన్నెల్-2 రెండు సొరంగమార్గాలతో 1,595 మీటర్ల పొడవు కలిగి ఉంది. రెండింటిని కలిపే రోడ్డు పొడవు 1200 మీటర్లు. టన్నెల్-2 సొరంగమార్గాల్లో ఒకటి సాధారణ ట్రాఫిక్‌కు, మరొకటి ఎమ్జెన్సీ సర్వీసులకు కేటాయించారు.పర్వతాల మధ్య సేలా పాస్‌కు 400 మీటర్ల దిగువన ఈ నిర్మాణం చేపట్టారు. ఈ టన్నెల్ వల్ల చలికాలంలో కూడా రాకపోకలకు ఎలాంటి అంతరాయం ఉండదు. భారత్-చైనా సరిహద్దులో ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో అయినా ఆయుధాలు, బలగాలను వేగంగా తరలించేందుకు ఉపయుక్తంగా ఉంటుంది. సరిహద్దు ప్రాంత ప్రజలకు సామాజిక-ఆర్థిక ప్రయోజనాన్ని చేకూర్చనుంది. దీంతో తవాంగ్-దిరాంగ్ ప్రాంతాల మధ్య 12 కిలోమీటర్ల మేర దూరం తగ్గనుంది. 90 నిమిషాల ప్రయాణ సమయం ఆదా అవుతుంది. ఈ టన్నెల్ మెరుగైన భద్రతా సామర్థ్యాన్ని కలిగి ఉంది. వెంటిలేషన్ వ్యవస్థలు, లైటింగ్, అగ్నిమాపక పరికరాలు వంటి అధునాతన సదుపాయాలను సొరంగంలో ఏర్పాటు చేశారు. 2019 ఫిబ్రవరి 9న ప్రధాని నరేంద్రమోదీ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. దీనికోసం ప్రభుత్వం రూ.825 కోట్లు వెచ్చించింది.అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ చైనా సరిహద్దుల్లో ఉంటుంది. ఈ సొరంగమార్గంతో అత్యవసర పరిస్థితుల్లో భారత దళాలు త్వరితంగా సరిహద్దులకు చేరుకునే అవకాశం కలిగింది. చైనా సరిహద్దులు ఎత్తుగా ఉండటంతో డ్రాగన్ బలగాలు సులభంగా భారత దళాల కదలికలను కనిపెట్టగలవు. అయితే సొరంగమార్గం అందుబాటులోకి రావడంతో వారికి ఆ అవకాశం మూసుకుపోయింది.

# ఎన్‌డిఏలోకి టిడిపి, జనసేన

# మూడు పార్టీల మధ్య పొత్తులు ఖరారు

శనివారం నాడు చర్చలు జరిపారు. 50 నిమిషాల పాటు జరిపిన సమావేశంలో సీట్ల సర్దుబాటుపై స్పష్టత వచ్చినట్టు విశ్వసనీయ సమాచారం. రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం కలిసి పని చేయాలని ముగ్గురు నేతలు నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 175 అసెంబ్లీ, 25 లోక్ సభ స్థానాలు ఉన్నాయి. లోక్ సభ ఎన్నికలపై బీజేపీ దృష్టిసారించింది. ఎక్కువ సీట్లు అడగడంతో చర్చలు సుదీర్ఘంగా కొనసాగాయి. బీజేపీ, జనసేనకు 30 అసెంబ్లీ సీట్లు ఇచ్చేందుకు తెలుగుదేశం పార్టీ అంగీకరించినట్టు వార్తలు వస్తున్నాయి. 145 అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయనుంది. 25 లోక్ సభ స్థానాల్లో 8 సీట్లను బీజేపీ, జనసేనలకు ఇచ్చేందుకు టీడీపీ ప్రాథమికంగా అంగీకరించింది. 8 సీట్లలో బీజేపీ ఆరు చోట్ల బరిలోకి దిగే అవకాశం ఉంది. అసెంబ్లీ గురించి బీజేపీ అంతగా పట్టించుకోవడం లేదు. లోక్ సభ సీట్లపై మాత్రం దృష్టిసారించింది. ఎంపీ టికెట్లు ఎక్కువ కావాలని అమిత్ షా కోరారని వార్తలు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ సీట్లకు సంబంధించి అధికార ప్రకటన రావాల్సి ఉంది.

నేషనల్ డెమొక్రటిక్ అలయెన్స్ లోకి టీడీపీ చేరిక ప్రకటన ఏ క్షణమైనా రానుంది. రెండు విడతలుగా ఢిల్లీలో జరిగిన చర్చల్లో ఈ అంశంపై స్పష్టత వచ్చింది. టీడీపీ పదిహేడు పార్లమెంట్ స్థానాల్లో , బీజేపీ ఆరు స్థానాల్లో, జనసేన రెండు లోక్ సభ స్థానాల్లో పోటీ చేయనున్నారు. జనసేన రెండు స్థానాలు కాకినాడ, మచిలీపట్నంగా ఖరారయ్యాయి. రాజంపేట, ఏలూరు, అనకాపల్లి, రాజమండ్రి, అరకు, హిందూపురం నియోజకవర్గాల్లో భారతీయ జనతా పార్టీ పోటీ చేయనుంది. మిగిలిన నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ తరపున అభ్యర్థులు బరిలో ఉంటారు. ఇక అసెంబ్లీ స్థానాల్లోనూ లెక్క కుదిరింది. బీజేపీ, జనసేనకు కలిసి 30 నియోజకవర్గాలు కేటాయించారు. ఇందులో ఇరవై నాలుగు జనసేన, ఆరు బీజేపీ స్థానాల్లో పోటీ చేస్తుంది. ఆ ఆరు నియోజకవర్గాలు ఏమిటేమిటి అన్నదానిపై రాష్ట్ర స్థాయిలో చర్చించి ఖరారు చేసుకుంటారు. ఉదయం పదకొండు గంటల సమయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అమిత్ షాతో సమావేశం అయ్యారు. సుమారు 50 నిమిషాల పాటు ఏపీ రాజకీయాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై ప్రధానంగా చర్చ కొనసాగింది. ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య అవగాహన కుదిరిన తర్వాత అలాగే ఎన్డీఏలోకి టీడీపీని బీజేపీ ఆహ్వానించింది.. ఈ నెల 14వ తేదిన జరిగే ఎన్డీఏ సమావేశానికి చంద్రబాబును హాజరుకావాల్సిందిగా అమిత్ షా కోరారు. తమ సర్వే ప్రకారం 25 లోక్‌సభ సీట్లలో కనీసం 23 సీట్లు తెలుగుదేశం-జనసేన-బీజేపీ గెలుచుకుంటుందని బీజేపీ పెద్దలు చెప్పినట్లుగా టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేస్తున్న తీరు, అప్పుల పాలు చేస్తున్న వైనం తమకు ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. జగన్ తమకు మద్దతుగా నిలుస్తున్నప్పటికీ ఆయనను ప్రోత్సహించడం సరైందికాదని తాము భావిస్తున్నామని పేర్కొన్నట్లు తెలిసింది. ఈ పొత్తు కుదరకుండా చేసేందుకు జగన్ చేసిన ప్రయత్నాలు కూడా ఆయన పట్ల బీజేపీలో వ్యతిరేకత పెంచిందని తెలుస్తోంది. తనకు రాష్ట్రాభివృద్ధి తప్ప మరేమీ ముఖ్యం కాదని, అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా అభివృద్ధి చేయడం, నదుల అనుసంధానానికి వీలుగా పోలవరం వంటి బృహత్తర ప్రాజెక్టులను పూర్తి చేయడం, కేంద్రం సహకారంతో రాష్ట్రాన్ని పారిశ్రామికంగా, సాంకేతికం గా అభివృద్ధి చేయడం తనకు ప్రధానమని చంద్రబాబు బీజేపీ నేతలకు చెప్పినట్లు తెలుస్తోంది. ప్రధాని నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సందర్భంగా కనీసం మూడు, నాలుగుసార్లు పర్యటించాలనుకు న్నారని... ఈ సందర్భంగా రాష్ట్రాభివృద్ధికి అవసరమైన హామీలు ఇస్తారని కూడా బీజేపీ నేతలు హామీ ఇచ్చారు.

# వ్యవసాయ భూములకే రైతుబంధు పథకం వరిస్తుంది

ప్రజలకు ఉపయోగపడాలి. దుర్వినియోగం కావడానికి వీలులేదు. అందుకనే మేం ప్రకటించిన గ్యారంటీల అమలుకు కొన్ని మార్గదర్శకాలను రూపొందించి ప్రజాధనం దుర్వినియోగం కాకుండ పకడ్బందీగా చర్యలు చేపట్టామని డిప్యూటి సీఎం భట్టి తెలిపారు.శనివారం డా. బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.గత ప్రభుత్వం యాసంగి సీజన్లో 5 నెలల వరకు రైతుబంధు డబ్బులను రైతుల ఖాతాల్లో వేసిందన్నారు. కానీ మేము ప్రాధన్యత క్రమంలో వ్యవసాయం చేసే వారిని ప్రోత్సహించాలని రైతు భరోసా డబ్బులను మొదట ఎకరం లోపు, ఆ తరువాత రెండు, మూడు ఎకరాల లోపు ఉన్న రైతులకు జమ చేశాము. నాలుగు ఎకరాల లోపు ఉన్న రైతులకు జమ చేస్తున్నాము. 5 ఎకరాల లోపు ఉన్న రైతులకు త్వరలోనే డబ్బులు జమ చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాల విద్యుత్తు డిమాండ్‌కు తగ్గట్టుగా గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నాలుగు నెలల్లో ఎక్కువ విద్యుత్తును సరఫరా చేసిందని, రాష్ట్ర చరిత్రలో ఈ నెల 8న 15,623 మెగావాట్ల విద్యుత్తును అత్యధికంగా సరఫరా చేశామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. శనివారం డా. బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటి సీఎం మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కావాలా.? కరెంట్ కావాలా.? కాంగ్రెస్ గెలిస్తే కరెంటు ఉండదని తప్పుడు ప్రచారం చేసిన బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ మూడు మాసాల్లో ఎక్కువ విద్యుత్తును సరఫరా చేశామని గణంకాలతో సహా వెల్లడించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 2022 డిసెంబర్‌లో 200 మిలియన్ యూనిట్ల విద్యుత్తును సరఫరా చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్‌లో 207.07 మిలియన్ యూనిట్లు సరఫరా చేసిందన్నారు. అలాగే 2023 జనవరి నెలలో 230.54 మిలియన్ యూనిట్లు సరఫరా చేయగా, 2024 జనవరిలో 243.12 మిలియన్ యూనిట్లు సరఫరా చేశామన్నారు. 2023 ఫిబ్రవరి నెలలో 263.38 మిలియన్ యూనిట్లు సరఫరా చేయగా, 2024 ఫిబ్రవరిలో 272.85 మిలియన్ యూనిట్లు సరఫరా చేశామన్నారు. 2023 మార్చి నెలలో 289.78 మిలియన్ యూనిట్లు సరఫరా చేయగా, 2024 మార్చిలో 295.21 మిలియన్ యూనిట్ల విద్యుత్తును సరఫరా చేసినట్టు చెప్పారు. రానున్న ఏప్రిల్, మే నెలలో విద్యుత్తు డిమాండ్ మరింత పెరగనుందని, దీనికి అనుగుణంగా విద్యుత్తును సరఫరా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రానున్న వేసవిలో గరిష్ట వినియోగం 16,500 మెగావాట్ల విద్యుత్తుకు చేరినప్పటికి తట్టుకొని నిలబడి పీక్‌టైంలో సరఫరా చేయడానికి కూడా అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. ఒక నాయకుడు మాట్లాడే సమావేశంలో మైక్ కట్ అయితే కరెంటు పోయిందని ట్విట్ చేశాడని విమర్శించారు. విద్యుత్తు సరఫరా విషయంలో బిఆర్ఎస్ చేస్తున్న ఆసత్య ప్రచారంలో ఏలాంటి నిజం లేదని, ఈలాంటి అపోహలు నమ్మొద్దని, ప్రజలు నిశ్చింతగా ఉండాలని విజ&జప్తి చేశారు. నాణ్యమైన విద్యుత్తును అందించడానికి విద్యుత్తు లైన్ల వార్షిక నిర్వహణ, మరమత్తుల నిమిత్తం నిలిపివేసిన కరెంటును కోతలుగా చూడవద్దని, కేవలం తాత్కలిక అంతరాయంగా మాత్రమే చూడాలన్నారు.గ్రీన్ ఎనర్జీలో తెలంగాణను మోడల్ గా నిలుపుతాంగ్రీన్ విద్యుత్ ఉత్పత్తిలో తెలంగాణ ను దేశంలో మోడల్ గా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని తెలిపారు. ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి కావాల్సిన సహకారం కేంద్ర ప్రభుత్వాన్ని కోరగా సానుకూలంగా స్పందించినట్టు చెప్పారు. ప్రత్యామ్నయ విద్యుత్తు ఉత్పత్తిలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి సోలార్, విండ్, హైడల్, పంప్డ్ స్టోరేజీ, సింగరేణి కాలరీస్‌లో నిరుపయోగంగా ఉన్న బొగ్గు బ్లాక్‌లు, ఒ.బిలలో సోలార్ విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి ప్రణాళికలు చేస్తున్నట్టు వివరించారు. అలాగే భారీ, మధ్య తరహా సాగు నీటి రిజర్వాయర్ లో ఫ్లోటింగ్ సోలార్ ను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. దీని వల్ల మత్స్య సంపదకు ఏలాంటి నష్టం ఉండదని, మత్స్య కారులు ఏలాంటి ఆందోలన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇరిగేషన్ మెయిన్ కాలువలు, కాలువ పక్కన ఉన్న బండ్స్‌పై కూడా సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసిన విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి అధికారులను అధ్యయనం చేయాలని ఆదేశించామన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజల విద్యుత్తు అవసరాలకు అనుగుణంగా సమృద్ధిగా విద్యుత్తును ఉత్పత్తి చేస్తామని ప్రకటించారు. గృహజ్యోతి పై తప్పుడు ప్రచారం వద్దుకాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీల అమలు లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకంపై కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ తప్పుడు ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. 200 యూనిట్ల వరకు ఉచితంగా గృహజ్యోతి పథకం ద్వారా విద్యుత్తును అందిస్తామన్నారు. ప్రజాపాలన లో రేషన్ కార్డు నెంబర్, విద్యుత్తు సర్వీసు నెంబర్ ను సరిగ్గా పొందు పరిచి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈ నెల జిరో బిల్లు వచ్చిందన్నారు. దరఖాస్తులో పొరపాటున తప్పులు పడిన వారికి జిరో బిల్లు రాకపోయి ఉండవచ్చున్నారు. వీరు వెంటనే ఎంపిడివో కార్యాలయం వెళ్లి అక్కడ ఉన్న ప్రజపాలన అధికారికి తిరిగి దరఖాస్తు చేసుకుంటే ఆన్‌లైన్‌లో అప్‌డేట్ అయిన తరువాత జీరో బిల్లు వస్తుందని వివరించారు. 200 యూనిట్ల వరకు ఉచితంగా గృహజ్యోతి పథకం ద్వారా విద్యుత్తు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 40,33,702 మందికి గృహజ్యోతి పథకం ద్వారా ఉచితంగా విద్యుత్తును అందిస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏండ్లుగా రేషన్ కార్డు ఇవ్వని కారణంగానే కొత్తగా పెళ్లి అయిన వారికి గృహజ్యోతి రావడంలేదన్నారు. గృహజ్యోతి కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఏలాంటి అందోలన చెందాల్సిన అవసరం లేదన్నారు.

**12న వడ్డీలేని రుణాలు పంపిణీ**

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళలను మహలక్ష్మిలుగా గుర్తించి గౌరవిస్తున్నామని, ఈ ఐదు సంవత్సరాల్లో ఎస్‌హెచ్ జి మహిళలకు వడ్డి లేకుండ లక్ష కోట్ల రూపాయలను పంపిణీ చేస్తామని వెల్లడించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏండ్లుగా ఈ పథకాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు.ఈనెల 12 న హైదరాబాద్‌లో వడ్డీలేని రుణాల పథకాన్ని డ్వాక్రా మహిళ కొరకు తిరిగి ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. సమాజంలో సగ భాగం ఉన్న మహిళలను ఆర్థికంగా చేయుతను అందించి, ఆర్థిక స్వావలంభన కల్పించడానికి ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. మహిళలను వ్యాపార వేత్తలుగా కాదు, పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడానికి మైక్రో స్మాల్ ఇండస్ట్రీ పార్కులను సైతం త్వరలోనే తీసుకువస్తున్నామని వెల్లడించారు.

కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పటికీ వాటిని అధిగమించి కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఇచ్చిన హామీలను అమలు చేయని బిర్ఎస్‌కు కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత లేదన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీలకు బడ్జెట్ లో నిధులు సైతం కేటాయించినట్టు వివరించారు. ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగులకు 3 నెలల్లో 30వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. వసాయ బావుల మోటర్లకు ఎట్టి పరిస్థితిలో విద్యుత్తు మీటర్లు బిగించమని ముందే చెప్పామని. దానికి కట్టుబడి ఉన్నామని విలేకర్లు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. గత ప్రభుత్వం 7లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను చిన్నభిన్నం చేసినప్పటికి నిబద్ధత కలిగిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిలోకి తీసుకువచ్చి మార్చి 1 న ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షన్ దారులకు వేతనాలు అందించిందన్నారు. ఇది మా ఆర్థిక క్రమశిక్షణకు నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం ఆశ, అంగన్ వాడి, మధ్యాహ్న భోజనం అయాలకు నెలల తరబడి జీతాలు ఇవ్వలేదని, మేమే ప్రతినెల వారికి జీతాలు ఇవ్వాలని ప్రాధన్యతగా పెట్టుకొని చెల్లిస్తున్నట్టు వివరించారు. గత ప్రభుత్వం చేసిన పనులకు బిల్లులు చెల్లించుకుండ దాదాపు నలభై వేల కోట్ల రూపాయలు పెండింగ్ లో పెట్టిందన్నారు. మేము అధికారంలోకి రాగానే తొలుత రూ.10లక్షల రూపాయల లోపు ఉన్నబిల్లులు చెల్లిస్తున్నామని చెప్పారు. టిటిఎల్ ఒప్పందంతో 9వేల మంది విద్యార్థులకు లబ్ధినూతనంగా అందుబాటులోకి వచ్చిన సాంకేతికతతో కూడిన శిక్షణను ఐటిఐ విద్య సంస్థల్లో యువతకు ఇవ్వడానికి టిటిఎల్‌తో ఎంవోయూ కుదుర్చుకోవడం శుభవార్తగా ప్రకటించారు. పరిశ్రమలకు సంబంధించిన లేటేస్ట్ ఆడ్వాన్స్ టెక్నాలజీ కోర్సుల్లో నైపుణ్యం పొందడానికి ఐటిఐ సంస్థల్లో టిటిఎల్ ప్రాజెక్టు సహకరాంతో శిక్షణ ఇస్తామన్నారు. ప్రతి సంవత్సరం 9వేల మంది విద్యార్థులు లబ్ధిపొందుతారని చెప్పారు

# క్వింటా రూ.17 వేలకు పైనే..

# 13 ఏళ్ల తర్వాత రికార్డు ధర పలికిన పసుపు ధర

నిజామాబాద్,మార్చి9 (ప్రజా మంటలు): పసుపు రైతులకు మంచిరోజులొచ్చాయి. కొద్దిరోజులుగా పసుపు పంటకు గిట్టుబాటు ధర పెరుగుతుంది. నిజామాబాద్ మార్కెట్ యార్డులో గరిష్ఠంగా.. క్వింటా పసుపు ధర రూ.17,011 పలికింది. ఇప్పటి వరకూ ఉన్న ధరల్లో ఇదే ఆల్ టైమ్ రికార్డు అంటున్నారు. 2011లో క్వింటా పసుపు ధర రూ.16,166 పలుకగా.. ఇప్పటి వరకూ అదే రికార్డు ధరగా ఉంది. తాజాగా 17 వేలకు చేరడంతో ఆ రికార్డు బ్రేక్ అయింది. నిజామాబాద్ పసుపు మార్కెట్ యార్డుకు.. నిజామాబాద్, ఆర్మూర్, జగిత్యాల ప్రాంతాల నుంచి పసుపు రైతులు నిజామాబాద్ మార్కెట్ యార్డులోనే పసుపు అమ్మకాలు జరుపుతుంటారు. ఇప్పుడు రికార్డు స్థాయిలో ధర పలుకుతుండటంతో పసుపు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 13 ఏళ్ల తర్వాత పసుపుకు రికార్డు ధర వచ్చిందంటున్నారు. ఇన్నాళ్లు పసుపు పండించి నష్టపోయిన వారంతా ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నారు.పసుపుకు ఈ స్థాయిలో ధర రావడంపై ఎంపీ ధర్మపురి అర్వింద్ స్పందించారు. నిజామాబాద్ కు కేంద్రం పసుపుబోర్డు ఏర్పాటు చేయడంతోనే ఇది సాధ్యమైందన్నారు. పూర్తిస్థాయిలో బోర్డును ఏర్పాటు చేశాక.. మరింత రికార్డు ధర వస్తుందని, ఈ రికార్డును తామే తిరగరాస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. 2018-19లో పసుపు ఎగుమతులు లక్ష 33 వేల 600 టన్నులు ఉంటే.. ఇప్పుడు అది లక్ష 70 వేల 25 టన్నులకు పెరిగిందన్నారు. ఐదేళ్లలో పసుపు ఎగుమతులు 35 వేల టన్నుల మేర పెరిగిందని వివరించారు. పసుపు ఎగుమతి పెరిగి.. దిగుమతి తగ్గడం శుభపరిణామని తెలిపారు. ఆసియాలోనే నిజామాబాద్ పసుపుకు డిమాండ్ ఉందన్నారు.

# ఉమ్మడి పాలమూరులో హీటెక్కిస్తున్న రాజకీయాలు

### నాగర్ కర్నూల్ స్థానం బీఎస్పీకి కేటాయించే అవకాశం -ప్రవీణ్ కుమార్ పోటీచేసే అవకాశం


నాగర్ కర్నూల్,మార్చి9 (ప్రజా మంటలు): పార్లమెంట్ ఎన్నికల ముందు ఉమ్మడి పాలమూరు జిల్లాలో రాజకీయాలు హీటెక్కిస్తున్నాయి. తాజాగా పొడిచిన బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తులో భాగంగా నాగర్ కర్నూల్ స్థానం బీఎస్పీకి కేటాయించే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చలు నడుస్తున్నాయి. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. నాగర్ కర్నూల్ స్థానం నుంచి పోటీ చేస్తారని జోరుగా ప్రచారం సాగుతోంది. బీఆర్ఎస్‌తో పొత్తు ఉన్నా లేకున్నా నాగర్‌కర్నూల్ నుంచే పోటీ చేయాలని ప్రవీణ్ కుమార్ ముందుగానే నిర్ణయించుకున్నారట. ఇప్పటికే ఆయన క్షేత్ర స్థాయిలో పని కూడా మొదలు పెట్టినట్లు సమాచారం. ఇప్పుడు కారు పార్టీతో పొత్తు కలిసివస్తుందనే భావనలో ఉన్నారట ఆర్ఎస్ ప్రవీణ్.నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ రాములు బీజేపీ తీర్థం పుచ్చుకుని.. ఆయన తనయుడిని బరిలోకి దింపారు. దీంతో బీఆర్ఎస్ నుంచి ఈ సారి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేరును పార్టీ అధిష్ఠానం పరిశీలించింది. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో సైతం ఆయన పేరును సూచనప్రాయంగా ప్రకటించారట పార్టీ అధినేత కేసీఆర్. అయితే బహుజన సమాజ్ వాదీ పార్టీతో పొత్తు కుదరడంతో ఈ సీటుకు వదులుకునే ఆలోచనలో ఉంది కారు పార్టీ. చర్చలు సఫలం అయితే నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బరిలో ఉండబోతున్నారని జోరుగు ప్రచారం జరుగుతోంది. నాగర్ కర్నూల్ సిట్టింగ్ సీటు కావడంతో పార్టీ ఓట్లతో పాటు.. దళిత ఓట్లు కలిసి వస్తాయని.. పొత్తులో భాగంగా గెలుపు లాంఛనమే అని బీఆర్ఎస్, బీఎస్పీ భావిస్తున్నాయి.

# అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లుగా ప్రభుత్వ ఐటీఐలు

### ఐటీఐ కోర్సుల మార్పుపై ప్రభుత్వం దృష్టి - టాటా టెక్నాలజీస్? ప్రతినిధులతో సిఎం భేటీ

### స్కిల్లింగ్ సెంటర్లు ఏర్పాటుకు టాటా గ్రూప్‌తో ఒప్పందం

హైదరాబాద్,మార్చి9 (ప్రజా మంటలు): ఐటీఐ విద్యార్థులకు శుభవార్త. ఐటీఐ కోర్సుల రూపు రేఖలు మార్చే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో టాటా టెక్నాలజీస్? ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని 65 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల (స్కిల్లింగ్ సెంటర్లు) ఏర్పాటుకు టాటా గ్రూప్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. సంబంధిత ఎంవోయూ పత్రాలపై అధికారులు సంతకాలు చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేయనున్న టాటా టెక్నాలజీస్ లిమిటెడ్. ప్రభుత్వ భాగస్వామ్యంతో టాటా టెక్నాలజీస్ ఈ కొత్త ప్రాజెక్టును చేపడుతోంది. 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులతో పాటు నైపుణ్యాల మధ్య అంతరాన్ని తగ్గించే బ్రిడ్జి కోర్సులను నిర్వహించనున్నారు. ఐటీఐ కోర్సుల రూపురేఖలు మార్చే దిశగా ముందడుగు వేసిన ప్రభుత్వం.. 2024-25 విద్యాసంవత్సరం నుంచే ప్రాజెక్టు అమలుకు సన్నాహాలు చేస్తోంది. 2024-25 విద్య సంవత్సరం నుంచే ఇంజనీరింగ్ కోర్స్‌లకు ధీటుగా ఐటిఐ కోర్సులను మార్చనున్నారు. ఇదిలా ఉంటే ఐటీఐలలో సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి ఈ ఏడాది ప్రారంభంలో టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమైన విషయం తెలిసిందే. ఇక కోర్సుల నిర్వహణకు అవసరమైన యంత్రాలు, సాఫ్ట్‌వేర్‌ను అందించడంతో పాటు ప్రతీ ఐటీఐలో ఇద్దరు మాస్టర్ ట్రెయినర్లను టాటా సంస్థ అందించనుంది. ఈ ప్రాజెక్టును ఐదేళ్ల పాటు టాటా సంస్థ ఉచితంగా అందించనుంది. తొలుత 50 ప్రభుత్వ ఐటీఐల్లో కోర్సును అందించాలను కున్నారు కానీ, ప్రస్తుతం ఈ సంఖ్యను 65కి పెంచారు.



# బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్..

# బీజేపీలోకి ఇద్దరు బీఆర్ఎస్ మాజీ ఎంపీలు

# అమిత్‌షా టూర్‌లో కండువా కప్పుకోనున్న నేతలు!!

హైదరాబాద్,మార్చి9 (ప్రజా మంటలు):

తెలంగాణలో అత్యధిక స్థానాలు గెలుపు లక్ష్యంగా బీజేపీ పావులు కదుపుతోంది. ఇప్పటికే 9 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించిన అధిష్ఠానం మిగిలిన 8 స్థానాలపై కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ఉన్న ఆశావహుల గెలుపు లక్ష్యాలు పరిశీలిస్తూనే పక్క పార్టీ నేతలకు ఆహ్వానం పలుకుతోంది. బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్ లో భాగంగా.. బీఆర్ఎస్ మాజీ ఎంపీలు సీతారాం నాయక్, గెడం నగేష్‌లను పార్టీలోకి ఆహ్వానిస్తోంది కమలం పార్టీ.. సీతారాం నాయక్ ఇంటికి నేరుగా వెళ్లిన కిషన్ రెడ్డి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. మరోవైపు గెడం నగేష్‌ను పార్టీలో చేర్చే బాధ్యతను బీజేపీఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డికి అప్పగించారు. తెలంగాణలో గెలిచిన 8 అసెంబ్లీ స్థానాల్లో 4 ఆదిలాబాద్ జిల్లాలోనే ఉన్నాయి. అందుకే ఇక్కడ ఎంపీ సీటును గెలుచుకునేందుకు కమలం పార్టీ కసరత్తు చేస్తోంది. అమిత్‌షా టూర్‌లో సీతారాం నాయక్, నగేష్ బీజేపీ కండువా కప్పుకోనున్నారు. మరోవైపు జలగం వెంకట్రావును సైతం పార్టీలోకి ఆహ్వానిస్తోంది బీజేపీ. ఖమ్మం ఎంపీ సీటు ఆయనకు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. అయితే, 12వ తేదీన అమిత్ షా సమక్షంలో మాజీ ఎంపీలు, సీతారాంనాయక్, నగేష్ బీజేపీ లో చేరనున్నట్లు సమాచారం.. ఆదిలాబాద్ బీజేపీ సీటు కోసం తీవ్ర పోటీ నెలకొని ఉండటంతో ఆదివాసీ నేతకే టికెట్ కట్టబెట్టాలంటూ అదిష్టానం నిర్ణయించింది. ఇప్పటికే.. బీఆర్ఎస్ మాజీ ఎంపి నగేష్‌తో బీజేపీ చర్చలు జరపగా.. సుముఖత వ్యక్తంచేసినట్లు సమాచారం.. అటు సీతారాం నాయక్ కూడా బీజేపీలో చేరుతున్నట్లు కేడర్ కు సమాచారం ఇచ్చారు.. ఇదిలాఉంటే.. తెలంగాణపై ఫోకస్ పెట్టిన బీజేపీ అధిష్ఠానం.. రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఢిల్లీకి రావాలంటూ ఆహ్వానం పంపింది.. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం కిషన్ రెడ్డి ఢిల్లీ వెళ్లనున్నారు. పెద్దలతో భేటీతోపాటు.. రేపటి సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశానికి హాజరుకానున్నారు. ఎల్లుండి రెండో జాబితా విడుదలకు బీజేపీ ప్లాన్ చేస్తోంది. దీనిలో కీలక నేతల పేర్లు ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఎల్లుండి హైదరాబాద్‌కు అమిత్‌షా రానున్నారు. 12న ఎల్బీ స్టేడియంలో బూత్ కమిటీలతో సమావేశమై డబుల్ డిజిట్ స్థానాలు గెలుపు లక్ష్యంగా ప్లాన్ రచించనున్నారు.

# పాక్ అధ్యక్షుడిగా మరోసారి జర్దారీ ఎన్నిక


కరాచి,మార్చి9 (ప్రజా మంటలు):

పాక్ అధ్యక్షుడిగా మరోసారి అసీఫ్ అలీ జర్దారీ ఎన్నికయ్యారు. మొదటి నుంచి అధ్యక్ష పదవి రేసులో ఆయన పేరే ఎక్కువగా వినిపించింది. ఇప్పుడు అధికారికంగా ఆ పేరునే ప్రకటించారు. పాకిస్థాన్ 14వ అధ్యక్షుడిగా ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో జర్దారీకి 255 ఓట్లు రాగా.. అతని ప్రత్యర్థికి 119 ఓట్లే వచ్చాయి. దీంతో పాకిస్థాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఆసిఫ్ అలీ జర్దారీ ఎన్నికయ్యారు. 68 ఏళ్ల జర్దారీ పాకిస్థాన్ పీపుల్స్ పార్టీమరియు పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ ఉమ్మడి అభ్యర్థి కాగా, అతని ప్రత్యర్థి మహమూద్ ఖాన్ అచక్జాయ్ (75) సున్నీ ఇత్తెహాద్ కౌన్సిల్ అభ్యర్థిగా ఉన్నారు. రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం.. జాతీయ అసెంబ్లీ మరియు నాలుగు ప్రావిన్షియల్ అసెంబ్లీలకు కొత్తగా ఎన్నికైన సభ్యుల ఎలక్టోరల్ ద్వారా కొత్త అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. 2008 నుంచి 2013 వరకు అధ్యక్షుడిగా పనిచేసిన జర్దారీ రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి పౌరుడు కూడా ఆయనే. ఆదివారం ఆయన ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది.

# మరో వారంలో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్..?

# లోక్‌సభ ఎన్నికలకు అంతా సిద్ధమవుతోన్న ఈసి

న్యూఢిల్లీ,మార్చి9(ప్రజా మంటలు):




లోక్‌సభ ఎన్నికలకు అంతా సిద్ధమవుతోంది. మరో వారంలో ఎన్నికల తేదీలను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. సోమవారం నుంచి బుధవారం వరకు జమ్మూ కాశ్మీర్‌లో ఎన్నికల నిర్వహణ కార్యక్రమాలను పరిశీలించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అధికారలు ఆ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. దీని తర్వాత గురువారం లేదా శుక్రవారం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ నెలలోగా జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఈసీ అధికారులు పర్యటిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్ని కూడా ఒకేసారి నిర్వహించవచ్చా..? లేదా.. అనే విషయాన్ని అంచనా వేయాలని కేంద్రం ఈసీని కోరింది. బుధవారం పర్యటన ముగియగానే తర్వాతి రెండు రోజుల్లో ఎప్పుడైనా షెడ్యూల్ వెలువడొచ్చని తెలుస్తోంది. జమ్మూ కాశ్మీర్ ఎన్నికల విషయంలో భద్రతా యంత్రాంగం అన్ని వివరాలను ఈసీకి అందించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయెల్‌తో సహా మొత్తం ప్యానెల్ మొత్తం కేంద్రపాలిత ప్రాంతంలో పర్యటిస్తోంది. జమ్మూ కాశ్మీర్లో చివరిసారిగా 2014లో ఎన్నికలు జరిగాయి. 2019లో ఆర్టికల్ 370ని రద్దు చేసి, జమ్మూ కాశ్మీర్-లడఖ్‌లను కేంద్రపాలిత ప్రాంతాలుగా చేశారు. అయితే, ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు, జమ్మూకాశ్మీర్‌లో సెప్టెంబర్ నెలలోగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని కేంద్రాన్ని గతేడాది డిసెంబర్‌లో ఆదేశించింది. ఆర్టికల్ 370 రద్దుపై కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. మరోవైపు ఏప్రిల్ నెలలో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే అధికార బీజేపీ పార్టీ తన 195 మంది అభ్యర్థుల మొదటి జాబితాను విడుదల చేసింది. మరోవైపు కాంగ్రెస్ కూడా అభ్యర్థుల ఎంపికలో తలమునకలై ఉంది. ఇక ఇండియా కూటమిలో సీట్ల షేరింగ్‌పై మిత్ర పక్షాలతో చర్చిస్తోంది.

# కులగణన ద్వారా రిజర్వేషన్లపై

# పరిమితి ఎత్తేయొచ్చు- రాహుల్‌గాంధీ

దేశంలో వాస్తవ పరిస్థితులకు ఇది సంగ్రహావలోకనం మాత్రమేనన్నారు. "దేశంలో పేదవారు ఎవరు అని మనం ఎప్పుడైనా ఆలోచించామా? వారు ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నారు? ఇవన్నీ లెక్కించాల్సిన అవసరం లేదా?" అని ఎక్స్ వేదికగా రాహుల్ ప్రశ్నించారు. "అధికారంలోకి వచ్చాక కులగణన, ఆర్థిక స్థితిగతుల నమోదు అనే రెండు చరిత్రాత్మక చర్యలు తీసుకుంటాం. వీటి ఆధారంగా 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎత్తివేయొచ్చు. ప్రతీ ఒక్కరికీ సరైన పద్ధతిలో రిజర్వేషన్లు, హక్కులు, భాగస్వామ్యం దక్కుతుంది" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# అరుణాచల్‌ప్రదేశ్ పీసీసీ చీఫ్ రాజీనామా

అరుణాచల్‌ప్రదేశ్,మార్చి9 (ప్రజా మంటలు):

ఎన్నికల వేళ కాంగ్రెస్‌కు వరుస దెబ్బలు తగలుతున్నాయి. హస్తం పార్టీని ఒక్కొక్కరు విడిచిపెడుతున్నారు. ఇటీవలే మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ నేతలు పార్టీని వీడి బీజేపీలో చేరారు. తాజాగా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల వేళ అరుణాచల్‌ప్రదేశ్ పీసీసీ చీఫ్ రాజీనామా చేశారు. మాజీ ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు నబమ్ టుకీ తన పదవికి రాజీనామా చేసినట్లు ఆ పార్టీ నాయకుడు ఒకరు శనివారం తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు ఇటీవల బీజేపీలో చేరారు. ఈ నేపథ్యంలో నబమ్ టుకీ తన రాజీనామాను శుక్రవారం కాంగ్రెస్ అధ్యక్షుడికి పంపినట్లు తెలిసింది. తమ పార్టీ ఎమ్మెల్యేలు ఇతర పార్టీల్లోకి ఫిరాయించకుండా అడ్డుకోలేకపోయిందుకు నైతిక బాధ్యత వహిస్తూ ఆయన రాజీనామా చేసినట్లు పీసీసీ ప్రధాన కార్యదర్శి గ్యామర్ తానా చెప్పారు. నబమ్ టుకీ రాష్ట్రంలోని సగాలీ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సీఎల్‌పీ నాయకుడు కూడా. ఇక తూర్పు సియాంగ్ జిల్లాలోని మెబో నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన లాంబో తాయెంగ్ ఇటీవల బీజేపీలో చేరారు. అలాగే గత నెలలో మరో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నినాంగ్ ఎరింగ్, వాంగ్లిన్ లోవాంగ్‌డాంగ్ బీజేపీలో చేరారు. ఈ పరిణామాల నేపథ్యంలో పీసీసీ చీఫ్ తన పదవికి రాజీనామా చేశారు.

# పాలకుల తీరుపై చైతన్యం కావాలి !

ఒక్కసారి అధికారం చేపడితే మరోమారు దానిని కాపాడుకుని ఓట్లు పొందదమెలా అన్న సూత్రం.. అన్నీ రాజకీయ పార్టీలు అవలంబిస్తున్నాయి. ఇందుకు బిజెపి భిన్నంగా ఏమీ లేదు. ప్రాంతీయ పార్టీల తీరులోనే బిజెపి కూడా ఆలోచిస్తోంది. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి మరోమారు కేంద్రంలో పగ్గాలు దక్కించు కోవాలన్న లక్ష్యంతో అడుగులు వేస్తోంది. ఎన్‌డిఎలో కొత్త మిత్రులను చేర్చుకోవాలని ఉబలాట పడుతోంది. అలాగే పదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ ఇండియా కూటమితో గద్దెనెక్కాలని చూస్తోంది సిద్ధాంతపరమైన విభేదాలు ఉన్నా ..కలిసివచ్చే ప్రాంతీయ పార్టీలను కలుపు కుని ముందుకు సాగుతోంది. కూటమిలోని ప్రాంతీయ పార్టీల డిమాండ్లకు తలొగ్గి పనిచేస్తోంది. ఇకపోతే గత ఐదేళ్లుగా ఎపిలో చేతికి ఎముకే లేదన్న చందంగా ఖజానా ను ఊడ్చిపెట్టిన జగన్ ఇప్పుడు మరోమారు అధికారం కోసం ఎత్తులు పైఎత్తులు వేస్తున్నారు. నిజానికి రాష్ట్రం అభివృద్ధి జరిగివుంటే ప్రజలు అడక్కుండానే ఓట్లేస్తారు. కేవలం డబ్బులు పంచడమే పాలన అన్న చందంగా జగన్ పాలన సాగింది. దీంతో ఎపి కూడా అప్పులకుప్పగా మారిం ది. తెలంగాణలె నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ ఊదరగొట్టి ప్రజలను వంచించిన కెసిఆర్‌ను, ఆయన పార్టీని ప్రజలు మొన్నటి ఎన్నికల్లో దించేసారు. ఇప్పుడు ఎంపి ఎన్నికల్లో నాలుగైదు సీట్లు సంపాదిస్తే తప్ప ప్రజలు ఆదరించరు. నాయకులు కలసి ఉండరు. అందుకే కెసిఆర్ ఊతకర్ర పట్టుకుని అడుగులు వేస్తున్నారు. రాజకీయ నాయకుల సరికొత్త రాజకీయాల కారణంగా ప్రజల సమస్యలు పక్కకు పోతున్నాయి. రాజకీయనేతలు..వారి సమస్యలు ప్రధాన ఎజెండాగా మారుతున్నాయి. రాజకీయాల్లో కక్షసాధింపు వ్యవహారాలు మిన్నంటాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అయినా.. ప్రాంతీయ పార్టీల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో అయినా కక్షసాధింపు రాజకీయాలు సాగుతున్నాయి. తమ ఆలోచనలకు అనుగుణంగా సాగడం..ప్రజల గురించి పట్టించుకోక పోవడం.. ప్రశ్నించిన వారిని కేసులు పెట్టి వేధించడం పరిపాటిగా మారింది. ఎపిలో అయితే దాడులు, కేసులు, హత్యలు నిత్యకృత్యంగా మారాయి. తాజాగా వివేకానంద కేసులతో అప్రూవర్‌గా ఉన్న దస్తగిరి తండ్రిపై దాడి జరిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. నేతల్లో నిజాయితీ లోపించిందన్నది నూటికినూరుపాళ్లు నిజం. నిజానికి అవినీతి కావచ్చు, అక్రమాలు కావచ్చు... అందరినీ ఒకే గాటన కట్టే పాలన రావాలి. రాజకీయ లబ్ది కోసం చేసే ప్రయత్నాలను ప్రజలు ఎప్పుడూ హర్షించరని గుర్తించాలి. బెయిల్‌పై ఉన్న జగన్ సిఎం గద్దెనెక్కినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలి. ఇలా అనేకానేక కేసులను పక్కన పెట్టారు. బ్యాంకులను దోచుకున్న వారు ఎందరో దర్జాగా తిరుగుతున్నారు. అందుకే తమైదన రీతిలో పాలనలో రాటుదేలిన పాలకులు ప్రజా ఉద్యమాలకు పెద్దగా జంకడం లేదు. వాటిని కఠినంగా అణచివేసే విధానాలు బాగా వంటబట్టించు కున్నారు. తమ విధానాలతో కార్పోరేట్ సంస్థలకు లబ్ది చేకూర్చే లక్ష్యంతో పాలనా వ్యవహారాలను నడుపుతున్నారు. రాష్ట్రాల్లో కాంట్రాక్టర్లకు కొమ్ము కాస్తున్నారు. వారికి పనులు అప్పగిం చడం..అందులో లాభాలు పొందడం అలవాటు చేసుకున్నారు. కాళేశ్వరం అవినీతిలో ఇదే జరిగింది. కార్పోరేట్ సంస్థలు విదులుస్తున్న డబ్బులతో అధికారంలోకి రావడ.. వారి కోసం ప్రభుత్వ పరంగా చేయాల్సని పనులు చక్కబెట్టడం రివాజు గా మారింది. ప్రాంతీయ పార్టీలైనా, దేశభక్తిని నరనరాన జీర్ణించుకున్నానని బీరాలు పలికే బిజెపి అయినా.. కార్పోరేట్లకు దాసోహం అంటోంది. ఎన్నికలకు ముందు ప్రజలను మచ్చిక చేసుకోవడం.. డబ్బులు పంచడం...అధికారంలోకి వచ్చాక ప్రజలను నట్టేట ముంచే పనులు చేయడం దేశంలో అలవాటుగా మారింది. దీనికి ఘనమైన ప్రజాస్వామ్య ముసుగు వేస్తున్నారు. అమరావతి రాజధానిని కొనసాగించాలని రైతులు ఉద్యమిస్తున్నా సిఎం జగన్ పట్టించుకోవడం లేదు. ఉద్యోగాలు భర్తీ చేయండనో లేదా ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలని తెలంగాణలో చేస్తున్న ఆందోళనలను గులాబీ బాస్ కెసిఆర్ ఖాతరు చేయలేదు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో అయినా ఏ ప్రభుత్వం ఉన్నా.. ప్రజాందోళనలను పట్టించుకోక పోవడం అన్నది ఓ విధానంగా మారింది. తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్న చందంగా..తమకు అనుకూల మైన విధానాలను అవలంబిస్తూ ప్రజా సంక్షేమం అన్న ముసుగు కప్పి అధికారం చెలాయిస్తున్నారు. ప్రాంతీయ పార్టీలు అయినా,జాతీయ పార్టీలు అయినా, కమ్యూనిస్టులు అయినా భారతగడ్డపై ప్రజల కోసం పాటుపడే పార్టీలులేవని తేలిపోయింది. మనపాలకులు బ్రిటిషర్ల కన్నా దారుణమైన అణచివేత విధానాలను అలవర్చుకున్నారు. వారి కన్నా కొంచెం కనికరముండేదేమో.. అభివృద్ధి పట్ల వారికున్న చిత్తశుద్ధి నేటి పాలకులకు లేకపోవడం విచారకరం. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయాలన్న కేంద్రప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గట్టిగా పోరాడాలనే సంకల్పం వైసీపీ ప్రభుత్వానికి ఏ కోశాన కూడా లేదు. విశాఖ రైల్వేజోన్ గాలికి పోయింది. ప్రత్యేక హోదా ఊసే లేదు. అయినా ప్రజ లకు ఆ స్పృహ కూడా లేదు. ఉన్నా పోరాడే శక్తి లేదు. పోరాడినా పోయేవి ప్రాణాలే తప్ప మరోటి కాదని పాలకులు తేల్చేశారు. ఆందోళనలను పట్టించుకోవడం లేదు. అందుకు అమరావతి, రైతు ఉద్యమం నిదర్శనంగా చూడాలి. ప్రజాందోళనలను పట్టించుకోక పోవడం అన్నది తెలంగాణ లో కెసిఆర్ రాకతో మొదలయ్యిందనే చెప్పాలి. ప్రజాందోళనలు పట్టించుకోక పోవడం, ఖాతరు చేయకపోవడం అన్నది అలవాటుగా చేసుకున్నారు. ఎన్నికలప్పుడు ప్రజలు గొర్రెల్లాగా ఓట్లు వేస్తారని కూడా ప్రగాఢమైన నమ్మకం తో ఉన్నారు. ప్రజల ఆందోళనలతో ప్రభుత్వాలను నిలదీ యడం సాధ్యం కాదని కూడా ప్రజలు గుర్తించా లి. ఓటు వేసే సమయంలో పడ్ద కక్కుర్తి కారణంగా ప్రజలు మోస పోతు న్నామని గుర్తించినప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుంది. నిజాయితీ కలిగిన నేతలను గుర్తించాలి. అందుకు ఓటర్లు ముందుగా చైతన్యం కావాలి.



# మెజార్టీ సీట్లు లక్ష్యంగా బిజెపి అడుగులు

### సీతారాం నాయక్, జలగం ప్రసాద్‌లకు గాలం
### ఇద్దరూ చేరితే మహబూబాబాద్, ఖమ్మంలలో పోటీ

హైదరాబాద్,మార్చి9 (ప్రజామంటలు):ఓ వైపు తెలంగాణలో 17కు 17 సీట్లు గెలవాలన్న లక్ష్యంతో ఉన్న బిజెపి అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. బలమైన అభ్యర్థులను చేర్చుకోవడం ద్వారా రంగంలోకి దిగుతోంది. ఈ క్రమంలో తాజాగా మహబూబాబాద్ నుంచి ప్రొఫెసర్ సీతారాం నాయక్ పోటీ దాదాపుగా ఖాయం అయినట్లే. అలాగే ఖమ్మం నుంచి కూడా జలగం ప్రసాద్ పేరు దాదాపు ఖరారు అయినట్లేనని అంటున్నారు. ఢిల్లీలో అత్యవసరంగా సమావేశం అవుతున్న బిజెపి కేంద్రకమిటీ తెలంగాణ రెండోజాబితాను ఖరారు చేస్తుందని తెలుస్తోంది. ఇందుకోసం బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పిలుపు వచ్చింది. బహుశా ఆదివారం రెండో జాబితా ఖరారు కానుంది. పార్లమెంట్ ఎన్నికల తరుణంలో తెలంగాణ రాజకీయాల్లో వలసలు హాట్‌టాపిక్‌గా మారాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలకు బీజేపీ గాలం వేస్తోంది. ఇప్పటికే నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ రాములు, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్‌ను తమ పార్టీలో బీజేపీ చేర్చుకుంది. లోక్‌సభ ఎన్నికల్లో బలపడేందుకు బీఆర్ఎస్‌లోని మరికొంతమంది కీలక నేతలను పార్టీలోకి బీజేపీ ఆహ్వానిస్తోంది. బీఆర్ఎస్‌ను బలహీనం చేయడం ద్వారా ఆ పార్టీ ఓట్లు తమవైపు మళ్లుతాయని కమలదళం ఆశిస్తోంది. బీఆర్ఎస్ బలహీనపడేలా చేసేందుకు ఆ పార్టీని నేతలను చేర్చుకుంటోంది. అందులో భాగంగా తాజాగా బీఆర్ఎస్ మాజీ ఎంపీ సీతారాం నాయక్‌ను చేర్చుకునేందుకు చర్చలు జరుపుతోంది. మహబూబాబాద్ బీఆర్ఎస్ మాజీ ఎంపీ సీతారాం నాయక్‌తో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి భేటీ అయ్యారు. హనుమకొండలోని సీతారాం నివాసానికి వెళ్లిన కిషన్ రెడ్డి.. ఆయనతో చర్చలు జరిపారు. బీజేపీలో చేరితే తగిన ప్రాధాన్యం ఇస్తామంటూ ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. దీనికి అనుగుణంగా సానుకూలా నిర్ణయం తీసుకుంటానంటూ కిషన్ రెడ్డికి సీతారాం నాయక్ చెప్పినట్లు తెలుస్తోంది. సీతారమ్ నాయక్ కూడా బిఆర్ఎస్ నాయకత్వంతో విముఖంగా ఉన్నారు. ఆయనను పార్టీ ఇప్పటి వరు దూరం పెడుతూ వచ్చింది. రాజ్యసభ, ఎమ్మెల్సీ ఆశ చూపినా నెరవేర్చలేదు. దీంతో ఆయన బిజెపిలో చేరి అదృష్టాన్ని పరీక్షించుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ ఎంపీలు బీజేపీలో చేరిన క్రమంలో.. సీతారాం నాయక్‌ను స్వయంగా కిషన్ రెడ్డి కలిసి పార్టీలోకి ఆహ్వానించడం చర్చనీయాంశంగా మారింది. సీతారాం నాయక్ పార్టీ మారే అవకాశముందనే ప్రచారం జరుగుతోంది.





ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పెద్దల సభకు వెళ్లాలని సీతారాం నాయక్ భావించారు. కానీ మళ్లీ వద్దిరాజు రవిచంద్రకే కేసీఆర్ అవకాశం కల్పించారు. దీంతో గత కొంతకాలంగా బీఆర్ఎస్‌లో అసంతృప్తితో ఉన్న సీతారాం నాయక్.. ఆ పార్టీ కార్యక్రమాల్లో కూడా ఎక్కడా పాల్గొనడం లేదు. దీంతో వేరే పార్టీలోకి జంప్ అవుతారనే ప్రచారం జరుగుతున్న క్రమంలో కిషన్ రెడ్డితో భేటీ కావడం హాట్‌టాపిక్‌గా మారింది.సీతారాం నాయక్ 2014 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి మహబూబాబాద్ ఎంపీగా గెలిచారు. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై 34, 992 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఆ ఎన్నికల్లో సీతారాం నాయక్‌కు 3.20,569 ఓట్లు రాగా.. కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన బలరాం నాయక్‌కు 2,85,577 ఓట్లు పోలయ్యారు. ఇక టీడీపీ నుంచి బరిలోకి దిగిన బానోతు మోహన్‌లాల్‌కు 2,15,904 ఓట్లు వచ్చాయి. అయితే 2019 లోక్‌సభ ఎన్నికల్లో మహబూబాబాద్ నుంచి మాలోత్ కవితకు బీఆర్ఎస్ సీటు కేటాయించగా.. ఆమె గెలుపొందింది. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై 25,487 ఓట్ల మెజార్టీతో ఆమె విజయం సాధించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఏదైనా నామినేటెడ్ పదవి కూడా సీతారాం నాయక్‌కు ఇవ్వలేదు. రాజ్యసభ సీటు కూటా కేటాయించకపోవడంతో అసంతృప్తితో ఉన్నారు. తాజాగా మరోమారు మాలోత్ కవితకు సీటు ఇచ్చారు. మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి కోసం బీజేపీ కసరత్తు చేస్తోంది. సీతయ్య, హుస్సేన్ నాయక్ పేర్లను పరిశీలిస్తోంది. అయినా మరింత బలమైన నేత కోసం బీజేపీ వెతుకులాట మొదలుపెడుతుంది. అందులో భాగంగా సీతారాం నాయక్‌ను కిషన్ రెడ్డి సంప్రదించినట్లు తెలుస్తోంది. ఆయన పార్టీలో చేరితే టికెట్ కేటాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఖమ్మం నుంచి మాజీ సిఎం జలగం వెంగళరావు తనయుడు, మాజీ ఎమ్మెల్యే జలగం ప్రసాదరావు కూడా బిజెపికి టచ్‌లో ఉన్నారు. మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డి ద్వారా ఆయన మంతనాలు జరిపినట్లు సమాచారం. ఆమన కూడా ఖమ్మంలో బలమైన అభ్యర్థి కాగలడని బిజెపి యోచిస్తోంది.

## తాబేలు లాంటి నిగ్రహం ఉండాలి!



తిరుమల,మార్చి9 (ప్రజామంటలు): తాబేలు పరిస్థితులకు అనుగుణంగా, బాహ్య అవయవాలను లోలోపలికి దాచుకుంటూ అవసరమైనప్పుడు వెలికి తెచ్చుకుంటుంది. మనిషి కూడా స్థిరచిత్తంతో, లౌకిక అనుభూతులు కలిగించే ఉద్రేకాలపై, అదే విధంగా నియంత్రణ సాధించు కోవచ్చంటారు మహాత్ములు. జ్ఞానేంద్రి యాలన్నింట ిపై పట్టు సాధించుకొమ్మంటారు. స్థిరబుద్ధి లేని మనిషి తన మూలాలు ఎక్కడున్నాయో తెలుసు కోలేడు. అహంభావనలు అదుపు తప్పుతుంటాయి. ప్రతికూల అనుభవాలను జీర్ణించుకోలేడు. తనను విమర్శించే వారంతా శత్రువులనుకుంటాడు. జన్మ నిచ్చిన తల్లిదండ్రులైనా, జ్ఞానప్రదాతలు గురువులైనా తనతో ఆనందాన్ని పంచుకుంటూ తన హితాన్ని కోరుకునేదెవరైనా, వారు చెబుతున్నదంతా అతడికి లోప భూయిష్ఠంగానే అనిపిస్తుంది. తప్పులు చేస్తూ అవి చిన్నవేనని సరిపెట్టుకుంటాడు. సరిదిద్దుకోలేని పెద్ద తప్పులూ చేస్తుంటాడు. ప్రలోభాలకు లొంగి పోతాడు. స్థిరబుద్ధితో వచ్చే విశిష్టమైన లక్షణాలు మనుషులకు ప్రత్యేకమైన గుర్తింపు తెస్తాయి. స్వశక్తిపై నమ్మకం పెంచుతాయి. వానరుడైనా తన బుద్ధికి ఉన్న స్థిరత్వంతో హనుమంతుడు బుద్ధిమంతుల్లోనే వరిష్ఠుడు అనిపించుకుని కార్యసాధకుడిగా కీర్తిమంతుడయ్యాడు.

## ఇండియా కూటమిలో వయనాడ్ చిచ్చు
### సిపిఐకి ఎలా సర్ది చెబుతారన్నదే ప్రశ్న

న్యూఢిల్లీ,మార్చి9 (ప్రజామంటలు): లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష ఇండియా కూటమిలో కొత్త వివాదం మొదలైంది. కేరళ వాయనాడ్ నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎంపీ రాహుల్ గాంధీ మళ్లీ బరిలో ఉంటారని కాంగ్రెస్ తొలి జాబితా విడుదల చేసింది. దీంతో పొత్తు ధర్మాన్ని విస్మరించారన్న ప్రచారం మొదలయ్యింది. వాయనాడ్ నుంచి ఈసారి బరిలో ఉంటామని ఇప్పటికే సీపీఐ ప్రకటించడంతో మిత్రపక్షాల మధ్య పోరు తప్పేలా లేదు. సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా భార్య అనీ రాజా ఇక్కడ పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఆమెకు ఎలా సర్ది చెబుతారన్నది కూడా ఇప్పుడు ముఖ్యం. సిపిఐ ఈ విషయంలో ఎలాంటి ప్రకటన చేస్తుందన్నది కూడా ముఖ్యం కానుంది. అయితే కాంగ్రెస్ తొలిజాబితా కూడా విడుదల కావడంతో సీపీఐ పోటీ నుంచి విరమించుకుంటుందా లేక బరిలో కొనసాగుతామని ప్రకటిస్తుందా అనేది తేలాల్సి ఉంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో అమేథీ, వాయనాడ్ నియోజకవర్గాల నుంచి రాహుల్ పోటీ చేశారు. నాటి ఎన్నికల్లో అమేథీలో రాహుల్‌ను బీజేపీ అభ్యర్థి స్మృతీఇరానీ ఓడించారు. అదే సమయంలో వయనాడ్‌లో భారీ మెజార్టీతో గెలుపొందారు. నాటి నుంచి నియోజకవర్గంపై పూర్తిగా దృష్టి సారించి భారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. భావి ప్రధానిగా ఫోకస్ పెట్టిన కాంగ్రెస్ ఈ విషయంలో వెనక్కి తగ్గరాదని చూస్తోంది. కేరళలో కూడా ఇదే ప్రచారం అవుతోంది. రాహుల్ గెలిస్తే ఇక ప్రధాని అవుతారని మాట్లాడుతున్నారు. అయితే ప్రధాని మోదీపై వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో వాయనాడ్ ఎంపీగా అనర్హత వేటు పడటం ఆ వెంటనే పునరుద్ధరణ జరడగం చకచకాజరిగిపోయాయి. పరువు నష్టం కేసులో దోషిగా నిలబడి వాయనాడ్ కోల్పోయే పరిస్థితి ఏర్పడినా కోర్టు తీర్పుతో రాహుల్‌కు రిలీఫ్ దక్కింది. దీంతో మరోమారు వాయనాడ్‌లో ఆయనకు అనుకూల పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో వ్యూహంలా ఇండియా కూటమిలోని పక్షాలు పరస్పరం ఢీ కొంటున్నాయి. ఢిల్లీలో పొత్తు ఉన్నా ఆమ్ ఆద్మీ పార్టీ-కాంగ్రెస్ పంజాబ్‌లో పరస్పరం తలపడుతున్నాయి. ఇప్పుడు కేరళలో కూడా ఇండియా కూటమిలోని పక్షాలు అన్ని నియోజకవర్గాల్లో పరస్పరం తలపడతాయా లేక వయనాడ్ స్థానానికి మాత్రమే పరిమితమౌతాయా అనే విషయంలో ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశముంది.

# మెదక్ ఎంపిగా కెసిఆర్ పోటీ ఖాయమా ?

### ఆచితూచి అడుగులు వేస్తున్న బిఆర్ఎస్
### బిఆర్ఎస్ అభ్యర్థి ఎవరన్నది చూస్తున్న కాంగ్రెస్
### బిజెపి కూడా వేచిచూసే ధోరణి



మెదక్,మార్చి9 (ప్రజామంటలు): ఓ వైపు లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ మెదక్‌పై మరోమారు అందరి దృష్టి పడింది. ఇక్కడి నుంచి కెసిఆర్ పోటీ చేస్తారని ప్రచారం జరగడం, ఈ సీటును బిఆర్ఎస్ ఎవ్వరికీ కేటాయించకపోవడంతో... అనుమానాలు బలపడుతున్నాయి. ఒకవేళ కెసిఆర్ పోటీకి దిగితే తగిన అభ్యర్థిని రంగంలోకి దింపాలని కాంగ్రెస్, బిజెపలు ఆలోచిస్తున్నాయి. అందుకే ఈ పార్లమెంట్ పరిధిలో ఇరుపార్టీల నేతలు సైలెంట్ అయ్యారు. గతంలో కొంత హడవుడి చేసిన నాయకులు ఇప్పుడు ఉలుకు, పలుకు లేకుండా చాలా సైలెంట్‌గా ఉంటుడడంతో కెసిఆర్ పోటీ ఖాయమన్న సంకేతాలు వస్తున్నాయి. అదే జరిగితే..ఎవరు అభ్యర్థి అన్నది ఆలోచనలో ఉన్నారు. బిజెపిలో అయితే రఘునందన్ రావును రంగంలోకి దింపుతుందని ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో టెన్షన్ పెరిగిపోతుందని అంటున్నారు. అందుకే మెదక్ పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇక్కడ ముందే అభ్యర్థిని ప్రకటించకుండా గోప్యతను పాటిస్తోంది. రాష్ట్రం ఏర్పాటు అయ్యాక 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ అధికారం దక్కించుకుంది. ఎంపీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ మిగతా పార్టీల నేతలు మెదక్ పార్లమెంట్ పరిధిలో ఎదో ఒక కార్యక్రమం చేస్తూ, నిత్యం జనాల్లో ఉండే ప్రయత్నాలు చేస్తుంటే, ఇక్కడి కాంగ్రెస్ నేతలు మాత్రం ఎంపీ ఎన్నికలే కాదా చూద్దాంలే అని అంటున్నారు. కెసిఆర్ రంగంలో ఉంటే కాంగ్రెస్ అభ్యర్థి ఎవరన్నది ఇప్పుడు లోక్ సభ నియోజకవర్గం పరిధిలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. మెదక్ ఎంపీ టికెట్ కావాలని సీనియర్ నేతలు జగ్గారెడ్డి, మైనంపల్లి హన్మంతరావు లాంటి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారన్న ప్రచారం జరిగింది. ఈ నేతలు కూడా మొన్నటి వరకు ఎదో ఒక పేరుతో మెదక్ పార్లమెంట్ పరిధిలోకి వెళ్లడం, మీడియాలో ఉండడం లాంటివి చేశారు. కానీ సడన్‌గా ఏమైందో తెలియదు కానీ, అందరూ సైలెంట్ అయ్యారు. మైనంపల్లి హన్మంతరావు గతంలో కొంత హంగామా చేసినా, ఇప్పుడు అది కూడా లేదు. ఆయన మల్కాజిగిరి ఎంపి సీటు కోసం ప్రయత్నాల్లో ఉన్నాడని అంటున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మెరుగ్గానే ఉంది. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో కూడా మెదక్ పార్లమెంట్ పరిధిలో మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా, అందులో కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక్క సీట్ మాత్రమే గల్చుకుంది. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇక్కడ ఉన్న కార్యకర్తలు నూతనోత్సాహంతో పనిచేయాలని తహతహలాడుతున్నారు. ఇతర పార్టీల నేతలు జిల్లాలోనే ఉంటూ.. కార్యకర్తలకు పలు సూచనలు చేస్తూ, నిత్యం జనాల్లో ఉంటుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం వారి కార్యకర్తలకు కూడా సరిగ్గా అందుబాటులోకి రావడం లేదట. అయితే అభ్యర్థిని ప్రకటిస్తే జోరు పెరిగే అవకాశం ఉంది.కెసిఆర్ రంగంలో ఉంటే బలమైన అభ్యర్థి ఎవరు అవుతారన్న చర్చ ఇప్పుడు ప్రధానంగా మారింది.

## కాంగ్రెస్‌కు మరోసారి ఎదురుదెబ్బ

### సురేశ్ పచౌరీ, మాజీ ఎంపీ గజేంద్ర సింగ్‌ల టాటా
### పార్టీని వీడి బిజెపిలో చేరిన సీనియర్ నేతలు

భోపాల్,మార్చి9(ప్రజామంటలు): లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌కు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితులైన కేంద్ర మాజీ మంత్రి సురేశ్ పచౌరీ, మాజీ ఎంపీ గజేంద్ర సింగ్ కాంగ్రెస్‌ను వీడి భారతీయ జనతా పార్టీలో చేరారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు వీడీ శర్మ, మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ సమక్షంలో కాంగ్రెస్ నేతలు బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు. కాంగ్రెస్ నాయకుడు సురేష్ పచౌరీని ఆ పార్టీ మూడుసార్లు రాజ్యసభకు పంపింది.1990 96 మధ్య రాజ్యసభ సభ్యుడు, రెండోసారి 1996 2002 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. 2002 నుండి 2008 వరకు మూడోసారి పెద్దల సభకు పంపింది కాంగ్రెస్ పార్టీ. రెండు సార్లు కేంద్ర మంత్రిగా పనిచేశారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. కాంగ్రెస్‌కు చెందిన ప్రముఖ నాయకుడు సురేష్ పచౌరి గాంధీ కుటుంబానికి సన్నిహితుడిగా పేరుంది. పచౌరీ 1981 83లో మధ్యప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, 1984 85లో మధ్యప్రదేశ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, 1985 88లో ఇండియన్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, 1984 90లో రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. 1990లో హోం, రక్షణ మంత్రిత్వ శాఖ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడు, 1990 96లో రాజ్యసభ సభ్యుడు, 1995 96లో కేంద్ర రక్షణ ఉత్పత్తి శాఖ సహాయ మంత్రి, 1996 2002 సంవత్సరంలో రాజ్యసభ సభ్యుడు, 2000 సంవత్సరంలో రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ (ప్యానెల్), 2002 2008లో రాజ్యసభ సభ్యుడు, 2004లో చీఫ్ విప్ రాజ్యసభ సభ్యుడు, 2004 2008 మధ్య కాలంలో పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్లు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో సభ్యులుగా కొనసాగారు. 2008 2011లో మధ్యప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహించారు. కాంగ్రెస్‌లోని ముఖ్య నాయకులందరూ బీజేపీలో చేరుతున్నారని మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలిపారు. కాంగ్రెస్ నాయకత్వం దిక్కులేనిదిగా అభివర్ణించారు. స్వాతంత్య్రం తర్వాత మహాత్మా గాంధీ కాంగ్రెస్ స్వాతంత్య్ర ఉద్యమమని, కాంగ్రెస్‌ను వెంటనే రద్దు చేయాలని, కొత్త పార్టీ పెట్టుకోవాలని సూచించారన్నారు. కానీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అధికార స్వార్థంతో కాంగ్రెస్‌ను రద్దు చేయకుండా ఉద్యమాన్ని రాజకీయంగా ఉపయోగించుకున్నారని ధ్వజమెత్తారు శివరాజ్ సింగ్ చౌహాన్. 'జవహర్‌లాల్ నెహ్రూ మహాత్మా గాంధీ కోరికను నెరవేర్చలేదు, కానీ రాహుల్ గాంధీ ఈ కోరికను నెరవేర్చిన తర్వాత మాత్రమే నిట్టూర్పు విడిచిపెడతారు. కాంగ్రెస్ నాయకత్వంతో విసిగిపోయిన వారి ముఖ్య నాయకులు ఒక్కొక్కరుగా బీజేపీలో చేరుతున్నారు అని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

## రాహుల్‌ని ప్రధాని చేయడమే సోనియాగాంధీ లక్ష్యం

### కాంగ్రెస్ పేదలకు చేసిందేం లేదు- కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆరోపణ

పాట్నా,మార్చి9 (ప్రజామంటలు): కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు తమ కుటుంబాల ప్రయోజనాల కోసమే పనిచేశారని, పేదల కోసం ఏం చేసింది లేదని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా శనివారం ఆరోపించారు. పాట్నాలోని పాలిగంజ్ ప్రాంతంలో జరిగిన ఓబీసీ మోర్చా ర్యాలీలో ఆయన ప్రసంగించారు. పేదలకు మేలు చేసింద కేవలం ప్రధాని నరేంద్రమోడీ, బీజేపీ మాత్రమే అని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎల్లప్పుడూ వారి కుటుంబాలను జాగ్రత్తగా చూసుకున్నారని, వెనకబడిన ప్రజల పేరుతో లాలూ ప్రసాద్ యాదవ్ కూడా తన కుటుంబం కోసమే జీవితమంతా జీవించారని ఆరోపించారు. సోనియా గాంధీ ఏకైక లక్ష్యం తన కుమారుడు రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే అని అన్నారు.పేదల నుంచి భూములు లాక్కున్న వారిపై ప్రభుత్వం త్వరలో కమిటీ వేసి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వెనకబడిన వర్గాల, పేదల భూములను లాలూ ప్రసాద్ లాక్కున్నాడని, బీహార్‌లో మళ్లీ డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడిందని ల్యాండ్ మాఫియాపై మా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. కాంగ్రెస్, ఆర్జేడీ ఎక్కువ కాలం అధికారంలో ఉన్నప్పటికీ సీనియర్ నేత కర్పూరీ ఠాకూర్‌కి తగిన గౌరవం ఇవ్వలేదని షా విమర్శించారు. ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించింది ప్రధాని మోడీ అని చెప్పారు.

# నకిలీ సర్టిఫికేట్ల ముఠా గుట్టు రట్టు చేసిన జగిత్యాల జిల్లా పోలీసులు..

## - నలుగురు నిందితుల అరెస్ట్, పరారీలో మరో ఇద్దరు నిందితులు

## - జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

జగిత్యాల మార్చి 09 (ప్రజా మంటలు) :
జైన గ్రామానికి చెందిన కొడిదల మహేష్ అనే వ్యక్తి గల్ఫ్ దేశం వెళ్ళుటకు, తొమ్మిదవ తరగతి వరకే చదివిన మహేష్, తనకు పాస్ పోర్ట్ కొరకు పదవ తరగతి సర్టిఫికెట్ అవసరం ఉందని జైన గ్రామానికి చెందిన కొక్కరకని చంద్రయ్య సహాయంతో, బత్తినోజు రజిత అను ఆమె నకిలీ సర్టిఫికెట్ లను ఇపిస్తుందని అని తెలుసుకొని, ఆమెతో రూ. 28 వేలకు ఒప్పందం కుదుర్చుకొని, ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్ తీసుకొన్నట్లు, ఇది నకిలిది అని ఈఎస్పి సంప్రీత్ సింగ్ తెలిపారు. రజిత నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్, రూల్ నెంబర్ 160097125873 గల నకిలీ ఓపెన్ ఎస్ ఎస్ సి సర్టిఫికేట్ ఇప్పించినదని, మహేష్ ఈసీఎన్ఆర్ పాస్పోర్ట్ కొరకు అప్లై చేయాగా, ఎస్ బి హెడ్ కానిస్టేబుల్ ఆర్ .నర్సింగ రావు పాస్ పోర్ట్ఎంక్వయిరీ కి వెళ్ళగా ఎంక్వయిరీలో అట్టి సర్టిఫికేట్ నకిలీ అని తేలడంతో, దర్మపురి పోలీస్ వారు కేసు నమోదు చేసి, విచారణ జరపగ పలు అంశాలు వెల్లాడయ్యాయని ఎస్పి తెలిపారు. ఎస్పి ఇంకా ఇలా తెలిపారు. కామెర(బత్తినోజు) రజిత మరియు బత్తినోజు శ్రావణ్ కుమార్ లు బార్య భర్తలు. వీరిద్దరూ ప్రైవేట్ జాబ్ చేయడం వలన వచ్చే డబ్బులు వారికి సరిపోయేవి కావు. ఎలాగైనా తొందరగా సులభ%శీ%గా తక్కువ కాలం లో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే అనుకుంటున్న సమయం లో 2020 స%శీ%. లో జస్ట్ డయల్ లో రబీ రాయ్ అనునతను రజితకు పరిచయం అయినాడు. రబీ రాయ్ రజితకు ఫోన్ చేసి, మీరు డిగ్రీ చేయకున్న మీరు అనుకున్న డిగ్రీ సర్టిఫికేట్ మీరు అనుకున్న యూనివర్సిటీ నుండి నకిలీ సర్టిఫికేట్ తయారుచేసి ఇస్తాను. ఈ సర్టిఫికేట్ ఒరిజినల్ లాగానే ఉంటుంది. దీనిని ఎవ్వరూ గుర్తు పట్టలేరు. దీనికి 30,000/- రుపాయలు ఖర్చు అవుతాయని చెప్పగా వీరిద్దరూ సరేనని ఒప్పుకోని అప్పటి నుండి ఏవరైన వ్యక్తులు సర్టిఫికేట్ అవసరం ఉంటె వారి దగ్గర నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ సర్టిఫికేట్ కి 30,000/-, ఇంటర్మీడియట్ సర్టిఫికేట్ కి 30,000/-, డిగ్రీ సర్టిఫికేట్ కి 40,000/-, ఇంజనీరింగ్ సర్టిఫికేట్ కి 50 వేల నుండి 60 వేల రూపాయల డబ్బులు తీసుకొని వారియొక్క పేరు, వివరాలు, వారికి అవసరమైన డిగ్రీ సర్టిఫికేట్ వారు కోరుకున్నయూనివర్సిటీ నుండి కోరుకున్న సంవత్సరం మరియు ఆ వ్యక్తి ఫోటో వాట్సాప్ వాట్సాప్ ద్వారా తెప్పించుకొని అట్టి వివరాలను రబీ రాయ్ /ఆర్/వో బరహ%శీ%పూర్,పశ్చిమ బెంగాల్ రాష్ట%శీ% అనే వ్యక్తి యొక్క వాట్సాప్ నెంబర్ కు రజితయొక్క వాట్సాప్ నెంబర్ నుండి పంపగా లక్ష్మీ రాయ్ డిటిడిసి కొరియర్ ద్వారా వీరు చెప్పిన అడ్రస్ కి నకిలీ సర్టిఫికేట్ తయారు చేసి కొరియర్ ద్వారా పంపుతాడు. సర్టిఫికేట్ లు వచ్చిన వెంటనే వీరు తీసుకున్న డబ్బులలో వీరు సంగం ఉంచుకొని మిగతా సగం డబ్బులు రబీ రాయ్ తల్లి లక్ష్మీ రాయ్ అకౌంటు కి పంపేవారు. అలా ఈ మూడు మూడు సంవత్సరాలలో సుమారు 100 మందికి పైగా నకిలీ సర్టిఫికేట్ లు ఇప్పించినరని తెలిపినారు. వీరు సందర్భాన్ని బట్టి ఒక్కో సర్టిఫికేట్ కి లక్షా ముప్పయి వేల రూపాయల వరకు తీసుకున్నారు. జైన గ్రామం, ధర్మపురి మండలం మరియు రాంనగర్, కరీంనగర్ లో వారి ఇంటి దగ్గర ఉండగా ధర్మపురి సిఐ రాం నరసింహా రెడ్డి, ధర్మపురి ఎస్సై పి. ఉదయ్ కుమార్, సిబ్బందినిందితులను పట్టుకొని నిందుతుల వద్ద నుండి 395నకిలీ సర్టిఫికేట్ లు,ఐదు సెల్ ఫోన్లు, 1- మోటార్ సైకిల్, 1- లాప్టాప్ 1- సిపియు 25 వేల రూపాయల నగదు స్వాదీనపర్చుకున్నారు.





# కన్హా శాంతివనంలో గ్లోబల్ స్పిరిచ్యువాలిటీ మహోత్సవ్

## 14 నుంచి 17 వరకు కార్యక్రమం - కేంద్ర పర్యటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్,మార్చి9 (ప్రజా మంటలు) :



భారతదేశం అంటే సంస్కృతి, ఆధ్యాత్మిక శక్తి అని కేంద్ర పర్యటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి కొనియాడారు. భారత్ స్ఫూర్తితో యావత్ ప్రపంచం ప్రభావితం అవుతోందని.. ఇది 140 కోట్ల మంది భారతీయులకు గర్వకారణమని సంతోషం వ్యక్తం చేశారు. మార్చి 14 నుంచి 17 వరకు రంగారెడ్డి జిల్లా కన్హా శాంతివనంలో కేంద్ర పర్యటకశాఖ, హార్ట్‌ఫుల్‌నెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరగనున్న 'గ్లోబల్ స్పిరిచ్యువాలిటీ మహోత్సవ్'ను పురస్కరించుకొని మీడియాతో ఆయన మాట్లాడారు. ఆధ్యాత్మిక మహోత్సవాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభిస్తారని, 16న జరిగే కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ హాజరవుతారని తెలిపారు. ముగింపు రోజు 17న ప్రపంచ ప్రఖ్యాత గురువులతో సమాలోచనలు జరుగుతాయని చెప్పారు. భారతదేశం హిందూ, బౌద్ధ, జైన, సిక్కు మతాలకు పుట్టినిల్లు.. ఇవి ప్రపంచమంతా విస్తరించడం ద్వారా శాంతిని బోధిస్తున్నాయన్నారు. హార్ట్‌ఫుల్‌నెస్ గ్లోబల్ గైడ్ కమలేష్ డి పటేల్ (దాజీ), త్రిదండి రామానుజ చినజీయర్‌స్వామి, రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద పాల్గొన్నారు.లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి చెప్పారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పార్టీలో చేరికలు నిరంతర పక్రియ అని అవి కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. చాలామంది ఇతర పార్టీల నేతలు బీజేపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 9 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించామని, పెండింగ్ లో ఉన్న 8 సీట్ల విషయంలో పార్టీ ఎన్నికల కమిటీతో చర్చించనున్నట్లు చెప్పారు. ఢిల్లీ వెళ్తున్న కిషన్‌రెడ్డి తాను పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో,ఇతర నేతలతో సమావేశమవుతానని చెప్పారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో ఓడితే అమెరికాకే

## బిఆర్ఎస్‌పై బండి సంజయ్ సెటైర్లు

కరీంనగర్,మార్చి9 (ప్రజా మంటలు) :



పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు కూడా గెలవకపోతే కేసీఆర్ కుటుంబం అమెరికాకు పారిపోతుందని కరీంనగర్ బీజేపీ ఎంపీ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ లో ప్రధాని అభ్యర్థి ఎవరో ప్రకటించే దమ్ము ఆ పార్టీకి ఉందా అని ప్రశ్నించారు. ప్రధాని అభ్యర్థి లేని ఆ పార్టీకి ఓటు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. గంగాధరలో జరుగతున్న ప్రజాహిత యాత్రలో బండి సంజయ్ మాట్లాడారు. జీతాలివ్వడానికే రాష్ట్ర ప్రభుత్వం వద్ద పైసల్లేవ్.. ఆలాంటిది 6 గ్యారంటీలను ఎట్లా అమలు చేస్తారని బండి సంజయ్ ప్రశ్నించారు. ఎన్నికల్లో అందరికీ పథకాలంటూ చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు కొందరికే పరిమితం చేస్తుందని మండిపడ్డారు. సాగునీటిని విడుదల చేయకపోవడంవల్ల రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయని.. తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మోదీకి ఓటేయకపోతే రైతులపై రూ.15 వేల భారం పడుతుందని చెప్పారు. కాంగ్రెస్ కి ఓటేస్తే గెలిచిన ఎంపీలు పాకిస్థాన్ ,బంగ్లాదేశ్ నుంచి నిధులు తీసుకొస్తారా అని సంజయ్ ప్రశ్నించారు.

# కరీంనగర్‌లో నీటి ఎద్దడి ఉందన్న అపోహలు

## కొందరు కావాలనే వార్తల ప్రచారం - ప్రజలకు ఎక్కడా తాగునీటి సమస్య రాదన్న పొన్నం

కరీంనగర్,మార్చి9 (ప్రజా మంటలు) :



కరీంనగర్ లో నీటి ఎద్దడి ఉందని ఒక అపోహ సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వర్షాభావం వల్ల నీటిని పొదుపుగా వాడుకోవాలని చెబితే దానిని రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. 3 నెలల్లోనే తామేదో నీటిని మొత్తం తోడేసినట్టు చెప్పే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి ఫైర్ అయ్యారు. కరీంనగర్ ప్రజలకు ఎక్కడ కూడా నీటి కొరత రాకుండా చూసే బాధ్యత తమదని చెప్పారు. నీటిని పొదుపుగా వాడుకోవడం పొరపాటు కాదని ఇప్పుడు నీటిని పొదుపుగా వాడుకుంటే వర్షాలు కురిసే వరకు కూడా తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని మంత్రి స్పష్టం చేశారు.వేసవి కాలం దృష్ట్యా తాగు, సాగు నీటికి నీటి ఎద్దడి రాకుండా ఉండడానికి రైతుల పంటలకు కూడా ఇబ్బందులు లేకుండా నీరు అధించాలని ఇప్పటికే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశామని తెలిపారు. మంత్రి ఉత్తమ్ సైతం సానుకూలంగా స్పందించారని తెలిపారు. తాగు నీటికి ఎక్కడ కూడా ఇబ్బందులు లేవని ఇప్పటికే శ్రీరాం సాగర్ నుండి 3 టీఎంసీల నీళ్ళు మిడ్ మానేరు కు చేరుకున్నాయని ప్రస్తుతం మిడ్ మనేరు లో 12 టీఎంసీల వాటర్ ఉన్నాయని పొన్నం తెలిపారు. లోవర్ మానేర్ లో ప్రస్తుతం 7.5 టీఎంసీల వాటర్ ఉన్నాయని చెప్పారు. మిడ్ మానెరు నుంచి ప్రస్తుతం సాగు నీరు కోసం నీటిని విడుదల చేస్తున్నామని ఏప్రిల్ 11 నుంచి మిడ్ మానరు నుండి లోవర్ మానేర్ కి తాగు నీటి కోసం 2 టీఎంసీల నీటి విడుదల ఉంటుందని తెలిపారు. ఇప్పుడున్న నీరు జూలై 30 వరకు తాగు నీటికి వినియోగంగా ఉంటాయని తెలిపారు. ఇప్పటికే ప్రాజెక్టులకు సంబంధించిన ఇరిగేషన్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని నీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు చేపట్టినట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# పసుపు బండారి కోసం భక్తుల రాక తోపులాటతో స్వల్ప ఉద్రిక్తత



సిద్దిపేట,మార్చి9(ప్రజా మంటలు) : :
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లికార్జున స్వామివారి క్షేత్రంలో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకున్నది. మహాశివరాత్రి సందర్భంగా మల్లన్న ఆలయంలో పెద్దపట్నం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. దీంతో ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. లింగోద్భవ కాలంలో ప్రారంభమైన పెద్దపట్నం.. శనివారం వేకువజాము వరకు కొనసాగించారు. ఆలయ అర్చకులు స్వామి వారి ఉత్సవ విగ్రహాలను తీసుకువచ్చి పట్నం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారు పట్నం దాటిన అనంతరం భక్తులు మల్లన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పసుపు బండారి కోసం భక్తులు ఎగబడ్డారు. పట్నం చుట్టూ ఏర్పాటు చేసిన ఇనుప కంచెల పైనుంచి దూకారు. దీంతో వారిని వారించడానికి పోలీసులు కష్టపడాల్సి వచ్చింది. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో తమ లాఠీలకు పనిచెప్పారు. మహిళా భక్తులపై లాఠీచార్జ్ చేశారు.

# కూతురు వరస బాలికపై అత్యాచారం

## పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు



మేడ్చల్,మార్చి9 (ప్రజా మంటలు) :
మేడ్చెల్ జిల్లా జీడిమెట్ల జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. మహిళతో సహజీవనం చేస్తోన్న ఓ వ్యక్తి ఆమె కూతురిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. గతంలో భర్త నుంచి విడిపోయిన బాధిత బాలిక తల్లి చంద్రశేఖర్ అలియాస్ సిద్ధుతో కలిసి సహజీవనం చేస్తోంది. ఆమెకు ముగ్గురు పిల్లలున్నారు. వీరు తండ్రి వద్ద ఉండగా.. దసరా పండుగకు బాలిక తల్లి ఇంటికి వచ్చింది. ఈ క్రమంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఎవరికైనా చెబితే చంపేస్తానంటూ పలుమార్లు అత్యాచారం చేశాడు. అప్పటి నుంచి వేధింపులు కొనసాగుతుండగా చివరకు తాళలేక బాలిక తల్లికి చెప్పింది. ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణలో పలు రూట్లలో పెరిగిన స్టాపులు



హైదరాబాద్,మార్చి9 (ప్రజా మంటలు) :
తెలంగాణలో ప్రయాణికులకు రైల్వే శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. పలు రైళ్లకు 14 స్టేషన్లలో అదనపు స్టాపులు కల్పించింది. తన విజ్ఞప్తి మేరకు ఈ స్టాపులు ఇచ్చిందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. సికింద్రాబాద్, హైదరాబాద్, గుంటూరు రైల్వే డివిజన్ల పరిధిలో నడిచే పలు రైళ్లకు తెలంగాణలోని 14 స్టేషన్లలో అదనపు స్టాపేజీలు వచ్చాయని.. అందులో సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోనే 9 స్టేషన్లు ఉన్నాయని తెలిపారు.

# హైదరాబాద్ ఐఐటికి 60కోట్లు మంజూరు

హైదరాబాద్,మార్చి9 (ప్రజా మంటలు) :
అత్యాధునిక మైక్రోస్కోపీ పద్ధతులను ఉపయోగించి, వినూత్న పరిశోధనలు చేయడానికి సంగారెడ్డి జిల్లా కంది పరిధిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్(ఐఐటీహెచ్)కు రూ.60 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అధునాతన అనలిటికల్ టెక్నికల్ హెల్ప్ ఇనిస్టిట్యూట్స్ (సాతి) పథకం ద్వారా కేంద్ర డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీఎస్టీ) ఈ నిధులను విడుదల చేసింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన సాతీ కార్యక్రమంలో ఐఐటీ-హెచ్ పరిశోధనలను అభినందిస్తూ డైరెక్టర్ బీఎస్ మూర్తికి కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ షీల్డ్‌ను బహూకరించారు. అనంతరం ఐఐటీ-హెచ్ పరిశోధనల కోసం నిధులను ప్రకటించారు.

# గజ్వేల్‌లో బిఆర్ఎస్‌కు షాక్

## బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరిన నేతలు

## కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొన్నం

సిద్దిపేట,మార్చి9 (ప్రజా మంటలు) :



ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. పలు జిల్లాల్లో బీఆర్ఎస్ నేతలు పార్టీని వీడుతున్నారు. తాజాగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలంలోని పలు గ్రామాల బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తుముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో కొండపాక మాజీ ఎంపీపీ అనంతుల పద్మ - నరేందర్ , వంద మందికి పైగా ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్‌లో చేశారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలన నియంతృత్వంతో అప్రజాస్వామ్యంగా కొనసాగిందన్నారు. డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ప్రగతి భవన్ కంచెలు బద్దలు కొట్టామని.... ప్రగతి భవన్‌ను జ్యోతి రావు పులే ప్రజా భవన్‌గా మార్చుకున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో రెండు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేశామని చెప్పుకొచ్చారు. పేదలకు ఎంతగానో ఉపయోగపడే 500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేశామన్నారు. 11 నుంచి ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని.. ఈ ప్రజా ప్రభుత్వం మరింత ముందుకు పోవాలంటే దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే మరింత ముందుకు పోదామని... కేంద్రం సహకారం ఇస్తే మంచిది.. లేకపోతే బరాబర్ కొట్లాడతామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇవ్వలేదని.. దళితులకు 3 ఎకరాల భూములు ఇవ్వలేదని.. నిరుద్యోగ భృతి ఇవ్వలేదని విమర్శించారు. పార్లమెంట్‌తో పాటు రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు.

# కులాంతర వివాహం చేసుకుందని సోదరి భర్త దారుణహత్య

సోదరి కులాంతర వివాహం చేసుకుందని పగ పెంచుకున్న వ్యక్తి, ఆమె భర్తను కాల్చి చంపాడు. ఈ ఘటన ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని బిజ్నోర్‌లో చోటు చేసుకుంది.ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు శనివారం తెలిపారు. బిజ్నోర్‌లోని చాంద్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మీరాపూర్ ఖాదర్ గ్రామంలో నిన్న రాత్రి హత్య జరిగింది. బాధితుడిని చాంద్‌పూర్‌లో నివాసం ఉంటున్న బ్రజేష్ సింగ్‌గా గుర్తించారు.బ్రజేష్ సింగ్ అదే గ్రామానికి చెందిన దివ్యని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరి వివాహాన్ని దివ్య కుటుంబం అంగీకరించలేదు. దీంతో ఇద్దరు పారిపోయారు. బ్రజేష్‌తో దివ్య సోదరుడు లవ్‌సిత్ స్నేహంగా ఉండేవాడు. అయితే, తన సోదరిని వివాహం చేసుకోవడంతో అతనిపై పగ పెంచుకున్నాడు. దివ్య కుటుంబం జనవరి 5, 2023న చాంద్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఈ విషయమై కేసు కూడా నమోదు చేసింది. పెళ్లి తర్వాత చాలా నెలలుగా గ్రామానికి దూరంగా ఉన్న ఈ జంట, ఇటీవల తిరిగి గ్రామానికి వచ్చింది. శుక్రవారం రాత్రి బ్రజేష్ ఒంటరిగా కనిపించడంతో లవ్‌సిత్, అతని సహచరులు అతడిని కాల్చి చంపారు. బ్రజేష్ షెడ్యూల్డ్ కులానికి చెందిన వాడు కాగా, దివ్య ఓ సైనీ అని, ఇరువురు ఏడాది క్రితం వివాహం చేసుకున్నారని, దీంతో ఇరు కుటుంబాల మధ్య ఉద్రిక్తత పెరిగిందని ఎస్పీ నీరజ్ కుమార్ జాదౌన్ తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు లవ్‌సిత్‌ని అరెస్ట్ చేయగా, అతని సహచరుల కోసం గాలిస్తున్నారు.

## వివక్షతలకు ఎదురొడ్డి మహిళలు

# ముందుకు వెళ్ళాలి..

## గాంధీ నగర్ ఇన్స్పెక్టర్ రాజు

## బన్సీలాల్ పేట లో విమెన్స్ డే సెలబ్రేషన్స్..



సికింద్రాబాద్, మార్చి 09 (ప్రజామంటలు) :
నేటి పోటీ కాలంలో మహిళలు సామాజిక వివక్షతలను ఎదిరించి, తమ సామార్థ్యాన్ని, నైపుణ్యాన్ని ప్రదర్శించి, అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్ళాలని గాంధీ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.వో డి.రాజు అన్నారు. బన్సీలాల్ పేట చాచా నెహ్రు నగర్ లోని రెయిన్ బో హోమ్స్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ కేర్ లర్నింగ్ సెంటర్ లో శనివారం ఇంటర్నేషనల్ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ..ఇంటి వ్యవహారాలను ఎంతో సమర్దవంతంగా నిర్వహించే మహిళలు నేడు దేశానికి సారద్యం వహించే స్థాయికి చేరుకున్నారని అన్నారు. కార్పొరేటర్ కే.హేమలత మాట్లాడుతూ..మహిళలు సామాజికంగా, ఆర్థికంగా డెవలప్ చెందడానికి ఈ రోజుల్లో అనేక అవకాశాలు ఉన్నాయని, వాటిని ప్రతి మహిళా అందిపుచ్చుకోవాలన్నారు. రెయిన్ బో హోమ్స్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనురాధ మాట్లాడుతూ..బస్తీలలో నివసించే బాలికలకు ఆశ్రయం కల్పించడం, ట్యూషన్లు చెప్పడం, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడానికి వివిద రంగాల్లో నైపుణ్యాలను పెంచడంపై శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఈసందర్భంగా మహిళా కో ఆర్డినేటర్లు, బస్తీ మహిళలు మొత్తం 40 మందిని సన్మానించారు. కార్యక్రమంలో పీసీపీసీ ప్రతినిధి అంబిక, రెయిన్ బో హోమ్స్ ప్రొగ్రామ్ మేనేజర్ శ్రీలత, సిటీ కోర్డినేటర్ వి.క్రాంతికిరణ్, కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు పర్వతాలు, రాజు, సుధాకర్, నాగభూషణం, కళావతి, సంధ్య, టీచర్లు వెంకటలక్ష్మీ, భారతి, ఫామిమిద, రహిసా, దేవస్వప్న, బి.శ్రీలక్ష్మీ, మాధవి, నాయకులు లక్ష్మీపతి, విజయ్ పాల్, రమేశ్ పాల్గొన్నారు.

# కేసీఆర్ ఉండగా రాష్ట్రంలో ఏరోజు కరెంట్ పోలేదు

## కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ కోతలు మొదలు అయ్యాయి

## పదేళ్లలో ఎలాంటి బాధ లేకుండా చూసుకున్నాం

## వంద రోజుల్లో 13 హామీలు అన్నారు

## 9 తారీఖు రుణమాఫీ అన్నారు..

## ఎన్ని 9 తేదీలు మారినా రుణమాఫీ కావడం లేదు

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు విమర్శలు



హైదరాబాద్,మార్చి9 (ప్రజా మంటలు) :
పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని కోరుతూ తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావును జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధి మున్నూరు కాపు సంఘం నేతలు కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. మీ వినతిని పార్టీ అధ్యక్షులు కేసీఆర్ గారి దృష్టికి తీసుకు వెళతాం. మీ ఆలోచనలను వివరిస్తామన్నారు. కేసీఆర్ గారు ఎక్కువ మందికి అవకాశం ఇచ్చే వ్యక్తి అని, మున్నూరు కాపు నేతలకు గతంలోనూ ఎంతో మందికి అవకాశం కల్పించారన్నారు. కేసీఆర్ ఉండగా రాష్ట్రంలో ఏ రోజు కూడా కరెంట్ పోలేదని, నిన్న ఒక ఊరుకు పోతే కరెంట్ కోతలు మొదలు అయ్యాయని రైతులు అవేదన చెందారన్నారు. పదేళ్లలో ఎలాంటి బాధ లేకుండా చూసుకున్నామని, వంద రోజుల్లో 13 హామీలు అన్నారు. 9 తారీఖు రుణమాఫీ అన్నారని, ఎన్ని 9 తేదీలు మారినా రుణమాఫీ కావడం లేదని హరీష్ రావు విమర్శించారు. అంతేకాకుండా..'బోనస్ విషయంలో దగా.. రుణమాఫీ విషయంలో దగా.. ఉచిత కరెంట్ విషయంలో దగా.. రైతు బంధు విషయంలో దగా.. కాంగ్రెస్ పాలన అంటేనే దగా అన్నట్లు ఉంది. చెప్పుకుంటూ పోతే మొత్తం 420 దగాలు ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయని ఈ మాత్రం కరెంట్ ఇస్తున్నాయి. ఎన్నికలు అయిపోతే కరెంట్ కోతలు పూర్తి స్థాయిలో ఉంటాయి. మోడీని బడే భాయ్ అని, ఎల్లప్పుడూ ఆయన ఆశీర్వాదం ఉండాలని రేవంత్ అన్నాడు. ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం రాదు అని రేవంత్ చెప్పకనే చెప్పారు. దేశవ్యాప్తంగా రైతులు ఆందోళనలో ఉన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ వచ్చేది లేదు, ఇక్కడ కాంగ్రెస్ ఓడిపోతే దిగేదేమి లేదు. కాబట్టి తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడే బి ఆర్ ఎస్ ను గెలిపించాలి. కాంగ్రెస్ హామీలు అమలు కావాలంటే బి ఆర్ ఎస్ పోరాటం తోనే సాధ్యం అవుతుంది. రుణమాఫీ, రైతు బంధు, కరెంట్, బోనస్ ఇవ్వనందుకు రైతులు ఏకమై వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సురుకు పెట్టాలి. వంద రోజుల్లో ఆరు గ్యారెంటేలు అన్నారు. అసెంబ్లీలో చట్టం చేస్తాం అన్నారు.చేయలేదు. మన వేలితో మన కన్ను పొడుచుకోవద్దు. తప్పిపోయి కాంగ్రెస్ కు ఓటు వేయొద్దు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించాలి. రెండు సార్లు గేలిపిస్తే పార్టీకి మోసం చేసింది బీబీ పాటిల్. వచ్చే ఎన్నికల్లో బుద్ది చెప్పాలి. దేశంలో కాంగ్రెస్ కు ప్రధాన ప్రతి పక్ష హోదా కూడా వచ్చే అవకాశం లేదు.' అని హరీష్ రావు అన్నారు.

# మధ్యప్రదేశ్ సెక్రటేరియట్‌లో భారీ అగ్నిప్రమాదం

భోపాల్,మార్చి 9 (ప్రజా మంటలు) :
మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ లోని రాష్ట్ర సచివాలయం, వల్లభ్ భవన్ లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. భోపాల్ లో ఉన్న సెక్రటేరియట్ లో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. మూడో అంతస్తులో మంటలు చెలరేగి పొగలు రావడం గుర్తించిన పారిశుద్ధ్య కార్మికులు వెంటనే అధికారులకు సమాచారమిచ్చారు.అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది.. హుటాహుటిన అక్కడికి చేరుకుని., 20 అగ్నిమాపక యంత్రాలతో సహాయక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదని తెలిపారు. కాగా.. మూడో అంతస్తులో ఉంచిన కీలకమైన డాక్యుమెంట్లు కాలిపోయినట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదానికి గల కారణాలపై పోలీసులు, అధికారులు ఆరా తీస్తున్నారు.

# అవార్డు గ్రహీత పేట భాస్కర్ ను సన్మానించిన జువ్వాడి కృష్ణ రావు



కోరుట్ల మార్చ్ 09 (ప్రజామంటలు): ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ అవార్డుకు ఎంపిక అయిన తెలంగాణ సామాజిక ఉద్యమనేత పేట భాస్కర్ ను అభినందిస్తు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు సన్మానించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ భీమునిదుబ్బ కార్యాలయంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో జువ్వాడి కృష్ణ రావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పేట భాస్కర్ బడుగు బలహీన నిరుపేదల పక్షాన ఉద్యమిస్తు అంచెలంచెలుగా ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎదిగారని తెలంగాణ ఉద్యమంలో, కోరుట్ల రెవెన్యూ డివిజన్ సాధనలో క్రియశీలకంగా వ్యవరించారని రాజ్యాంగ రక్షణే లక్ష్యం గా ముందుకు వెళ్లుతున్న క్రమంలో గౌరవ డాక్టరేట్ అవార్డు భాస్కర్ కు రావడం శుభపరిణామం అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ప్రధాన కార్యదర్శి మ్యాకల నర్సయ్య, మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, సిపిఐ నేత చెన్న విశ్వనాథం, వక్త మహ్మద్ షేక్ నాయకులు ఎంబేరి సత్యనారాయణ, శంభోజి మధు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

## ప్రమాద బీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల మార్చ్ 09 (ప్రజామంటలు): జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామానికి చెందిన అంతడుపుల నవీన్ రోడ్డు ప్రమాదం లో మరణించగా వారి కుటుంబ సభ్యులకు పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ద్వారా మంజూరు అయిన చెక్కు రూ. 2 లక్షలను వారి తండ్రి ప్రసాద్, కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ప్రతి కార్యకర్త ను కడుపులో పెట్టుకొని పార్టీ కాపాడుకుంటుంది అని,రాష్ట్రం లోనే 60 లక్షల కార్యకర్తల తో సభ్యత్వంలో అతిపెద్ద పార్టీ బి అర్ ఎస్ అన్నారు ఎమ్మెల్యే. జగిత్యాల నియోజకవర్గం లో 53 వేల మందికి ప్రమాద భీమా కల్పించిన ఘనత బి అర్ ఎస్ పార్టీది.మంచి యువ నాయకులు మరణం చాలా బాధాకరం అని, ప్రతి ఒక్క యువకులు బైక్ నడిపే సందర్భం లో హెల్మెట్ ధరించాలని కోరారు. కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు అండగా బి అర్ ఎస్ పార్టీ ఉంటుంది అని అన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకులు కెసిఆర్ కి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్ పిటిసి మహేష్, రూరల్ ఎంపీపీ మహేష్, మాజీ ఏఎమ్ సి చైర్మెన్ దామోదర్ రావు, సీనియర్ నాయకులు కాసిం, వెంకటి, కో ఆప్షన్ కుతుబోద్దిన్, మాజీ సర్పంచ్ మహేశ్వర రావు, నాయకులు, శ్రీనివాస్, రాజు, భూమన్న, నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా ఎడ్ల బండ్ల పోటీలు

## పాల్గొన్న 12 ఎడ్ల బండ్లు, హెూరా హెూరీగా సాగిన పోటీలు

## ప్రథమ విజేతగా నిలిచిన అచ్చులాపూర్ 'కొట్లపల్లి సాగర్'





గొల్లపల్లి మార్చ్ 09 (ప్రజామంటలు): గొల్లపెల్లి మండలం రాపల్లే శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి జాతర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్లబండ్ల పోటీలు హెూరాహెూరీగా సాగాయి. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన 12 ఎడ్ల బండ్లు పోటీల్లో పాల్గొనగా ఆధ్యంతం తీవ్ర ఉత్కంఠభరితంగా ఎడ్లబండ పోటీలను తిలకించేందుకు మండలం నలుమూలల నుంచే కాక చుట్టుపక్కల మండలాల నుంచి ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. ప్రథమ విజేతగా నిలిచేందుకు ఎడ్లబండ్లు నువ్వా- నేనా అన్న రీతిలో పోరాడాయి ఆద్యంతం తీవ్ర ఉత్కంఠ సాగిన ఎడ్లబండ్ల పోటీల్లో మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం అచ్చులాపూర్ గ్రామానికి చెందిన కొట్లపల్లి సాగర్ ప్రథమ విజేతగా నిలిచి దాత రాపల్లే గ్రామానికి చెందిన కొక్కుల పద్మ- జలెంధర్ దంపతులు అందించిన పావు తులం బంగారం కైవసం చేసుకున్నారు. మండలంలోని తిరుమలాపూర్ (పిడి) గ్రామానికి చెందిన షేక్ భాషామియా రెండో విజేతగా నిలిచి రాపెల్ల గ్రామానికి చెందిన దాత ఎక్కల్ దేవి పద్మ-మల్లయ్య యాదవ్ అందించిన పది తులాల వెండిని గెలుచుకోగా మూడో విజేతగా కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన జాడి కిట్టు నిలువగా దాత ఎడ్ల మల్లారెడ్డి అందించిన ఐదు తులాల వెండిని గెలుచుకున్నారు. అనంతరం విజేతలకు దాతల చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు నల్ల శ్యాం, మారంపల్లి బాబు, కొక్కుల భూమయ్య, గండ్రసత్యం రావు, ఆలయ కమిటీ చైర్మన్ గాండ్ర రామారావు, వైస్ చైర్మన్ సత్తయ్య, మల్లేశం, నాయకులు మారంపల్లి మల్లయ్య, కోల శ్రీనివాస్, కొక్కుల శ్రీనివాస్, గంగాధర్, శేఖర్, కోల రాము తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ, షాధి ముభారక్ చెక్కుల పంపిణీ




జగిత్యాల మార్చ్ 09 (ప్రజామంటలు): పట్టణ తహసిల్దార్ కార్యాలయంలో జగిత్యాల పట్టణానికి చెందిన 203 మంది ఆడబిడ్డ లకు మంజూరైన 2 కోట్ల రూపాయల కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కు లను,జగిత్యాల అర్బన్, రూరల్ మండలానికి చెందిన 100 మంది ఆడబిడ్డ లకు మంజూరైన 1 కోటి రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను అందజేసిన ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్, ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జ్యోతి, జెడ్ పిటిసి సంగేపు మహేష్, ఎంపీపీ మంగలారాపు మహేష్, పాక్స్ చైర్మన్ లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, బాల ముకుందం, మాజీ. ఏఎమ్ సి చైర్మెన్ దామోదర్ రావు, కౌన్సిలర్ లు, ఎంపీటీసీ లు, ఎమ్మార్వో లు, మాజీ సర్పంచ్ లు, నాయకులు, మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేలేర్ గ్రామానికి ఒక డైరెక్టర్ లేడు

## గ్రామంలో ఉన్న కాంగ్రెస్ నాయకుల నిర్లక్ష్యం?

## బంక శ్రీనివాస్



వేలేరు మార్చి 09 (ప్రజామంటలు): వేలేరు మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో యాదవ యువసేన యూత్ ఉపాధ్యక్షులు బంక శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.... శ్రీ గట్టు మల్లికార్జున స్వామి దేవస్థాన ఉత్సవ కమిటీలో వేలేరు గ్రామానికి ఒక్క డైరెక్టర్ పదవి ఇవ్వక పోవడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. యాదవుల ఆరాధ్య దైవం అయిన మల్లికార్జున స్వామి దేవస్థాన ఛైర్మన్ పదవి కూడా యాదవులకే కేటాయించాలి. కనీసం డైరెక్టర్ పదవి కూడా ఇవ్వకుండా, వేలేరు ప్రజలను అవమానించారు. ఈ కార్యక్రమంలో యాదవ కుల పెద్దలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ కు ముందే డి.ఏ. ప్రకటించాలి

## ఎస్ టియు జగిత్యాల జిల్లా శాఖ డిమాండ్



జగిత్యాల మార్చి 09 (ప్రజామంటలు): పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ రానున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ ప్రకటించక ముందే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన 4 డీఏ లను వెంటనే ప్రకటించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ ఎస్ టియు జగిత్యాల జిల్లా శాఖ డిమాండ్ చేసింది. శనివారం స్థానిక ఎస్టియు భవన్లో జగిత్యాల జిల్లా శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.

జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్, మాట్లాడుతూ.... గత రెండు సంవత్సరాలుగా కేంద్రం డిఏ లు ప్రకటించినప్పటికీ, తదనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం డీఏ లు ఇప్పటివరకు ప్రకటించకపోవడం అన్యాయం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన సరెండర్ లీవ్ బిల్ లు, మెడికల్ బిల్లులు, పిఆర్సి ఏరియర్స్ , జిపిఎఫ్ లోన్లు , పార్ట్ ఫైనల్ లు పెండింగ్లో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం వెంటనే మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. కోర్టు కేసుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి నిలిచిపోయిన ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియను ఈ వేసవిలోనే చేపట్టి పూర్తి చేయాలన్నారు.

# మంత్రి పొన్నం సన్మానసభకు అధిక సంఖ్యలో పాల్గొన్నాలి

## సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సుభాష్ గౌడ్



ఇబ్రహీంపట్నం మార్చ్ 09 (ప్రజామంటలు): ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో ఏర్పాటు చేసిన గౌడ సంఘం ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఘన సన్మాన కార్యక్రమానికి మండలంలో ఉన్న గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు నేరెళ్ల సుభాష్ గౌడ్ కోరారు. ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి. యమాపూర్ గ్రామాల్లో పాల్గొని సన్మాన కార్యక్రమం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుభాష్ గౌడ్ మాట్లాడుతూ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు కరీంనగర్ లోని వి కన్వెన్షన్ హాలు జరిగే ఆత్మీయ సమ్మేళనానికి కుల బంధువులు హాజరుకావాలని సూచించారు, యమాపూర్ కార్మికుల సంఘం అధ్యక్షుడు ఉపాధ్యక్షులు రమేష్, మోత్కూరి నారాయణ గౌడ్, బైరి శ్రీనివాస్ గౌడ్, సుంకం మురళి, బండి పుల్లా గౌడ్, చిన్న గంగారం, జిల్లా నారాయణ గౌడ్, జిల్లా గంగాధర్ గౌడ్, మోత్కూరి రాజేశం గౌడ్, సుంకే ఆనందం, వేముల కుర్తి గౌడ సంఘ అధ్యక్షులు కట్ట రాజా గౌడ్, గుడిసెల భూమన్న గౌడ్, సంఘ సభ్యులు కట్ట గంగారం గౌడ్, జిల్లా రమేష్ గౌడ్, గుడిసెల భూమేష్ గౌడ్, గుడిసెల రాజు గౌడ్, తోట రాజా గౌడ్, అల్లకొండ గంగాధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ కె డిగ్రీ , పిజి విద్యార్థులు,

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం




జగిత్యాల మార్చ్ 09 (ప్రజామంటలు): రామకృష్ణ డిగ్రీ మరియు పీజీ కళాశాల జగిత్యాల ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో మూడో రోజులో భాగంగా తెల్లవారుజామున వాలెంటర్లతో యోగా చేయించడం జరిగింది. అదేవిధంగా పోరు మల్ల ఓంకారేశ్వర మరియు నందీశ్వర ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సేవా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు అభినందించారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామకృష్ణ మరియు ఎన్ ఎస్ వి డిగ్రీ మరియు పీజీ కళాశాలల అధినేత యాద రామకృష్ణ పాల్గొని విద్యార్థుల యొక్క జీవితంలో సమయం అనేది చాలా ముఖ్యమైనదని విద్యార్థులు సమయాన్ని సక్రమమైన మార్గంలో వినియోగించుకోవాలని వాలంటీర్లకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజేందర్ ఎన్ఎస్ వి జూనియర్ కళాశాల ఇంగ్లీష్ అధ్యాపకుడు చైతన్య డిగ్రీ కళాశాల అధ్యాపకుడు ఎస్. రఘునాథ్ ఎన్ఎస్ఎస్ పిఓ లు ఎండి అప్సర్, జి. రాకేష్ వాలంటీర్లు పాల్గొన్నారు.



జగిత్యాల పట్టణంలోని మాజీ మున్సిపల్ చైర్మన్ నాగభూషణం నివాసంలో ఎన్నమనేని ప్రకాష్ రావు, మరియు యువత 50 మంది ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.

# జగిత్యాలలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో

## ప్రోటోకాల్ వివాదంపై రసాభాస



జగిత్యాల మార్చ్ 09 (ప్రజామంటలు): ప్రభుత్వ కార్యక్రమాల పై ఎమ్మెల్యే సంజయ్ మాట్లాతుండంగా అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు. దీంతో కాంగ్రెస్, భారాస కార్యకర్తల మధ్య వాగ్వాదం. ఇరు వర్గాల ఆందోళనతో కొద్ది సేపు నిలిచి పోయిన చెక్కుల పంపిణీ కార్యక్రమం. చివరికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఇరువురికి సర్ధి చెప్పడంతో సద్దుమనిగిన వివాదం.

# విజ్ఞాన్ లో ఘనంగా పాదపూజ, ఆశీర్వాద వేడుకలు




హుజూరాబాద్ 09 (ప్రజామంటలు): హుజూరాబాద్ పట్టణంలోనీ స్థానిక విజ్ఞాన్ నెక్ట్స్ జెన్ పాఠశాలలో శనివారం పదవ తరగతి పిల్లల యొక్క వీడుకోలు సమావేశం నిర్వహించామని పాఠశాల కరెస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 9వ తరగతి, 10 తరగతి పిల్లలు తల్లిదండ్రులకు, పిల్లలు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన తల్లిదండ్రులకు వారి పిల్లలు కాళ్లు కడిగి పాదాభివందనం చేసి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమానికి హాజరైన ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోరెం సంజీవరెడ్డి మాట్లాడుతూ పిల్లలు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలనీ, తల్లిదండ్రులు ఇన్ని రోజులు పడ్డ కష్టానికి ప్రతిఫలంగా మంచి మార్కులు సాధించాలని, వారినీ ఆనందింపచేయాలని తెలిపారు. అలాగే పాఠశాల వెల్ విషర్ జయవర్ధన్ మాట్లాడుతూ గతానికి ప్రస్తుతానికి చాలా తేడా ఉందని, మంచి మార్కులు సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పి, మంచి పౌరులుగా తయారు చేసేందుకు కృషిచేసిన పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమానంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులు ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, ట్రస్మా ప్రెసిడెంట్ కోరెం సంజీవరెడ్డి, వెల్ విషర్ జయవర్ధన్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



# లోత్తునూర్ లో ఘనంగా రథోత్సవా వేడుకలు



గొల్లపల్లి మార్చ్ 09 (ప్రజా మంటలు) : గొల్లపెల్లి మండలం రాపల్లి లోత్తునూర్ గ్రామంలో మహా శివరాత్రి ఉత్సవాలలో భాగాంగా శనివారం శ్రీరాజరాజేశ్వర స్వామి రథోత్సవా వేడుకలు ఘనంగా సాగాయి ఈ రథాన్ని గ్రామ యువకులు ,పెద్దలు దీక్ష స్వాములు గుడి చుట్టూ మేళతాళాలు,డప్పు చప్పుళ్ళు మధ్య లాగుతూ శివనామ స్మరణతో మారుమోగించారు భక్తులు కొబ్బరికాయలు కొట్టి ముడుపులు చెల్లించుకున్నారు అనంతరం అన్నదానం నిర్వహించారు లోత్తునూరు లో కళ్యాణ మంటపానికి గుడికందుల పుష్పాలత రాజేష్,ఒక లక్ష ముప్పై ఒక వెయ్యి ,అంకం లక్ష్మణ్ అరుణా అరవై ఐదు వేలు, పుట్టపాక పద్మ మల్లేశం ముప్పై ఐదు వేలు రూపాయలు విరళంగా అందజేశారు ఈ కార్యక్రమంలో రాపల్లి ఆలయ కమిటీ చైర్మన్ గండ్ర రామారావు, వైస్ చైర్మన్ మల్లేశం, కొక్కుల జలంధర్ , కొక్కల శ్రీనివాస్ , సత్యంరావు, కొక్కల శివరాజం, శేఖర్ ,బోనాల రత్నయ్య పుట్టపాక సత్యం,రేగొండ సత్యనారాయణ,గ్రామ ప్రజలు దీక్ష స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న కెసిఆర్ సభను

# విజయవంతం చేయండి

## -టిఆర్ఎస్ వై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజలింగారెడ్డి



హుజురాబాద్ మార్చ్ 09 (ప్రజా మంటలు) : ఈనెల 12న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కథన బేరి సభను నిర్వహించడం ఉండదని వీరిని పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ వై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజలింగారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం అయిన హుజురాబాద్లో విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల అనే పద్యంలో మొట్టమొదటి భారీ బహిరంగ సభను కరీంనగర్ సెంటిమెంట్ గా భావించి ఏర్పాటు చేయడం అయినదన్నారు. స్థానిక ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించే కథనభేరి సభకు హుజురాబాద్ నియోజకవర్గం నుండి జిల్లా నలుమూలల నుంచి లక్షలాదిగా కార్యకర్తలు నాయకులు అభిమానులు తరలిరావాలన్నారు. ఆరోగ్యారెంటీనా పథకం పేరుతో రాష్ట్ర ప్రజలను ప్రలోభాలకు గురిచేసి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడవ గ్యారంటీ అయిన కరువును కూడా వెంట తెచ్చిందని ఎద్దేవ చేశారు. రైతులు ప్రజలు తాగునీరు సాగునీరు లేక అల్లాడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. అంతేగాక అసలే ఎండాకాలం పైగా ఒక్క పూత దీనికి తోడు కరెంటు కోతలతో ప్రజలు సతమతమవుతున్నారన్నారు. 100 రోజుల లో ఆర్గెరెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నేతలు అధికారం చేపట్టి 95 రోజులు గడిచిన కనీసం మూడు పథకాలను కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేసి ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిఆర్ఎస్ ఎంపీలు ఉంటేనే తెలంగాణ వాణి, బాణీ వినిపించడం -జరుగుతుందని, రాష్ట్ర ప్రజల కష్టనష్టాలను దేశవ్యాప్తంగా తెలియజేయాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి 17 కి17 ఎంపీ సీట్లు గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజలింగారెడ్డి పేర్కొన్నారు. 12న కరీంనగర్ లో నిర్వహించే కెసిఆర్ కథన బేరి సభను పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# గాంధీ ఆవరణలో గుర్తు తెలియని యాచకుడి డెడ్ బాడీ



సికింద్రాబాద్, మార్చి 09 (ప్రజామంటలు) : గాంధీ ఆసుపత్రి ఆవరణలో మరో గుర్తు తెలియని యాచకుడి డెడ్ బాడీ వెలుగు చూసింది. చిలకలగూడ ఏఎస్ఐ కే. దివాకర్ రావు కథనం మేరకు.. గాంధీ ఆసుపత్రి ఎమర్జెన్సీ బ్లాక్ పక్కనున్న వెయిటింగ్ హాల్లో 60%--%65 ఏండ్ల వయస్సు కలిగిన వ్యక్తి డెడ్ బాడిని చూసిన సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు చేరుకొని, ఎంక్వైరీ చేయగా, ఎలాంటి వివరాలు లభించకపోవడంతో డెడ్ బాడిని మార్చురికి తరలించి, భద్రపరిచారు. డెడ్ బాడీని ఎవరైన గుర్తు పట్టినట్లయితే చిలకలగూడ పీఎస్ లో వివరాలు అందించాలని ఏఎస్ఐ కోరారు.




# హాస్యభరితంగా సాగిన ప్రేమలు

మలయాళంలో కేవలం మూడు కోట్ల బడ్జెట్ తో తీసిన 'ప్రేమలు' అనే సినిమా అక్కడ వంద కోట్లు కలెక్టు చేసి సంచలనం సృష్టించింది. ఈ సినిమాని ప్రముఖ దర్శకుడు రాజమౌళి కుమారుడు ఎస్ఎస్ కార్తికేయ తెలుగులో అదే పేరుతో విడుదల చేశారు. దీనికి దర్శకుడు గిరీష్ ఎడి. మలయాళం సినిమా నిర్మాతల్లో ప్రముఖ మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్ కూడా ఉండటం ఆసక్తికరం. యువతని బాగా ఆకర్షించే చిత్రంగా మలయాళంలో నిలిచింది. ఈ సినిమా షూటింగ్ చాలావరకు హైదరాబాదులో జరిగింది, అక్కడ సంచలనం సృష్టించిన సినిమా తెలుగులో విడుదలయి పాజిటివ్‌గా దూసుకెళ్తోంది. సచిన్ (నస్లీన్ కె గఫూర్) కేరళలో ఇంజనీరింగ్ పూర్తి చేస్తాడు, పై చదువులకోసం యూకే వెళ్లాలని అనుకుంటూ ఉంటాడు, అప్లై చేస్తాడు, కానీ వీసా రాదు. ఇంట్లో అమ్మ, నాన్నలు మాట్లాడుకోరు, పోట్లాడుకుంటూ వుంటారు, బేకరీ వ్యాపారం కూడా సచిన్ కి బోర్ కొడుతుంది. తన స్నేహితుడు అమూల్ (సంగీత్ ప్రతాప్) సలహాతో, అతనితో పాటు సచిన్ హైదరాబాదు వచ్చేస్తాడు. ఇక్కడ గేట్ పరీక్షలకి ప్రిపేర్ అవటానికి తర్ఫీదు తీసుకుంటూ ఉంటాడు. ఇక్క రీను (మమిత బైజు) అనే సాఫ్ట్ వేర్ లో పనిచేసే అమ్మాయితో పరిచయం అవుతుంది, ఆమెని ప్రేమిస్తూ ఉంటాడు, కానీ ఆమెతో మాత్రం చెప్పడు. రీను ఆఫీసులో సీనియర్ ఉద్యోగి అయిన ఆది (శ్యామ్ మోహన్) కి రీను అంటే ఇష్టం, ఆమెని ఎలా అయినా ఒప్పించి పెళ్లి చేసుకోవాలని అనుకుంటూ ఉంటాడు. డబ్బులు సరిపోక సచిన్ హైదరాబాదులో ఒక బేకరీలో వుద్యోగంలో చేరతాడు. ఇక ఇక్కడ నుండి సచిన్ తన ప్రేమ వ్యవహారం రీనుకు చెప్పాడా, ఆమె దానికి సమాధానం ఏమని చెప్పింది? రీను ఆఫీసులో తనకి చాలా దగ్గరగా ఉండటం చూసిన ఆది కూడా రీనుకి పెళ్లి గురించి ప్రస్తావిస్తే అతనికి ఏమి సమాధానం చెప్పింది? ఈ ప్రేమ వ్యవహారాల్లో అమూల్, కార్తీక పాత్రలు ఏంటి? ఇవన్నీ తెలుసుకోవాలంటే 'ప్రేమలు' సినిమా చూడాల్సిందే! యువత, వారిమధ్య నడిచే చిన్న చిన్న ప్రేమకథలు, చిలిపి తగాదాలు, వినోదాత్మక సన్నివేశాలు, సంభాషణలతో ఇప్పుడున్న పరిస్థితికి తగ్గట్టుగా రాస్తే అవి విజయవంతం అవుతాయి అనటంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలో వచ్చిన సినిమా 'ప్రేమలు'. ఇది మలయాళంలో సంచలనం సృష్టించింది. దర్శకుడు గిరీష్ ఎడి కేవలం ప్రేక్షకులను బాగా ఎంటర్ టైన్ చెయ్యడం కోసమే ఈ వినోదాత్మకమైన కథని రాసుకొని సినిమాగా చిత్రీకరించినట్టు అర్థం అవుతుంది. పాండెమిక్ వచ్చిన దగ్గరనుండీ మలయాళం సినిమాలను తెలుగు ప్రేక్షకులు విపరీతంగా చూడటం మొదలెట్టారు, అందుకని మలయాళం సినిమా వస్తోంది అంటే తెలుగు ప్రేక్షకులకి కూడా ఆసక్తి పెరిగింది. 'ప్రేమలు' ఒక గొప్ప కథతో తీసిన సినిమా అని చెప్పలేము, కానీ తెలిసిన, చూసిన కథనే ఇప్పుడున్న యువకులు ఎలా ప్రవర్తిస్తారు, మాట్లాడుకుంటారు, వారిమధ్య వచ్చే సంభాషణలు ఇవన్నీ దర్శకుడు చాలా తెలివిగా చూపించాడు. అయితే ప్రతి సన్నివేశం వినోదాత్మకంగా ఉండేట్టు రాసుకున్నాడు. సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగులు ఎలా వుంటారు, సీనియర్స్ ఎలా ప్రవర్తిస్తారు, అవన్నీ బాగా చూపించాడు, దానికితోడు ఇందులో నటీనటులు ఆ పాత్రకి సరిపోయేట్టుగా నటించడం ఈ సినిమా విజయానికి కారణం అని చెప్పొచ్చు. సినిమా చూస్తున్నంత సేపూ నవ్వుతూనే వుంటారు. సినిమా అంతా యువత నేపథ్యంలో తీసి, వాళ్లనే టార్గెట్ చేసినా, అందరూ ఈ సినిమా చూసి ఎంజాయ్ చేయొచ్చు. క్లైమాక్స్ ఏమీ గొప్పగా ఉండదు, అందరూ ఊహించినట్టుగానే ఉంటుంది. హైదరాబాదులో ప్రదేశాలను మలయాళం చిత్ర నిర్వాహకులు ఇంత చక్కగా చూపిస్తుంటే, మన తెలుగు వాళ్ళు మనదగ్గరే ఇంత మంచి ప్రదేశాలను పెట్టుకొని చిత్రీకరణ కోసం ఎక్కడెక్కడికో వెళ్లి చెయ్యడం విచారకరం.సంగీతం బాగుంది. చివరగా, 'ప్రేమలు' సినిమా యువత నేపథ్యంలో వచ్చిన కథే అయినా, కుటుంబంతో సహా అందరూ చూడగలిగిన సినిమా. మొదటి నుండి చివరి వరకూ వినోదాత్మకంగా ప్రతి సన్నివేశంలోనూ నవ్వులు పండించే సినిమా ఇది. హాయిగా నవ్వుకోవచ్చు. తెలుగులో మాటలు రాసిన ఆదిత్యకి తెలుగు విజయంలో చాలావరకు క్రెడిట్ వెళుతుంది.



# విడాకుల వార్తలకు నయన్ చెక్

విఘ్నేశ్ శివన్, నయనతార విడిపోతున్నట్లు కొంతకాలంగా కోలీవుడ్‌లో ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. తాజాగా నయనతార భర్తను ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేయడం.. మళ్లీ కొంతసేపటికి ఫాలో చేయడం. 'నేను సర్వం కోల్పోయాను' అని పోస్ట్ పెట్టడం. మళ్లీ దాన్ని డిలీట్ చేయడం.. ఇవన్నీ ఆ వార్తలకు మరింత బలాన్ని చేకూర్చాయి. అయితే వీరు ఆ రూమర్స్‌కు చెక్ పెట్టారు. కవల పిల్లలతో కలిసి వెకేషన్‌కు ఫారిన్ టూర్ వెళ్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాల్లో పోస్ట్ చేశారు. అలాగే, నయనతార ఫొటోలను షేర్ చేసిన విఘ్నేశ్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. దీనికి ఆమె రిప్లై ఇస్తూ.. 'నన్ను ఇంత గొప్ప మహిళగా మార్చినందుకు ధన్యవాదాలు' అంటూ హార్ట్ ఎమోజీలు పెట్టారు. ఫారిన్‌లో ఎంజాయ్ చేస్తోన్న వీడియోలను ఫ్యాన్స్‌తో పంచుకున్నారు. ప్రస్తుతం అవి ఎక్స్‌లో వైరల్ అవుతున్నాయి. దీంతో విడాకుల రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పడినట్లైంది. ఇప్పటి వరకు తెలుగు, తమిళ భాషల్లో సత్తా చాటిన నయనతార గతేడాది 'జవాన్'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. షారుక్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో అద్భుతంగా నటించారు. భారీ విజయాన్ని సాధించిన ఈ చిత్రం రూ.1000కోట్లకు పైగా వసూళ్లు చేసింది. ప్రస్తుతం 'టెస్ట్' సినిమాలో నటిస్తున్నారు. ఆర్.మాధవన్, సిద్దార్థ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్. శశికాంత్ తెరకెక్కిస్తున్నారు. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో రూపొందుతున్న చిత్రంలో కుముద అనే పాత్రలో కనిపించనున్నారు.





## విడుదలకు సిద్ధంగా సీతారాం సిత్రాలు

లక్ష్మణ్, భ్రమరాంబిక, కిశోరి దాత్రక్ లీడ్ రోల్స్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'సీతారాం సిత్రాలు'. డి.నాగ శశిధర్ రెడ్డి దర్శకుడు. రైజింగ్ హ్యాండ్స్ సంస్థ నిర్మిస్తోంది. తాజాగా ఈ మూవీ కాన్సెప్ట్ ట్రైలర్‌ను విడుదల చేశారు. పెళ్లి వీసీఆర్ క్యాసెట్స్ ఎడిటింగ్ నేపథ్యంలో సాగే సస్పెన్స్ థ్రిల్లర్ ఇదని ట్రైలర్‌ను బట్టి అర్థమవుతోంది. ట్రైలర్ రిలీజ్ చేసిన మారుతి మాట్లాడుతూ 'కొత్త తరహా కాన్సెప్ట్ ఉన్న సినిమాలు ఎప్పుడూ ప్రేక్షకాదరణను పొందుతాయి. ఇందులో ఆ కొత్తదనం కనిపిస్తోంది. టైటిల్, ట్రైలర్ బాగున్నాయి. సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నా' అన్నారు. ఇప్పటికే షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పూర్తయిన ఈ మూవీ త్వరలో విడుదల కానుంది.




# సాయిధరమ్ తేజ్ కొత్త అవతారం

మెగా మేనల్లుడు సాయిధరమ్ తేజ్ మరోసారి పేరు మార్చుకున్నాడు. తన తల్లి పేరును కలిపి సాయిదుర్గ తేజ్‌గా కొత్త పేరును ప్రకటించారు. అలాగే తన తల్లి విజయ దుర్గ పేరుతో నూతనంగా ప్రారంభించిన ప్రొడక్షన్ హౌస్‌కు లోగోను కూడా విడుదల చేశారు. ఈ మేరకు మేనమామలు చిరంజీవి, నాగబాబు, పవన్ కల్యాణ్ ఆశీస్సులు తీసుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు తేజ్.



'నా మాతృమూర్తి విజయదుర్గగారికి చిన్న బహుమతిగా ఆమె పేరుతో కొత్త ప్రొడక్షన్ హౌస్ ప్రారంభించాను. మా మావయ్యలు చిరంజీవిగారు, నాగబాబు, అలాగే నా గురువు పవన్ కళ్యాణ్ గారి ఆశీస్సులతో పాటు నా కెరీర్ బిగినింగ్‌లో ఎంతో సహకరించిన నా నిర్మాత దిల్‌రాజుగారి సపోర్ట్‌తో నా జీవితంలో ఇదో కొత్త ఇన్నింగ్స్ ప్రారంభం. నా మిత్రులు నవీన్ విజయ్‌కృష్ణ, హర్షిత్ శ్రీలతో కలిసి చేసిన 'సత్య' షార్ట్ ఫిల్మ్‌తో అసోసియేట్ కావడం ఆనందంగా ఉందని ఇన్స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఇక పేరు మార్పుపై మాట్లాడుతూ... తన తల్లి ఎప్పుడూ తనతో ఉన్నట్లుందనే ఉద్దేశంతో అలా చేసినట్లు పేర్కొన్నారు. నిర్మాణ సంస్థను నెలకొల్పాలనే కోరిక ఇన్నాళ్లకు నెరవేరిందని, దానికి విజయ దుర్గ ప్రొడక్షన్స్ పేరు పెట్టానన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన 'సత్య' ప్రెస్ మీట్ వేదికగా ఆ సంగతి చెప్పారు.తన కొత్త సినిమా 'గాంజా శంకర్' ఆగిపోయిందనే విషయంపై విలేకరి స్పందన కోరగా.. ఓ వెబ్‌సైట్‌లో ఆ సినిమా నిలిచిపోయిందనే ఆర్టికల్ చదివానని, ఆ తర్వాత అప్‌డేట్ గురించి తనకు తెలియదని సాయి తేజ్ వ్యంగ్యంగా సమాధానమిచ్చారు. ఆ సైట్ రాసిన వార్త వల్లే ఆ విషయం తనకు తెలిసిందన్నారు. రామ్ చరణ్‌తో కలిసి నటించే అవకాశం ఉందా? అనే ప్రశ్నకు ఇలా బదులిచ్చారు. 'నాగబాబు, పవన్ కల్యాణ్ మావయ్యలతో కలిసి నటించా. తర్వాత చిరంజీవి మామయ్యతో కలిసి తెరను పంచుకోవాలనేది లక్ష్యం. ఆ డ్రీమ్ పూర్తయ్యాక మా ఫ్యామిలీలోని ఇతర హీరోలతో కలిసి నటిస్తా' అని అన్నారు. సాయి ధరమ్, కలర్స్ స్వాతి ప్రధాన పాత్రల్లో నటించిన లఘు చిత్రమే 'సత్య'. నవీన్ విజయ్ కృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ మ్యూజికల్ షార్ట్ ఫిల్మ్ పలు అంతర్జాతీయ అవార్డులు అందుకుంది. ఇటీవల నిర్వహించిన టౌలౌజ్ షార్ట్స్ ఫెస్ట్ (ఫ్రాన్స్)లో ప్రదర్శితమై, ఎనిమిది అవార్డులు, ఒనిరోస్ ఫిల్మ్ అవార్డ్స్‌లో రెండు పురస్కారాలు కైవసం చేసుకుంది. ఇంతవరకు నటుడిగా తెరపై వైవిధ్యభరితమైన పాత్రలతో అలరించిన ఆయన.. ఇప్పుడు చిత్ర నిర్మాతగానూ మారుతున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా అభిమానుల తో పంచుకున్నారు. మామయ్యల ఆశీస్సులతో ఇది సాధ్యమైందంటూ పోస్ట్ పెట్టారు. కొత్త ప్రొడక్షన్ హౌస్‌కు 'విజయదుర్గ ప్రొడక్షన్స్' అనే పేరు పెట్టినట్లు తెలిపారు. 'నాకెంతో ఇష్టమైన మా అమ్మ పేరు మీద.. ఆవిడకు నేనిచ్చే బహుమతిగా నిర్మాణ సంస్థను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.


# పాజిటివ్ టాక్ సొంతం చేసుకున్న భీమా

## ప్రేక్షకుల ఆదరణ మరువలేనిదన్న గోపీచంద్


గోపీచంద్ కథానాయకుడిగా ఎ.హర్ష దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'భీమా'. తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. దీంతో చిత్రబృందం ప్రత్యేక మీడియా సమావేశాన్ని ఏర్పాటుచేసి ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పింది. 'మంచి సినిమాను ఆదరించినందుకు అందరికీ ధన్యవాదాలు. ఇలాంటి కథకు నన్ను ఎంచుకున్నందుకు దర్శకుడికి కృతజ్ఞతలు చెప్పాలి. ఈ సినిమాలో నరేశ్ పాత్రకు మంచి ఆదరణ వచ్చింది. ఆయన స్క్రీన్‌పై కనిపిస్తున్నంతసేపు చప్పట్లు వినిపిస్తూనే ఉన్నాయి. ఇందులోని డైలాగులు,, ÷ట్లు, మ్యూజిక్ ఇలా ప్రతిదాని వెనకాల ఎంతోమంది కష్టం ఉంది. తెరపై చూస్తే అది అర్థమైంది. నాకు వ్యక్తిగతంగా కామెడీ అంటే ఇష్టం. ఇందులో ఫస్ట్‌హాఫ్‌లో సన్నివేశాలు అందరికీ బాగా నచ్చాయి. నరేశ్, నాకు మధ్య సన్నివేశాలు చిత్రీకరించేటప్పుడే తెగ నవ్వొచ్చేది. కాసేపు పక్కకు వెళ్లి నవ్వుకొని వచ్చేవాడిని. నేను షూటింగ్ సమయంలో ఎంత ఎంజాయ్ చేశానో ఇప్పుడు ప్రేక్షకులు కూడా అలానే ఎంజాయ్ చేస్తున్నారు. అందరూ థియేటర్‌కు వెళ్లి సినిమా చూసి హాయిగా నవ్వుకోండి' అని గోపీచంద్ అన్నారు. 'నిన్న సినిమా విడుదలైన దగ్గర నుంచి ఫోన్లు వస్తూనే ఉన్నాయి. నా పాత్ర బాగుందని మొదట ఓవర్సీస్ నుంచి ఒకరు ఫోన్ చేశారు. ఆ తర్వాత ఇక్కడి ప్రేక్షకుల నుంచి మెసేజ్‌లు వస్తున్నాయి. సంక్రాంతి, దసరా సినిమాల లాగా 'భీమ్' శివరాత్రి సినిమా' అని నటుడు నరేశ్ అన్నారు.

# సస్పెన్స్ ,థ్రిల్లర్ మూవీలో ఎస్తర్

ఎస్తర్ 'మాయ' సినిమాలో కథానాయకురాలిగా నటించింది. ఈ సినిమా వచ్చే వారం మార్చి 15న విడుదలవుతోంది. రమేష్ నాని ఈ సినిమాకి దర్శకుడు, కాగా రాజేష్ నిర్మాత. ఒక సినిమా షూటింగ్ చేస్తున్నప్పుడు లంచ్ టైములో ఈ కథ వచ్చి దర్శకుడు రమేష్ నాని చెప్పారని, వెంటనే నచ్చి ఒకే చేసానని ఎస్తర్ చెప్పారు. ఇలాంటి సినిమాలు చాలా అరుదుగా వస్తూ వుంటాయని, అందరూ చూడాల్సిన సినిమా అని ఎస్తర్ చెప్పారు. ఇది ఒక సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ అని చెపుతోంది ఎస్తర్. అయితే ఆ రెండు ఎలెమెంట్స్ కాకుండా, ఈ సినిమాలో భావోద్వేగాలకు పెద్దపీట వేశారని చెపుతోంది. ఈ సినిమాకి పనిచేసిన దర్శకుడు, నిర్మాత, ఎడిటర్ దగ్గర నుండి చాలామంది కొత్తవారు పనిచేశారని చెప్పింది. ఇలా ఒక కొత్త



టీముతో పనిచెయ్యడం తనకి చాలా హ్యాపీగా వుంది అని చెపుతోంది. తాను ఇంతకు ముందు 'డెవిల్' అనే సినిమాలో ఒక చిన్న క్యారెక్టర్ పాత్ర వేశానని, అలాగే ఇంకా కొన్ని సినిమాల్లో కూడా చిన్న పాత్రలు చేశానని, కానీ ఈ సినిమాల్లో ప్రధాన పాత్రలో కనపడతాను అని చెపుతోంది. క్యారెక్టర్ పాత్రలో ఎస్తర్ చేసింది, అందుకని ఆమెకి ఇంకా కథానాయిక పాత్రలు రావు అని చాలామంది అనుకునేవాళ్లు. వాళ్ళ ఈ సినిమాలో హర్రర్, థ్రిల్లర్, భావోద్వేగాలుంటాయి. అలాగే ఈ సినిమా ఒక ఫిమేల్ సెంట్రిక్ మూవీ. ఈ సినిమా థీమ్ కొత్తది, ఇది నాకు మంచి పేరు తీసుకు వస్తుంది అని అనుకుంటున్నాను అని చెప్పింది ఎస్తర్. ఎందుకంటే నేను ఈ సినిమాలో చేసిన పాత్ర ఇంతవరకు చెయ్యలేదు, చాలా కొత్తగా కనపడతాను ఇందులో. ఒక పక్క 'మాయ' ప్రచారాలు చేస్తూనే, ఇంకో పక్క కొత్త సినిమాల షూటింగ్ డే అండ్ నైట్ షూట్ చేస్తున్నాను. రెండు మూడు సినిమాలు ఒకేసారి చేస్తున్నాను, షూటింగ్ కూడా ఒక సినిమా పగలు చేస్తే, ఇంకో సినిమా రాత్రి చేస్తున్నాను. మధ్యలో ఎప్పుడైనా టైము దొరికితే 'మాయ' సినిమాకి ప్రచారాలు చేస్తున్నాను అని చెప్పింది ఎస్తర్.






# ధర్మశాలలో ఘన విజయం..

రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్‌ల సెంచరీల తర్వాత, రవిచంద్రన్ అశ్విన్ అద్భుత బౌలింగ్‌తో భారత్ ఐదో టెస్టులో ఇంగ్లండ్‌ను ఓడించింది. ధర్మశాలలోని హెచ్‌పీసీఏ స్టేడియంలో జరిగిన ఐదో, చివరి టెస్టు మ్యాచ్‌లో మూడో రోజైన శనివారం ఇంగ్లండ్‌ను భారత్ ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో ఓడించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌ను భారత్ 195 పరుగులకు ఆలౌట్ చేసింది. దీంతో ఈ సిరీస్‌ను భారత్ 4–1తో కైవసం చేసుకుంది. మూడు రోజుల్లో ముగిసిన ఈ సిరీస్‌లో ధర్మశాల టెస్టు తొలి మ్యాచ్. అంతకుముందు నాలుగు మ్యాచ్‌లు నాలుగో రోజు వరకు సాగాయి. టీమ్ ఇండియా సాధించిన ఈ విజయం చాలా చారిత్రాత్మకమైనది. ఎందుకంటే టెస్ట్ క్రికెట్‌లో 112 సంవత్సరాల తర్వాత, ఒక జట్టు మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఓడి 4–1 స్కోరుతో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుంది. ఈ మ్యాచ్ అనంతరం డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత జట్టు అగ్రస్థానం దక్కించుకుంది. మొత్తం 74 పాయింట్లతో 68.52 పాయింట్ల శాతంతో తొలి స్థానంలో నిలిచింది. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మూడవ ఎడిషన్ (2023–25) డిఫెండింగ్ ఛాంపియన్స్ ఆస్ట్రేలియా వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య యాషెస్ 2023తో ప్రారంభమైంది. గత రెండు ఎడిషన్ల మాదిరిగానే, ఈసారి కూడా 9 జట్లు టోర్నమెంట్‌లో పాల్గొంటాయి. చివరికి టాప్ 2 జట్లు ఫైనల్‌కు చేరుకుంటాయి. %బెుజ% 2023–25లో మొత్తం 27 సిరీస్‌లు, 68 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ప్రతి జట్టు స్వదేశంలో, విదేశాల్లో 3–3 సిరీస్‌లు ఆడాలి. ఫైనల్ 2025లో లార్డ్స్‌లో జరుగుతుంది. అంతకుముందు 2021లో, ఫైనల్‌ను సౌతాంప్టన్‌లో, 2023లో ది ఓవల్‌లో నిర్వహించారు. మార్చి 9, 2024 నాటికి అప్‌డేట్ వివరాల మేరకు ఇక్కడ అందించాం. ఈ రెండేళ్లలో ఆస్ట్రేలియా భారత్, వెస్టిండీస్, పాకిస్థాన్, ఇంగ్లండ్, న్యూజిలాండ్, శ్రీలంకలతో 6 సిరీస్‌లు ఆడాల్సి ఉంది. ఇక ఇంగ్లండ్ జట్టు ఆస్ట్రేలియా, వెస్టిండీస్, శ్రీలంక, భారత్, న్యూజిలాండ్, పాకిస్థాన్ లతో ఆరు సిరీస్‌లు ఆడనుంది. ఇంగ్లండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, శ్రీలంకలతో పాకిస్థాన్ ఆరు సిరీస్‌లు ఆడాల్సి ఉంది. ఇంగ్లండ్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాతో భారత్ తన 6 సిరీస్‌లను ఆడాల్సి ఉంది. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, న్యూజిలాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్‌లతో దక్షిణాఫ్రికా 6 సిరీస్‌లు ఆడాల్సి ఉంది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, పాకిస్థాన్, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్‌లతో శ్రీలంక 6 సిరీస్‌లు ఆడాల్సి ఉంది. న్యూజిలాండ్ తన 6 సిరీస్ లను ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, ఇండియా, బంగ్లాదేశ్, శ్రీలంకతో ఆడాల్సి ఉంది. బంగ్లాదేశ్ న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, భారత్, వెస్టిండీస్, పాకిస్థాన్‌లతో ఆరు సిరీస్‌లు ఆడాల్సి ఉంది. భారత్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, పాకిస్థాన్‌లతో వెస్టిండీస్ 6 సిరీస్‌లు ఆడాల్సి ఉంది.

## చరిత్ర సృష్టించిన నువాన్ తుషార




నివారం బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ కొత్త ఆటగాడు నువాన్ తుషార చరిత్ర సృష్టించాడు. పురుషుల టీ20లో హ్యాట్రిక్ సాధించిన 5వ శ్రీలంక బౌలర్‌గా నువాన్ నిలిచాడు. సిల్హెట్‌లో జరిగిన 3 మ్యాచ్‌ల సిరీస్‌లో మూడో, చివరి టీ20లో తుషార తొలి ఓవర్‌లోనే 3 వికెట్లు తీసి బంగ్లాదేశ్ ఆటగాళ్లను ఆశ్చర్యపరిచాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక బంగ్లాదేశ్‌కు 175 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. కానీ, శ్రీలంక బౌలర్ నువాన్ తుషార తన అద్భుత బౌలింగ్ తో బంగ్లాదేశ్ ఆటగాళ్ల వెన్ను విరిచాడు. బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ నాలుగో ఓవర్ రెండో బంతికి నజ్ముల్ శాంటో స్టంప్‌ను నువాన్ తుషార పడగొట్టాడు. ఆ తర్వాత మరుసటి బంతికి, కుడిచేతి వాటం ఆటగాడు తౌహీద్ హృదయ్ ఆఫ్–స్టంప్ చెదరగొట్టాడు. వెటరన్ బ్యాట్స్‌మెన్ మహ్మదుల్లా ఎల్‌బీడబ్ల్యూలో చిక్కుకోవడంతో నువాన్ తుషార టీ20ల్లో తొలి హ్యాట్రిక్ పూర్తి చేశాడు. నువాన్ తుషార ఈ ఓవర్‌లో హ్యాట్రిక్ వికెట్లు తీయడమే కాకుండా అతని మొదటి ఓవర్ కావడం విశేసం. టీ20 క్రికెట్‌లో హ్యాట్రిక్ సాధించిన ఆరో శ్రీలంక బౌలర్‌గా నిలిచాడు.నువాన్ తుషార ఆరో ఓవర్లో సౌమ్య సర్కార్ వికెట్ తీసి నాలుగో వికెట్ పూర్తి చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో 4 ఓవర్లలో 20 పరుగులిచ్చి మొత్తం 5 వికెట్లు పడగొట్టి బంగ్లాదేశ్‌ను ఓడించడంలో కీలక పాత్ర పోషించాడు. పురుషుల టీ20లో హ్యాట్రిక్ వికెట్ తీసిన శ్రీలంక బౌలర్స్..

– తిసర పెరెరా %జం% ఇండియా, రాంచీ, 2016 – – లసిత్ మలింగ %జం% బంగ్లాదేశ్, కొలంబో, 2017
– లసిత్ మలింగ %జం% న్యూజిలాండ్, పల్లెకెలె, 2019– – అకిల దనంజయ %జం% వెస్టిండీస్, ఆంటిగ్వా, 2021
– వనిందు హసరంగా %జం% దక్షిణాఫ్రికా, షార్జా 2021– – నువాన్ తుషార %జం% బంగ్లాదేశ్, సిల్హెట్, 2024వెటరన్ శ్రీలంక బౌలర్ నువాన్ తుషార %ఖూా% 2024లో ముంబై ఇండియన్స్ తరపున ఆడనున్నాడు. రూ. 4.8 కోట్లకు నువాన్ తుషారను ముంబై ఇండియన్స్ కొనుగోలు చేసింది. ఇటువంటి పరిస్థితిలో, బంగ్లాదేశ్‌పై అతని అద్భుతమైన బౌలింగ్ కారణంగా నువాన్ తుషార విశ్వాసం మరింత పెరగబోతోంది. ముంబై ఇండియన్స్ ప్రయోజనం పొందుతుందని భావిస్తున్నారు. 5 సార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్‌కు బౌలింగ్ కోచ్‌గా జట్టులో భాగమైన వెటరన్ బౌలర్ లసిత్ మలింగ ఆధ్వర్యంలో నువాన్ శిక్షణ పొందనున్నాడు. తుషార రాబోయే సీజన్‌లో %వీ×%లో అతని శ్రీలంక సహచరుడు దిల్షాన్ మధుశంకను కూడా కలిగి ఉంటాడు. బంగ్లాదేశ్‌పై అతని అద్భుతమైన బౌలింగ్ తర్వాత, క్రికెట్ అభిమానులు నువాన్ తుషారాను లసిత్ మలింగతో పోల్చుతున్నారుఐపీఎల్ 2024 మార్చి 22న ప్రారంభమవుతుందని తెలిసిందే. టోర్నీలో తొలి మ్యాచ్ డిఫెండింగ్ ఛాంపియన్ సీఎస్‌కే, ఆర్‌సీబీ మధ్య జరగనుంది.

## ధర్మశాల విక్టరీలో ఈ ఐదుగురే కీలకం

ధర్మశాలలో జరిగిన ఐదో, చివరి టెస్టులో కేవలం మూడు రోజుల్లోనే భారత్ ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో ఇంగ్లాండ్‌ను ఓడించింది. ఈ విజయంతో 5 టెస్టుల సిరీస్‌ను భారత్ 4–1తో కైవసం చేసుకుంది. హైదరాబాద్ వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత్ ఓడిపోయింది. ఆ తరువాత, రోహిత్ సేన బలమైన పునరాగమనం చేసి ఇంగ్లండ్ బేస్ బాల్‌ను దెబ్బతీసింది. వైజాగ్, రాజ్‌కోట్, రాంచీ తర్వాత భారత్ ఇప్పుడు ధర్మశాల టెస్టులో విజయం సాధించింది. ధర్మశాల టెస్టులో భారత్ విజయంలో ఐదుగురు ఆటగాళ్లు కీలక పాత్ర పోషించారు. ధర్మశాల టెస్టులో భారత్ తొలిరోజే తన పట్టును పటిష్టం చేసుకుంది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లోనే 218 పరుగులకు ఆలౌటైంది. ఇంగ్లండ్‌ను తక్కువ పరుగులకే కట్టడి చేయడంలో ఇద్దరు బౌలర్లు కీలక పాత్ర పోషించారు. ఒకరు కుల్దీప్ యాదవ్ కాగా మరొకరు ఆర్ అశ్విన్. తొలి ఇన్నింగ్స్‌లో కుల్దీప్ 5 వికెట్లు, అశ్విన్ 4 వికెట్లు తీశారు. ఈ సమయంలో, కుల్దీప్ టెస్టులో తన 50 వికెట్లను కూడా పూర్తి చేశాడు. అదే సమయంలో అశ్విన్ తన 100వ టెస్టులో అద్భుతంగా బౌలింగ్ చేశాడు. బౌలర్ల తర్వాత రోహిత్–గిల్ బ్యాట్‌తో భారీ స్కోర్లు నమోదు చేశారు. యశస్వి జైస్వాల్ అవుట్ అయిన తర్వాత, రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ తొలి ఇన్నింగ్స్‌లో బాధ్యతాయుతంగా బ్యాటింగ్ చేశారు. ఇద్దరూ తమ తమ స్టైల్‌లో సెంచరీలు సాధించారు. రోహిత్, గిల్‌ల మధ్య రెండో వికెట్‌కు 171 పరుగుల భాగస్వామ్యం ఈ టెస్టులో భారత్‌ను డ్రైవింగ్ సీటులో కూర్చో బెట్టింది. 110 పరుగుల వద్ద గిల్ ఔట్ కాగా, 103 పరుగుల వద్ద రోహిత్ ఔటయ్యాడు. ఈ సిరీస్‌లో రోహిత్, గిల్‌లకు ఇది రెండో సెంచరీ కావడం విశేషం. అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుని తొలి టెస్టులోనే అర్ధశతకం సాధించాడు. సర్ఫరాజ్ ఖాన్ కూడా హాఫ్ సెంచరీ చేయడంతో భారత్ 470 పరుగులు దాటింది. తొలి ఇన్నింగ్స్‌లో మెరిసిన అశ్విన్.. రెండో ఇన్నింగ్స్‌లోనూ తన స్పిన్‌కు తగ్గట్టుగా బ్రిటీష్ ఆటగాళ్లను డ్యాన్సులు చేయించి తొలి మూడు వికెట్లను తీశాడు. ఇంగ్లండ్ జట్టు తొలి షాక్ నుంచి తేరుకోలేక పోయింది. భారత జట్టు అందించిన 259 పరుగుల ఆధిక్యాన్ని తగ్గించలేక 195 పరుగులకే కుప్పకూలింది. దీంతో భారత్ ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో విజయం సాధించింది. బెన్ ఫాక్స్ బౌలింగ్‌లో అశ్విన్ 36వ టెస్టు ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొ ట్టాడు. జాక్ క్రాలీ, ఒల్లీ పాప్, బెన్ డకెట్, బెన్ స్టోక్స్, బెన్ ఫోక్స్‌లను అశ్విన్ అవుట్ చేశాడు.

## టెస్ట్ క్రికెట్‌లో చరిత్ర సృష్టించిన జేమ్స్ ఆండర్సన్!




ఇంగ్లండ్ వెటరన్ పేసర్ జేమ్స్ ఆండర్సన్ చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్‌లో 700 వికెట్లు తీసిన తొలి పేసర్‌గా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ధర్మశాల వేదికగా టీమిండియాతో జరుగుతున్న ఐదవ టెస్టులో జిమ్మీ ఈ ఫీట్ సాదించాడు. ఆట మూడవ రోజు ఉదయం నాల్గవ ఓవర్‌లో కుల్దీప్ యాదవ్‌ను ఔట్ చేసిన ఆండర్సన్.. 700 టెస్ట్ వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. మొత్తంగా టెస్ట్ క్రికెట్‌లో 700 వికెట్లు సాధించిన మూడో బౌలర్‌గా జిమ్మీ రికార్డుల్లో ఉన్నాడు. 41 ఏళ్ల వయసులో జేమ్స్ ఆండర్సన్ 700 వికెట్ ఘనత సాధించడం విశేషం. టెస్ట్ క్రికెట్‌లో మరే పేసర్ కూడా 700 వికెట్లు పడగొట్టలేదు. ఇంగ్లండ్ మాజీ పేసర్ స్టువర్ట్ బ్రాడ్ 604 వికెట్స్ తీసి రెండో స్థానంలో ఉన్నాడు. టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన ముత్తయ్య మురళీధరన్ (800), షేన్ వార్న్ (708) స్పిన్నర్లు కావడం విశేషం. 2003లో లార్డ్స్‌లో జింబాబ్వేతో జరిగిన టెస్టుతో జిమ్మీ తన కెరీర్ ఆరంభించాడు. 21 సంవత్సరాల కెరీర్‌లో అతడు 187వ టెస్ట్ మ్యాచ్‌ను ఆడుతున్నాడు. ఏ బౌలర్ కూడా ఇన్ని టెస్టులు ఆడలేదు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ (200) మాత్రమే జిమ్మీ కంటే ఎక్కువ టెస్టులు ఆడాడు. ధర్మశాల టెస్ట్‌కు ముందు జేమ్స్ ఆండర్సన్ 698 వికెట్స్ పడగొట్టాడు. రెండవ రోజు లంచ్ తర్వాత శుభమాన్ గిల్‌ను బౌల్డ్ చేసి 699 వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. మూడోరోజు ఉదయం కుల్దీప్ యాదవ్‌ను ఔట్ చేసిన 700 టెస్ట్ వికెట్ సాధించాడు. జింబాబ్వే ఆటగాడు మార్క్ వెర్ములెన్ తొలి టెస్టు వికెట్‌గా ఉన్నాడు. జాక్వెస్ కలిస్ (100), పీటర్ సిడిల్ (200), పీటర్ ఫుల్టన్ (300), మార్టిన్ గప్టిల్ (400), క్రెగ్ బ్రాత్‌వైట్ (500), అజర్ అలీ (600) వికెట్‌గా ఉన్నారు.

## చెత్త రికార్డు ఖాతాలో వేసుకున్న అశ్విన్!




ధర్మశాల వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న చివరిదైన ఐదో టెస్ట్ మ్యాచ్ టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు కెరీర్‌లో వందో టెస్ట్ అన్న విషయం తెలిసిందే. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన యాష్.. బ్యాటింగ్‌లో మాత్రం నిరాశపరిచాడు. 5 బంతులు ఎదుర్కొని డకౌట్ అయ్యాడు. దాంతో చిరస్మరణీయ టెస్టులో అశ్విన్ ఓ చెత్త రికార్డును ఖాతాలో వేసుకున్నాడు. వందో టెస్ట్‌లో డకౌటైన మూడో భారత క్రికెటర్‌గా రికార్డుల్లో నిలిచాడు. వందో టెస్ట్‌లో డకౌటైన తొలి భారత క్రికెటర్‌గా దిలీప్ వెంగసర్కార్ (1988) ఉన్నాడు. ఈ జాబితాలో చతేశ్వర్ పుజారా (2023) రెండో స్థానంలో ఉండగా.. రవిచంద్రన్ అశ్విన్ (2024) మూడో స్థానంలో ఉన్నాడు. ఓవరాల్‌గా వందో టెస్ట్‌లో డకౌటైన తొమ్మిదో ఆటగాడిగా యాష్ అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. వందో టెస్ట్‌లో డకౌటైన తొలి ఆటగాడు వెంగసర్కార్ కావడం విశేషం. అలెన్ బోర్డర్ (1991), కోట్నీ వాల్ష్ (1998), మార్క్ టేలర్ (1998), స్టీఫెన్ ఫ్లెమింగ్ (2006), బ్రెండన్ మెక్‌కల్లమ్ (2016), అలిస్టర్ కుక్ (2019), చతేశ్వర్ పుజారా (2023) తమ వందో టెస్ట్‌లో డకౌట్ అయ్యారు. ఇక ఐదో టెస్ట్‌లో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ పటిష్ట స్థితిలో ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 473 పరుగులు చేసింది. దాంతో 255 పరుగుల ఆధిక్యంలో రోహిత్ సేన కొనసాగుతుంది. కుల్దీప్ యాదవ్ (27), జస్ప్రీత్ బుమ్రా (19) క్రీజ్‌లో ఉన్నారు. రోహిత్ శర్మ (103), శుభ్‌మన్ గిల్ (110) సెంచరీలు చేయగా.. యశస్వి జైస్వాల్ (57), దేవ్‌దత్ పడిక్కల్ (65), సర్ఫరాజ్ ఖాన్ (56) హాఫ్ సెంచరీలు చేశారు.

## పాయింట్ల పట్టికలో భారీ మార్పులు..

మహిళల ప్రీమియర్ లీగ్ టోర్నీ రెండో ఎడిషన్ ఉత్కంఠగా జరుగుతోంది. ఫిబ్రవరి 23న ప్రారంభమైన ఈ మెగా క్రికెట్ టోర్నీలో ఇప్పటికే 15 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. మార్చి 8 ( శుక్రవారం) ఢిల్లీలో ఢిల్లీ క్యాపిటల్స్‌పై యూపీ వారియర్స్ ఒక పరుగు తేడాతో విజయం సాధించింది. దీంతో %భెూా% 2024 పాయింట్ల పట్టికలో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఢిల్లీ క్యాపిటల్స్ మహిళల జట్టు అగ్రస్థానంలో ఉంది. ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో నాలుగు గెలిచి రెండింట్లో ఓడి మొత్తం ఎనిమిది పాయింట్లు సాధించింది. ఢిల్లీ రన్ రేట్ ం1.059. ఇక హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని ముంబై ఇండియన్స్ మహిళల జట్టు రెండో స్థానంలో ఉంది. ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో నాలుగు గెలిచి రెండు మ్యాచ్‌లు ఓడి 8 పాయింట్లు సాధించింది. ముంబై రన్ రేట్ ం0.375. స్మృతి మంధాన సారథ్యం వహిస్తోన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ప్రస్తుతం పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉంది. ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో మూడు గెలిచి, మూడింటిలో ఓడిన ఆర్‌సీబీ మొత్తం 6 పాయింట్లతో 3వ స్థానంలో ఉంది. బెంగళూరు రన్ రేట్ ం0.038. ఇక యూపీ వారియర్స్ ఆర్సీబీ చేతిలో ఓడి నాలుగో స్థానానికి పడిపోయింది. ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో 4 గెలిచి 3 ఓడిపోయి 6 పాయింట్లు సాధించింది. %ఖూ% రన్ రేట్ –0.365 మాత్రమే. ఇక మహిళల ప్రీమియర్ లీగ్ 2024 ఎడిషన్‌లో గుజరాత్ జెయింట్స్ జట్టు పరిస్థితి బాగా లేదు. ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో నాలుగింటిలో ఓడింది. కేవలం ఒక్క మ్యాచ్‌లో గెలిచి 2 పాయింట్లు సాధించింది. రన్ రేట్ కూడా –1.278 మాత్రమే.




EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com